ఆంధ్రపత్రిక


సచిత్ర వార పత్రిక



4 అణాలు

ANDHRA PATRIKA

19-9-56



"నమోతస్స భగవతో అరహతో సమ్మాసంబుద్ధస్స"

చిత్రకారిణి—కుమారి శ్యామా కౌండిన్య.



ఆంధ్రభోజ, శ్రీ కృష్ణదేవరాయని దేవెరి తిరుమలదేవి (తిరుపతిలోని ప్రతిమ)

సంవత్సర చందా
రు. 12-0-0
విడిప్రతిక 4 అ.

ఆంధ్రపత్రిక

సచిత్రవారపత్రిక

Founder · K. NAGESWARA RAO

సంపుటము 51
సంచిక 3
19-9-56

దుర్ముఖ భాద్రపద శుద్ధ చతుర్థి బుధవారం

విషయానుక్రమణిక

★

ఇక్కడ మనదేశంలో ప్రభుత్వ ధనసహాయం బాగా లభ్యమవుతున్నప్పటికీ, శ్రామిక జనానికి అనుకున్నంతగా గృహ వసతి ఏర్పడడంలేదు, డబ్బు ఖర్చయినా తగిన ప్రతిఫలం లేకపోతున్న దనడానికి మన రాష్ట్రమే ప్రబల నిదర్శనం. కోట్లకొద్ది ధనాన్ని వ్యయపరచి కర్నూలులో ఎలాంటి ఇళ్లను నిర్మించగలిగామో అందరికీ తెలిసిందే ఇక్కడమన పరిస్థితులు ఈ విధంగా వుంటే, అక్కడ బ్రిటన్‌లో పరిశ్రమల వికేంద్రీకరణ నిమిత్తం ప్రభుత్వ సహాయంతో విశాలమైన, అందమైన అనేక కొత్త పట్టణాలే వెలుస్తున్నవి. ఆంధ్రపత్రిక ఢిల్లీ విలేఖరి శ్రీ కృష్ణ తన యూరప్ యాత్రానుభవాలపై వ్రాసిన ఈ నాల్గవ వ్యాసంలో కొత్త పట్టణాల నిర్మాణ గాధను, వాటి స్వరూపాన్ని వివరిస్తున్నారు.

★ బ్రిటన్‌లో ★ కొత్త పట్టణాలు

మొత్తం మీద గత్వం బాగా నే ఫిరాయించింది ఈ నాటి తత్వా లన్నిటి లోకీ ఉద్ధృత తత్వం అంతర్జాతీయ తత్వం. దేశం స్వతంత్రమైనప్ప నుంచీ ఈ తత్వం మన వారిలో మరీ విపరీతంగా ప్రకోపించింది; ఇప్పటికీ ఇంకా ప్రకోపిస్తూ నే వున్నది.

ఎందుచేత నంటారా? ఎన్నికలలో భారత ప్రజాబాహుళ్యం చెప్పే అతి స్పష్టమైన తీర్పులకంటే, నాలుగు రోజుల పాటు అటు ఇటూ కులాసాగా తిరిగి కాలక్షేపంచేసే విదేశీయులు ప్రకటించే అభిప్రాయాలు మనవారికి అతి ముఖ్యమైనవిగానూ, అతి అమూల్యమైనవిగానూ కనిపిస్తున్నవి మనం సాగిస్తున్న కార్యకలాపాల మీద ఇతరుల అభిప్రాయాలు కావాలి; అందులో అంతర్జాతీయ వ్యక్తుల అభిప్రాయాలు అత్యవసరంగా కావాలి అందుకనే అంతర్జాతీయ తత్వంమీద మనవారికి మోజు ఎక్కువెందంటున్నాను ఇది నిజంగా విచిత్రమే

భారతీయ సంస్కృతిలో మునిగి తేలిన వాళ్ళమనీ, పండిపోయిన వాళ్లమనీ భావిస్తున్న మన చిన్నలు, పెద్దలు అసంఖ్యాకంగా, ధారావాహినిగా విదేశాలకు వెళ్లుతున్నారు; వస్తున్నారు. సగటు లెక్కల ప్రకారం రోజుకు ఇద్దరూ, ముగ్గురూ వంతున మనవాళ్లు విదేశాలకు వెళ్లుతున్నట్లు తేలుతున్నదని ఇదివరకే విశదం చేశాను ఇది ఇటునుంచి అటు పోతున్న ప్రవాహం సంగతి; పోతే, అటునుంచి మనదేశానికి వచ్చేవారి సంగతికూడా ఇందుకు భిన్నంగా లేదు ఒకవేళ ఎక్కడ రాకపోతారో నన్నేభయం కొద్దీ మరీ మరీ ఆహ్వానించి కూడా విదేశీయులను మనదేశానికి రప్పించుకుంటున్నాము.

ఏ వస్తువైనా వస్తుతః దాని కేరంగు ఉండదో ఆ రంగునే పైకి ప్రదర్శిస్తుంటుందని శాస్త్ర నిర్వచనం తెలియజేస్తుంది. భారతీయ విజ్ఞానాన్ని, సంస్కృతినీ ప్రదర్శించడానికి మనవారు పడుతున్న తాపత్రియానికికూడా ఇదేసూత్రం తు చ తప్పకుండా వర్తిస్తుంది ఒకవైపు ఏ సంస్కృతినైతే ప్రదర్శించడానికి కోట్లకొద్ది ధనాన్ని ఖర్చుచేస్తున్నారో, ఆ సంస్కృతి నే, ఆ సాంస్కృతిక సంపద నే నాశనం చేయడానికి మరొకవైపు చేయగలిగినదంతా చేయడంకూడా జరుగుతున్నది

గులాబీలస్థానే ఉల్లిమొక్కలు

మనరాజధాని ఢిల్లీనగరం విషయమే పరిశీలిద్దాము. దేశం స్వతంత్రం గాకపూర్వం న్యూఢిల్లీ రకరకాల పూలతోటలతో కళ్లపండుగగా సర్వకళాశోభితమై విలసిల్లుతుండేది. కింగ్స్‌వేకి అటు ఇటు కూడా గవర్నర్ జనరల్ కార్యవర్గ సభ్యులు నివసించడానికి ఆరు దివ్యమైన భవనాలు వుండేవి. ఈ భవనాల ఆవరణంలో మహా అందమైన పూలుపూసే గులాబీచెట్లు వుండేవి. సూయజ్ కాలువకుతూర్పున మన ప్రాచ్యరాజ్యాలలో అంత అందమైన గులాబీ పూలు లేవని ప్రతీతి ఈగులాబీ చెట్ల స్థానాన్ని ఇప్పుడు నీరుల్లి మొక్కలు ఆక్రమించినవి! ఒక ప్రముఖభారత సేనాని తన పెరటి తోటలో మూడు గేదెలను హా మే షా యథేచ్ఛగా వదలివేసి వుంచుతాడు ఈ గేదెలు చేసే హంగామా ఇంతా అంత కాదు. చెట్లు పొదలు సర్వం ధ్వంసమే; ఇక పూల సెజ్జలను చీల్చి చెండాడుతుంటవి. ఇదే విధంగా, న్యూఢిల్లీ నగర వీధులకు ఉభయ పార్శ్వాలలో వున్న చక్కటి చెట్లన్నిటని నిరీత కార్యక్రమం ప్రకారం పని కట్టుకుని చేసినట్లు ధ్వంసంచేసివేయడం జరిగింది.

మనం అడ్డమైనదీ ఎందుకయ్యా తినడమంటే, ఏగోవిధంగా బ్రతకడానికేనని పెద్దలు సామెతగా చెప్పుకుంటారు; మనం బ్రతుకుతున్నది కేవలం తినడంకోసమేనని మరి కొంతమంది ప్రబుద్ధుల పరమ విశ్వాసం. ఎక్కడ వర్తించినా వర్తించకపోయినా, ఇక్కడ ఢిల్లీ విషయంలో మాత్రం ఈసూత్రం అక్షరాలా వర్తిస్తుంది. న్యూఢిల్లీలో దాదాపు ప్రతిఇంటా ఒక ఆవు, ఒకగేదే విధిగావుంటవి ప్రతివిధి మలుపులోనూ ఇంత పొటకు కొట్టుకోడానికి ఏదోరూపంలో ఒక హోటలువుంటుంది.

నగరంలో స్వాతంత్ర్యానికి పూర్వం వున్న ఆరోగ్యాన్నీ పరిశుభ్రతను, సౌందర్యాన్ని నాశనం చేయడానికి ప్రోద్బలమిచ్చిన కేంద్ర ఆరోగ్యశాఖ రాజధానిని ఏదో ఉద్ధరిద్దామని ఆచరణ దృష్ట్యా అసాధ్యమైన, అభూతమైన వికృతపథకాన్ని గురించి ఇప్పుడు ఏదేదో ప్రచారం సాగిస్తున్నది. మనదేశ వ్యవహారం, మనరాజధాని పరిస్థితి ఈవిధంగావుంటే, అక్కడ బ్రిటన్‌లో పరిస్థితులు ఏవిధంగా వున్నవో తెలియజేస్తాను. ఈరెండు దేశాల పరిస్థితులను సరిపోల్చడం హాస్యాస్పదమే ననుకోండి; అయినప్పటికీ సందర్భంవచ్చింది కాబట్టి బ్రిటన్ పరిస్థితిని సవివరంగానే తెలియజేస్తాను

అక్కడ బ్రిటన్‌లో....

1946 లో 'కొత్త పట్టణాల చట్టం' అనే ఒక శాసనాన్ని బ్రిటిషు పార్లమెంటు ఆమోదించింది. ఈచట్టం క్రింద ప్రస్తుతం

★ బ్రిటన్‌లో కొత్త పట్టణాలు ★

బ్రిటన్‌లో మొత్తం పద్నాలుగు కొత్త పట్టణాలను నిర్మిస్తున్నారు. ఒకే ప్రదేశంలో (పెద్ద నగరాలలో) కేంద్రీకృతమైవున్న రకరకాల పరిశ్రమలను, విశేష జనాభాను వికేంద్రీకరించే ఉద్దేశంతోనే కొత్త పట్టణాల నిర్మాణం సాగుతున్నది. ఈ పద్నాలుగు పట్టణాలలో ఎనిమిది లండన్ నగరమధ్య భాగానికి 25 లేక 30 మైళ్ళకై వారంలో ఏర్పడుతున్నవి.

ప్రతి కొత్త పట్టణ నిర్మాణం మీదా ఆజమాయిషీ వహించడానికి డెవలప్‌మెంటు కార్పొరేషన్ ఒకదాన్ని ఏర్పాటుచేశారు. దీన్ని బ్రిటిష్ గృహ నిర్మాణ, స్థానిక పరిపాలన శాఖమంత్రి నియమిస్తాడు. నిర్మాణ బాధ్యత డెవలప్‌మెంటు కార్పొరేషన్ వహించినప్పటికీ, నిర్మాణ విధానాన్ని నిర్ణయించే బాధ్యత మాత్రం గృహనిర్మాణ శాఖదే. శాశ్వత ఉద్యోగ బృందం, సాంకేతిక ఉద్యోగులు కలిసి పట్టణ నిర్మాణ కార్యక్రమాన్ని నిర్వహిస్తుంటారు. ఇందుకు కావలసినధనాన్ని ప్రభుత్వమే ఋణ రూపంలో నిర్ణీతమైన వడ్డీ రేట్లకు ఇచ్చి సహాయపడుతుంది. ఈ ఋణాన్ని 60 ఏళ్ల మీద దఫాల వారీగా తీర్చుకోవచ్చు

కొత్తపట్టణం క్రాలీ

నేను స్వయంగా చూసిన క్రాలీ అనే కొత్త పట్టణాన్ని గురించి ఇక్కడ తెలియజేస్తాను. 50 లేక 60 వేల మంది ప్రజలు నివసించడానికి వీలుగా ఈ క్రాలీపట్టణాన్ని నిర్మించారు. పట్టణాన్ని కొత్తగా ఏర్పాటు చేయడానికి పూనుకున్నప్పుడు అక్కడ నివసించిన 10 వేల జనాభా కూడా చేర్చిన సంఖ్య ఇది. 1963 నాటికి సమస్త ఆధునిక సౌకర్యాలతో 60 వేలమంది ప్రజలు అక్కడ నివసిస్తుండేటు చేయాలని ప్రభుత్వ సంకల్పం. కొత్త పట్టణం క్రాలీ, లండన్ నగరానికి దక్షిణంగా 29 మైళ్ళ దూరంలో లండన్- బ్రైటన్ రహదారికీ, రైలు మార్గానికీ అడ్డంగా వున్నది. మొత్తం 6 వేల ఎకరాల విస్తీర్ణాన్ని ఈ పట్టణ నిర్మాణానికి కేటాయించారు. అడ్డు కొలత దాదాపు మూడున్నర మైళ్లు. ఈ 6 వేల మైళ్లలో ప్రస్తుతం తొలిదశ క్రింద 4 వేల ఎకరాల విస్తీర్ణాన్ని మాత్రమే ఉపయోగించారు. కొత్త పట్టణంలో ఏభాగం కూడా విశాల బాహ్య ప్రదేశానికి ఒక మైలుకు మించని దూరంలో వుండేటుగా క్రాలీని నిర్మిస్తున్నారు. ఇందులో తొమ్మిది ప్రజా నివాస ప్రాంతాలు (పేటలు) పట్టణ మధ్య భాగం ఒకటి, ఒక పారిశ్రామిక ప్రాంతమూ ఏర్పాటైనవి. ప్రతి నివాస ప్రాంతాన్ని ఒక్కొక ప్రధాన రహదారి వేరుచేసేట్లుగా పథకం నిర్ణయించి క్రాలీ పట్టణ నిర్మాణానికి ఉపక్రమించారు. ఒక్కొక నివాస ప్రాంతంలో 5 లేక 6 వేల మంది ప్రజలు మాత్రమే నివసించడానికి వీలుంటుంది.

బడికివెళ్లే పిల్లలకు హాయి

ప్రతి నివాస ప్రాంతంలోనూ కొన్ని ప్రాథమిక పాఠశాలలు ఏర్పాటుచేస్తున్నారు. ఈపాఠశాలలకు స్థలాలను నిర్మాణాధికారులు బహు శ్రద్ధగా పరిశీలించి నిర్ణయిస్తున్నారు. ఐదేళ్ల పసిపిల్లవాడు గాని, పిల్ల గాని ఎక్కడా ఒక్కసారి కూడా ఏ ప్రధాన రహదారిని దాటవలసిన అగత్యం లేకుండానే కాలి నడకన తన పాఠశాలకు వెళ్లడానికి వీలుగా స్థలాలను కేటాయిస్తున్నారు. ఇంతేగాక, ఎక్కడికక్కడ ఒక మాంసం దుకాణం, రొట్టెల అంగడి, ఇతర నిత్యావసర వస్తువుల విక్రయ శాలలు కూడా ఏర్పాటు చేస్తున్నారు. ఒక చర్చి భవనాన్ని, తీరిక సమయాలలో పౌరులు కలుసుకొని ఖులాసాగా ఇష్టాగోష్ఠి జరుపుకోడానికి వీలుగా క్లబ్బు భవనాలను, సెకండరీ పాఠశాల భవనాన్ని, విశాలమైన ఆట స్థలాలను కూడా నిర్మిస్తున్నారు. ఇప్పటికి రెండు ఆట సలాలు తయారైనవి. ఇంకా రెండు అందమైన ఆట స్థలాలను ఈ సంవత్సరాంతంలోగా ప్రారంభిస్తారు. కొత్తపట్టణం క్రాలీలో ప్రస్తుతం నాలుగుపేటల నిర్మాణం పూర్తి అయింది. ఇంకా రెండుపేటల నిర్మాణం చాలా చురుకుగా సాగుతున్నది. ఇదిగాక, మరో రెండు పేటలలో కూడా గృహ నిర్మాణ కార్యక్రమం, రోడ్లు వేయడం మొదలైన పనులను ఉపక్రమించారు. తొమ్మిదో పేటకు కావలసిన ప్లానులను సిద్ధంచేసుకుంటున్నారు.

ఈవిధంగా మొత్తం 6 వేల ఇళ్ల నిర్మాణం పూర్తిఅయింది. ఇంకా 2500 ఇళ్లు ప్రస్తుతం నిర్మాణంలో వున్నవి. తయారైన వాటిలో కొన్ని మేడలే అయినప్పటికీ అద్దెకువచ్చే ప్రతికుటుంబానికీ చాలావరకు వేరు వేరు ఇళ్లనే కేటాయిస్తున్నారు. ప్రతిఇంటి ఆవరణంలోనూ ఒక చక్కని తోట వుంటుంది. ప్రతిఇల్లూ బ్రిటిష్ మంత్రిత్వశాఖ నిర్ణయించే ప్రమాణంలోనే వుంటుంది. ప్రభుత్వధనంతోనే నిర్మాణమవుతుంది; ఏ వారానికి ఆవారం అద్దెచెల్లించే షరతుమీద మాత్రమే అద్దెకిస్తారు. అద్దెకు తీసుకోవడం ఇష్టంలేకపోతే, అప్పుతీరేవరకూ తాకట్టు పెట్టే పద్ధతిమీద ఇళ్లను ఆయా కుటుంబాలకు విక్రయించడం కూడా జరుగుతుంది. క్రాలీపట్టణంలో నివసించడానికి వచ్చిన వారిలో దాదాపు అందరూ ఆపట్టణంలో పనిచేసేవారే. వీరంతా మామూలుగా ఉపాధ్యాయులుగానో, పోలీసులుగానో, పోస్టుబంట్రోతులుగానో, దుకాణదారులుగానో, తదితరవిధంగానో పనిచేస్తుంటారు. మామూలు వైద్యులకు, దంతవైద్యులకు డెవలప్‌మెంటు కార్పొరేషన్ ప్రత్యేక పద్ధతిలో ఇళ్లను ఇక్కడ నిర్మిస్తున్నది

మధ్యగా మార్కెట్

పట్టణమధ్యభాగంలో పెద్దపెద్ద ప్రభుత్వ భవనాలు, ఇతర ప్రజోపయోగసంస్థల భవనాలు ప్రధానమైన దుకాణాలు వుంటవి. అగ్నిమాపకదళ కార్యాలయ భవననిర్మాణం ఇదివరకే ప్రారంభమైంది; ఇతర ప్రభుత్వ భవనాల నిర్మాణాన్ని అచిరకాలంలోనే ప్రారంభించబోతున్నారు. వీటిలో ఒకటి నవీనపద్ధతులపై నిర్మించే సాంకేతిక కళాశాల భవనమై వుంటుంది. నగర మధ్యభాగంలో ఏర్పాటుచేయదలచిన మొదటి వరస దుకాణాల నిర్మాణం పూర్తి కావడమేగాక, ఇదివరకే వాటికి ప్రారంభోత్సవాలు కూడా చేసుకున్నారు. పాత క్రాలీపట్టణ రాజవీధినుంచి క్వీన్‌చౌకుకు వెళే కాలిబాట పక్కగా వున్న విశాలమైన స్థలంలో నిర్మించిన ఈ భవనాలలో ఇప్పటికే మొత్తం 25 దుకాణాలు వెలిసినవి. కొత్త పట్టణానికి ఈ ప్రాంతం ప్రధానమైన క్రయవిక్రయ కేంద్రంగా ఉపయోగపడుతుందన్నమాట. ప్రైవేట్ వ్యాపారస్తులు, సహకారసంస్థలూ, దుకాణదారులు "స్టోర్లు" స్థాపించి వ్యాపారం చేసుకోడానికి వీలుగా మరొక వరస దుకాణాల నిర్మాణం ప్రస్తుతం సాగుతున్నది

పారిశ్రామిక ప్రాంతమంతా క్రాలీపట్టణానికి ఉత్తరంగా లండన్ దిశగా ఏర్పాటు చేశారు. పౌరనివాస ప్రాంతాలలోనూ మామూలు వ్యాపార స్థలాలలోనూ భారీ వాహనాల రవాణారద్దీరణగుణధ్వనీ లేకుండా చేయాలన్న వుద్దేశంతో ఈఏర్పాటు జరిగింది. రవాణా అవసరాలకు కావలసిన రహదారి సౌకర్యం, రైలుమార్గ సౌకర్యం ఈ పారిశ్రామిక ప్రాంతానికి సమీపంలోనే వున్నవి. చిన్న ఇంజనీరింగ్ కర్మాగారాలు, వడ్రంగం, ఆహారం, ఔషధాలు, ముద్రణ, ఎలక్ట్రానిక్స్ మొదలైన అనేక పరిశ్రమలను ఇక్కడ ఏర్పరుస్తున్నారు. కార్మికులకు, వారి పిల్లలకు, పారిశ్రామిక యజమానులకు


★ బ్రిటన్ లో కొత్త పట్టణాలు

మున్ను సామరస్యపూర్వకమైన సంబంధాలు కల్పించడానికి కార్పొరేషన్ తగినన్ని హామీలను సాధించగలిగింది. 1956 జనవరి మొదటి తేదీనాటికి ఇక్కడ మొత్తం 42 ఫ్యాక్టరీలు ఉత్పత్తి ప్రారంభించినవి, 6600 మంది కార్మికులు పనిచేస్తున్నారు. మరొక రెండువేలమంది కార్మికులు పనిచేయడానికి వీలుగా 22 కొత్త ఫ్యాక్టరీల నిర్మాణం జరుగుతున్నది. మొత్తం 11 వేలమంది శ్రామికులు పనిచేయడానికి వీలుగా మరికొన్ని ఫ్యాక్టరీలను కూడా త్వరలో ప్రారంభించాలని సంకల్పించారు. ఈ ఫ్యాక్టరీలన్నీ లండన్ నగరంనుంచి తమతమ ఉద్యోగులతో తరలివస్తున్నవే. ఈ ఉద్యోగ బృందాలకు కొత్తగా కట్టిన ఇళ్లలో నివాసాలు ఏర్పాటు చేస్తున్నారు.

మంచినీటి రిజర్వాయర్

కొత్త పట్టణాన్ని నివాస యోగ్యంగా చేయడానికి కట్టుదిట్టంగా అనేక సౌకర్యాలు కల్పించారు. మంచినీటి సప్లయికి పట్టణానికి 8 మైళ్ల దూరంలో ఒక రిజర్వాయర్ నిర్మించారు, దీని ఆనకట్ట ఎత్తు 456 అడుగులు, ఈ ఆనకట్టవల్ల ఏర్పడిన మంచినీటి సరస్సు పొడవు రెండున్నర మైళ్లు, 120 కోట్ల గ్యాలన్ల నీటిని నిలవచేయవచ్చు, 50 మైళ్ల పొడవున పెద్ద గొట్టాలు వేసి ఇక్కడినుంచి పౌరులకు మంచినీటి సప్లయి చేస్తున్నారు. మురుగునీటిని పరిశుభ్రంచేయడానికి కూడా పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశారు, ఇందుకు 80 మైళ్ల పొడవున గొట్టాలు అమర్చారు. క్రాయిడాన్ పట్టణంనుంచి వంటకు వాడ్పకు గ్యాస్ సప్లయి చేస్తున్నారు, ఇదిగాక 15 లక్షల ఘనపుటడుగుల గ్యాస్ నిలవచేయడానికి వీలుగా కొత్త గ్యాస్ హోల్డర్‌ను క్రాలీలోనే నిర్మిస్తున్నారు. పట్టణనిర్మాణంతోపాటు విద్యుచ్ఛక్తి సప్లయి ఏర్పాట్లుకూడా క్రమానుగతంగానే అభివృద్ధ అవుతున్నవి. ఫీడర్ లైను విద్యుత్ సప్లయి ఉపకేంద్రాలను పారిశ్రామిక ప్రాంతంలో నిర్మించారు. ముందు ఫ్యాక్టరీలకు సప్లయి చేయడానికి వీలుగా ఈ ఏర్పాట్లు జరుగుతున్నవి. ముప్ఫయిఎనిమిది ఉపకేంద్రాలకు విద్యుచ్ఛక్తి సప్లయి చేయడానికి ఒకే ఒక బ్రహ్మాండమైన ట్రాన్స్‌ఫార్మర్ యంత్రాన్ని అమర్చారు. ఇప్పటికి 11 వేల కిలోవాట విద్యుచ్ఛక్తి సప్లయికి దరఖాస్తులు వచ్చి వున్నవి.

వర్తులాకారంలో పట్టణంలోనూ, పట్టణం చుట్టునూ పెద్ద పెద్ద "రింగ్ రోడ్ల"ను



ఈ సెప్టెంబరు 5 వ తేదీన 69 వ జన్మదినోత్సవం జరుపుకున్న ఉపరాష్ట్రపతి శ్రీ ఎస్. రాధాకృష్ణన్

నిర్మిస్తున్నారు. దాదాపు 45 మైళ్ళ నిడివి వరకూ ఈ రోడ్ల నిర్మాణం పూర్తిఅయింది. బస్సు, తపాలా, టెలిఫోన్ సౌకర్యాలను పట్టణంలోని ప్రతి భాగంలో ఏర్పాటు చేస్తున్నారు. ప్రజలు అక్కడి భవనాలలో నివసించడానికి వచ్చేసరికి సమస్త సౌకర్యాలను సిద్ధం చేసి వుంచుతారు. ప్రస్తుతం జనాభా 10 వేల నుంచి 30 వేలకు పెరిగింది. ప్రతి ఏడాదీ 5 వేల మంది పౌరులు వచ్చి చేరుతున్నారు.

తమ పట్టణాల వ్యవహారాల నిర్వహణ విషయంలో క్రాలీ పౌరులు విశేష శ్రద్ధ చూపుతున్నారు. ఈ ఏడాది అంతంలోపుగానే క్రాలీ పట్టణాన్ని ప్రభుత్వం ఒక జిల్లాగా పరిగణిస్తుంది.

అంతా యువక దంపతులే

క్రాలీపట్టణంలో నివసిస్తున్న వారిలో విశేష భాగం యువక దంపతులు, వారి చిన్ని పసిపాపలూ అనే చెప్పవచ్చు. కొత్తదే అయినప్పటికీ పనిపాటలు హాయిగా చేసుకుంటూ సుఖంగా సంసారం చేసుకుంటూ జీవయాత్ర చేయడానికి క్రాలీ పట్టణం వీలైనదని ఈ యువక దంపతుల నిశ్చితాభిప్రాయం. అందుచేత వారు దీన్ని స్వంత వూరుగానే భావిస్తున్నారు.

ప్రజాస్వామ్యమంటే అసామర్థ్యానికీ, దుష్పరిపాలనకూ మారుపేరనే అపఖ్యాతి మనదేశంలో వచ్చేసింది. క్రాలీ పౌరమండలి ఉద్యోగులలో ఒకరిని "మీ పట్టణ నియమ నిబంధనలు, ఇతర బైలాలు ఏ విధంగా పనిచేస్తున్నవి?" అని ప్రశ్నించాను. నా ప్రశ్న అయనకు మొదట అర్థమే కాలేదు. ప్రభుత్వ చర్యలతో తమకు అగత్యమే లేదని అతడు బదులు చెప్తూ సాంఘిక క్షేమానికి వ్యతిరేకంగా ఏవైనా నిర్హేతుక చర్యలు జరిగితే, ప్రజాభిప్రాయమనే న్యాయాధిపతి ఎప్పుడూ వుండనే వున్నదన్నాడు. అంతగా మితిమీరిన పరిస్థితులు ఏర్పడినప్పుడు అవసరమని తోస్తే ప్రభుత్వం తగిన చర్య తీసుకోడానికి ఎప్పుడూ వెనుకాడకుండా వుంటుంది. అతడికీ నాకూ జరిగిన సంభాషణను ఇక్కడ పొందుపరుస్తున్నాను.

ప్రశ్న: మీది ప్రజాస్వామికం కాదా?

జవాబు: ఔను, మంత్రులను ఎన్నుకునే వరకూ ప్రజాస్వామ్యమే. ఎన్నిక జరిగిన మరుక్షణంనుంచీ మంత్రి అయిన వ్యక్తి స్థిర వైఖరితో వ్యవహరించాలి, అలాగే వ్యవహరిస్తాడు కూడా.

ప్ర: మీ కొత్త పట్టణం నివాసాలలో జనం కిటకిటలాడకుండా ఎలా చేయ గలిగారు?

జ: శాసనాల ద్వారా, పౌరధర్మాల ప్రచారం ద్వారా సాధించవచ్చు, కుటుంబంలో సభ్యులసంఖ్య ఎక్కువైనకొద్దీ సహజంగా దానికి సరిపోయే పెద్ద ఇంటినే కేటాయిస్తాం.

ప్ర: ఆ పెద్దఇళ్లలో భాగాలను లోపాయికారిగా అద్దెకు ఇవ్వడం జరగదా?

జ: అచ్చే అలా జరగదు, ఇప్పటివరకూ అలాంటి పని జరిగినట్లు తెలియరాలేదు.

ప్ర: మంత్రులుకూడా ప్రమేయం పెట్టుకునే భూమి అభివృద్ధి కార్పొరేషన్లేవీ మీకు లేవా?

జ: ఏ మంత్రి అయినా అలాంటి దగుల్బాజీ వ్యవహారంలో ప్రమేయం పెట్టుకుంటే, అతగాణ్ణి సజీవంగానే ముక్కలు ముక్కలు క్రిందకోసి వేయమా? రెండు పీపాల విస్కీ లంచం పుచ్చుకున్నాడనే కారణంచేత బిల్బర్‌ను పదవీభ్రష్టుణ్ణి చేసిన గాథ మీరు వినలేదా? పైగా ప్రతి అంశాన్ని నిర్ణీత కార్యక్రమం ప్రకారమే నిర్వహించడం జరుగుతున్నదికాబట్టి, భూమి అభివృద్ధి కార్పొరేషన్ను స్థాపించవలసిన అవసరమే లేదు.

ప్ర: మీరు మీ ప్లాను ప్రకారం దుకాణ స్థలాలను కేటాయించారు బాగానేవుంది, ఏ ఇంటికి ఆ ఇంట్లోనే వాటిలో నివసించే వారు దుకాణాలు ప్రారంభిస్తే ఏమిచేస్తారు? సైకిళ్ళమీద తిరుగుతూ వస్తువులు అమ్మేవాళ్లు ఇక్కడ లేరా?

జ: ఏమి వున్నదీ, ఏమిలేనిదీ చూస్తే మీకే తెలుస్తుంది. అన్ని విషయాలు చూసే తెలుసుకోండి.

బ్రిటన్‌లో ప్రజాస్వామ్యమంటే అదో "ఫరడ్ బందీ వ్యవహారమే" నన్న భావంతో నేను తిరిగివచ్చాను. ★

★ లవణరాజు కల ★

ప్రాచీన గాథాలహరి

పి. గణపతి శాస్త్రి

[గత సంచిక తరవాయి]

3

క్రమంగా అతని సంసార జంజాటం బాగా బలిసిపోయింది లవణరాజు రోజూ వేటకు వెళ్ళి కుటుంబంకోసం, మాంసాహారము, పుట్టతేనె, కందమూలాలు, ఫలాలు మొదలైనవి సంపాదించేవాడు ఒక్కొక్కనాడవి సంపాదించడం ఎంతో దుష్కరమైపోయేది

ఒకనాడుదయమే అరణ్యానికి వెళ్ళిపోయాడు వేట తమకంలో అతనికి కాలం గడిచిందీ తిన్నగా తెలియలేదు గ్రీష్మ తపం నెత్తి మాడ్చివేసింది దాహంతో నాలుక పిడచగట్టుకుపోయింది అడివిలో కనుచూపు మేరలో ఎక్కడా నీటిజాడ కనబడలేదు వెనువెంటనే శబరగ్రామానికి మళ్ళిపోవాలని నిశ్చయించుకొన్నాడు తొందరతొందరగా నడిచి గ్రామం పొలిమేర చేరుకున్నాడు

కారు మబ్బులు కమ్మినట్లుగా ఆకాశం అంతటా పొగ కమ్మింది ఆ దట్టమైన పొగలో అప్పుడప్పుడగ్నిజ్వాలా జిహ్వలు కూడా ప్రత్యక్షమైనాయి అతడరణ్యంలో దావాగ్ని చెలరేగి ఉండవచ్చునని అనుకొన్నాడు అది శబరగ్రామం కూడా దహించివేసిందేమోనని అతనికి భయం వేసింది. తొందరగా పరుగులు పెట్టి తనపల్లె చేరుకున్నాడు.

ఆ పల్లె అంతా భస్మీపటలమైపోయింది. శబరులలో చాలామంది దూరదూర ప్రదేశాలకు పారిపోయారు మిగిలినవారు కార్చిచ్చులోపడి భస్మమైపోయారు. అతని కుటీరంకూడా ఆ దావాగ్నిజ్వాలలో దగ్ధమైపోయింది గిరిమల్లిక, ఇద్దరు మగపిల్లలు మాత్రం ఆ ప్రాంతంలో ఒక చెట్టునీడలో తలదాచుకొన్నారు మిగిలినపిల్లలగ్నిజ్వాలల కాహుతి అయిపోయారు

లవణరాజు వారందరినీ ఓదార్చి, ఆ అరణ్యంలో మరిఒక సురక్షిత ప్రాంతానికి తీసుకుపోయాడు

అక్కడికి వెళిన తరవాతకూడా అతని కష్టాలు గట్టెక్కలేదు ఆ నూతన పరిసరాలలో అతనికి బంధుమిత్రులెవరూ కనబడలేదు శబరగ్రామంలోని బంధుమిత్రులంతా ఒకరైనా మిగలకుండా అరణ్యంలో మరిఒక దూరప్రాంతంలో తలదాచుకొన్నారు.

అక్కడ కందమూలఫలాదులు దొరకడం కూడా చాలా కష్టమైపోయింది. ఎంతో శ్రమిస్తేగాని ఒక్కొక్కనాడెవరికీ ఆహారమే లభించేదిగాదు. ఎంత వెదికినా ఆ ప్రాంతంలో ఎక్కడా అరణ్యమృగాలే కనబడలేదు. క్రమంగా లవణరాజు భార్య గిరిమల్లిక, పసిపిల్లలు కడుపునిండా ఆహారమైనా దొరకక చిక్కి శల్యాలైపోయారు. బంధుమిత్ర శూన్యమైన ఆ నిర్జనారణ్యం అంతా వారికొక పీడకలలా కనిపించింది

మరి కొంతకాలానికి పసిపిల్లలిద్దరు బాగా చిక్కి శల్యాలై మంచంపట్టారు గిరిమల్లిక కూడా నీరసించిపోయింది ఎక్కడైనా ఒక్క కందమూలమైనా సంపాదించి పిల్లల ప్రాణాలు, తన ప్రాణాలు నిలపవలసిందని ఒకనాడు కాళ్ళావేళ్ళాపడి ప్రాధేయపడింది తరవాత ఆమె మరి మాటాడటానికి కూడా ఓపికలేక ఆ ప్రక్కనే ఒక మంచంమీద కూలబడిపోయింది

మహారాజు దుర్భర దారిద్ర్య దీనావస్థకెంతో విచారించాడు. ఎల్లాగైనా ఆ పరిసరం అంతా గాలించి పిల్లలకు, భార్యకు కందమూలాలు సంపాదింపవలెనని నిశ్చయించుకొన్నాడు

పిమ్మట ఆ పరిసరారణ్యం అంతా గాలించాడు ఎక్కడా ఒక చిన్న కందమూలమైనా సంపాదింపలేకపోయాడు అయినా అతడు తనపట్టు విడవలేదు కాళ్ళలో సత్తువ ఉన్నంతవరకు ఆ అరణ్యం అంతా గాలించాడు అదేమి దుర్దైవ దుర్విపాకమో!

ఎక్కడా ఒక్క మృగంగాని, కందమూలంగాని, ఫలంగాని కనిపించలేదు

అతని శరీరంలో జీవశక్తి అంతా క్షీణించిపోయింది ఇక ఒక్క అడుగైనా ముందుకు పడలేదు. అయినా కాయశక్తులా ప్రయత్నించి తుదిగడియలో భార్యాపుత్రులనైనా కళ్ళారా చూచి ప్రాణాలు విడవవలెనని అనుకొన్నాడు. శరీరంమీది స్మారకంకూడా తప్పిపోయే విషమపరిస్థితి ఏర్పడింది ఇక నడక మంచిదికాదని అక్కడే ఒక చెట్టునీడలో కూలబడిపోయాడు

ఎంతటి దురదృష్టం! కార్చిచ్చులో పుత్రికలందరు భస్మమైపోయారు మిగిలిన ఇద్దరు పుత్రులు, భార్య క్షుధార్తులై శల్యావశిష్టులై పడిఉన్నారు. వారికొక్క కందమూలం కూడా సంపాదించలేకపోయాడు. అతని శరీరంలో జవసత్త్వాలన్నీ ఉడిగిపోయాయి దిక్కులేని పక్షిలా నిర్జనారణ్యంలో ఒక చెట్టుకింద పడిపోయాడు ఆకలి చిచ్చతని శరీరంలోని నరనాడులు దహించివేసింది ఒక్క కనుమూపులో మాత్రమే అతని పంచప్రాణాలు నిలబడ్డాయి ఆ క్షణంలోనో ఉత్తరక్షణంలోనో అవికూడా ఎగిరిపోయేటట్లున్నాయి అంతలోనే అతని కళ్ళకెదురుగా తెల్లని మృగమేదో కనిపించింది. పరిశీలనగా దానివైపు చూచాడు అది అరణ్యంలో పచ్చగడ్డిమేస్తూ నెమ్మదిగా అతనివైపే నడిచి వస్తున్నట్లు కనిపించింది. అది అతడెక్కి వచ్చిన శ్వేతాశ్వం!

4

లవణరాజెలాగో అలాగ తన శక్తిఅంతా ఉపయోగించి కుటీరంలో శల్యావశిష్టులై పడిఉన్న భార్యాపుత్రులనొకమారు కళ్ళారా చూచుకొని వారి సన్నిధినే వారితోబాటే తన నిస్సహాయ నికృష్ట జీవన విముక్తి పొందవలెనని అనుకొన్నాడు. ఎలాగో అలాగ పక్కనున్న చెట్టు పట్టుకొని లేచి నిలబడ్డాడు. అదృష్టవశాత్తు ఆ అశ్వం అతని దగ్గరకే వచ్చి నిలబడింది తన యావచ్ఛక్తి ఉపయోగించి దానిమీద ఎక్కి కూర్చున్నాడు వెంటనే తన కుటీరానికి ప్రయాణమైనాడు

అతడింతకు పూర్వం అహోరాత్రులు అనవరతంగా మహేంద్ర భోగభాగ్యాలలో మునిగితేలేవాడు ఇప్పుడు భార్యాపుత్రులాకటిచిచ్చుతో అల్లాడిపోతుంటే వారికొక కందమూలమైనా సంపాదించలేక

పోయాడు. వారాకటితో ప్రాణాలు విడుస్తుంటే కళ్ళారా చూడవలసినంతి పరమ దౌర్భాగ్యస్థితి పట్టింది ఎంత దురదృష్టం! అయినా ఆ తుదిగడియలోనైనా వారి సన్నిధికిపోయి వారితోబాటే తాను ప్రాణ పరిత్యాగంచేసి దుర్భర దుఃఖవిముక్తి పొందవలెనని అనుకొన్నాడు.

కాని ఆ అశ్వం అతని కుటీరంవైపు పోలేదు శరవేగంతో ఎక్కడికో పరుగెత్తుకుపోయింది రాజు శాయశక్తులా దానిని అగుపులో ఉంచవలెనని ప్రయత్నించాడు కాని సాధ్యంకాలేదు ఆ ఆయాసంలో అతనికి స్పృహ తప్పిపోయింది అలాగే ఆ గుర్రం వీపుమీదే ఒరిగిపోయాడు. ఆ అశ్వం అలాగే ఠక్కారు మెరుపులా పరిగెత్తింది.

మళ్ళీ కళ్లు తెరిచి చూచేసరి కతడు మయూరబర్హపురంలో తన సింహాసనంమీద కూర్చుని ఉన్నాడు. పరిచారకు లెన్నో విధాల పరిచర్యలు చేసి అతనిబడలిక అంతా పోగొటివేశారు. ఇప్పుడు అతని శరీరంలో అలసట అంతా తొలగిపోయింది. పూర్వపు జవసత్వా లొక్కమారుగా అతని శరీరంలో ప్రవేశించనట్లొక విచిత్రానుభూతి కలిగింది.

అపూర్వానందోత్సాహాలతో నాలుగు వైపులా పరికించి చూచాడు. చుట్టూ చిర పరిచితులైన సభాస్తారులే! పార్శ్వంలో వసిష్ఠమహర్షి! అతడు గంభీరంగా తనవైపు చూచి అలాగే చిరునవ్వు వెన్నెలలు ప్రసరింపజేస్తున్నాడు!

'ఆహా! ఎంతటె విచిత్రాతి విచిత్రమైన మహేంద్రజాలం!' అని సభాస్తారులా నందా తన్మతిలో ఆ ఐంద్రజాలికుని చాకచక్యం వేనోళ్ళ ప్రశంసించారు. కాని వసిష్ఠమహర్షి మాత్రం ఎక్కడా చెక్కుచెదరలేదు! అలాగే ఆ ఐంద్రజాలికునివైపవలోకిస్తూ కూర్చున్నాడు, మరికొందరు సదస్యులు "ఐంద్రజాలికు డన్నట్లుగా అరగడియలోనే మహారాజు తిరిగీ ఇక్కడికి వచ్చివేశారే!' అని ఆయన అశ్వకశక్తి కెంతో ఆశ్చర్య పోయారు.

లవణమహారాజు ఆశ్చర్యాబ్ధిలో స్తంభించిపోయాడు. అదంతా కేవలం మహేంద్రజాలమే అంటే అతని కేమాత్రము నమ్మిక కలగలేదు! అతని హృదయంలో పత్నీపుత్రుల క్షుధాక్రంద నాలింకా ప్రతిధ్వనిస్తూనే ఉన్నాయి కాని సభాస్తారులంతా అదంతా కేవలం మహేంద్రజాలమేనని కొట్టి పారవేస్తున్నారు. అయినా వారందరూ ఏకగ్రీవంగా అన్న విషయం కొట్టివేయడానికతని మనస్సొప్పలేదు. ఆ విషయం అంతా వసిష్ఠమహర్షికి విన్నవించి తన మనోవేదం ఉపశమింప జేసుకోవలెనని అనుకొన్నాడు,

అతడింకా ఏదో కలలో ఉన్నట్టే కనిపించాడు ఎదురుగా నిలిచిన ఐంద్రజాలికుని కెన్నో మణికనక భూషణాలు బహూకరించాడు అవన్నీ అతిడెంతో భక్తిశ్రద్ధలతో స్వీకరించి వెంటనే అక్కడినించి వెళ్లిపోయాడు. సభాసదులంతా ఆనాటి ఇంద్రజాల విద్యనుగురించి ముచ్చటించుకొంటూ నెమ్మదిగా తమ గృహాలకు మరలిపోయారు ఇక అక్కడ వసిష్ఠ లవణరాజు లిద్దరే మిగిలి పోయారు.

లవణరాజుహృదయంలో ఆ అరణ్యంలో పత్నీ పుత్రుల దారుణ క్షుధాక్రందనాలింకా మారుమోగుతూనే ఉన్నాయి. అవన్నీ మరుమరీచికలేనా? కేవలం పగటి కలలేనా? అందులో యథార్థమేమి లేదా? రాజు వింధ్యారణ్యంలో ఆ ఆటవికులతో కలిసి అధమం పది పన్నెండు సంవత్సరాలయినా నివసించాడు. వారితోను, భార్యాపుత్రులతోను, ఎన్నెన్నో కష్టసుఖాలనుభవించాడు. అతని హృదయంలో గిరిమల్లికతో కలిసి కొండ కాలువలలో జలక్రీడలాడిన సుఖానుభూతి ఆర్ద్రిత ఇంకా అలాగే నిలిచిపోయింది. కాని తిరిగివచ్చేసరికి అరగడియలోనే అదంతా జరిగిపోయినట్లు సభాస్తారులంతా సాక్ష్యం ఇస్తున్నారు.

పదిపన్నెండు సంవత్సరాల సుఖదుఃఖానుభూతిఅంతా అరగడియలోనే ఎలాగ సమాప్తమైపోతుంది? ఆ ప్రశ్న అతని హృదయం కలిగించివేసింది. పిమ్మట వసిష్ఠ మహర్షి పాదాలకు ప్రణమిల్లి సవినయంగా విన్నవించుకొన్నాడు:

"మహర్షీ! వింధ్యాటవిలో పది పన్నెండేళ్ళపాటు భార్యాపుత్రులతో కలిసిమెలిసి నివసించాను! ఎన్నెన్నో కష్టసుఖాలనుభవించాను! అదంతా కేవలం మహేంద్రజాలమేనా? దానిలో యథార్థమేమీ లేదా?"

అని తదేకదృష్టితో మహర్షి ముఖంవైపవలోకించాడు. మహర్షి మహారాజుముఖం తీక్ష్ణంగా పరిశీలించాడు

"మహారాజా! మీ రెన్నోమారులు ప్రపంచ పరమార్థం సాక్షాత్కారం కలిగించవలసిందని అర్థించారు నేను మీ కా పరమార్థం సాక్షాత్కరింప చెయ్యవలెననే సంకల్పించాను. అయితే ఎంతటె మహామేధావులైనా, విజ్ఞులందరు భీరువులే! మీరు కూడా ఆ ప్రపంచ పరమార్థం తేరి పార చూడలేరని నా భయం! ముందీ విషయం తేల్చి చెప్పండి!"

అని మళ్ళీ మహారాజుముఖం నిశితంగా పరిశీలించాడు. మహారాజొక చిరునవ్వు నవ్వాడు:

"నేనా పరమార్థ సాక్షాత్కారంకోసమే ఇన్నాళ్ళనించి మీ పాదసేవ చేస్తున్నాను. తమకు నామీద అనుగ్రహమే కలిగితే ఆ సాక్షాత్కారానికి జడిసిపోయే టంతటె భీరువునుమాత్రం కాను!"

"నిశ్చయమేనా?"

"నిశ్చయమే!"

"అయితే మీకు కలిగిన సంశయంమేమో చెప్పండి!"

"నే నరణ్యంలో అనుభవించిన పది పన్నెండేళ్ల కష్టసుఖానుభూతి కేవలం ఇంద్రజాలమేనా? మిథ్యేనా?"

మహర్షి ఒక్క నిట్టూర్పు విడిచిపెట్టాడు:

"అది ఇంద్రజాలము కాదు! మిథ్య కాదు!"

"అంతా సత్యమేనా?"

"సత్యమే!"

"దీనికి ప్రమాణం?" అన్నాడు మహారాజు.

"మీరే తిరిగీ ఒకమారక్కడికివెళ్ళిచూచి వస్తే స్వయంగా మీకే అవగతం కాగలదు. మీ రంతదూరం ప్రయాణం చెయ్యలేకపోతే అశ్వకుల నెవరినైనా అక్కడికి పంపించి చూడండి! దానితో మీ సంశయ విచ్ఛేదం జరిగిపోగలదు!"

అన్నాడు వసిష్ఠమహర్షి అత్యంత గంభీర స్వరంతో!

"అయితే—"

అని మహారాజు తిరిగీ ఏదో ప్రశ్నించబోయాడు.

"మీ కింకా నామాటమీద విశ్వాసం కలగలేదు! ముందుగా అయిదారుగురు అశ్వికులను తగినన్ని ఆహారసంభారాలతో వింధ్యాటవికి పంపించండి! వారు తిరిగివచ్చిన పిమ్మట కొంతవరకు మీ సందేహ నివృత్తి జరగగలదు. అటుపిమ్మట మన మీవిషయం చర్చించవచ్చును. ప్రస్తుతం మీరు కొంచెం అలిసినట్లు కనిపిస్తున్నారు."

అన్నాడు మహర్షి.

లవణరాజిక మారుపలకలేదు. కావలిసినన్ని భోజన సామగ్రులతోను, భూషణాంబరాలతోను, అయిదారుగురు ఉత్తమాశ్వికులను వెంటనే వింధ్యాటవికి పంపించాడు. వారికి గిరి మల్లిక, ఆమె పుత్రులు, మొదలయిన ఆటవికుల ఆనవాళ్ళన్నీ చెప్పి వారక్కడ ఉన్నదీ లేనిదీ పరిశీలించి రావలిసిందని ఆజ్ఞాపించాడు. వారక్కడ కనిపించినట్లయితే ఆ సంభారాలు, భూషణాంబరాలు వారి కర్పించవలిసిందనీ శరవేగంతో వెళ్ళి తిరిగి రావలసిందనీ ఆజ్ఞాపించాడు రాజాజ్ఞ ప్రకారం అశ్వికులు, సంభారాలతోను, భూషణాంబ

రాలతో సు వింధ్యాటవికి ప్రయాణమై వెళ్ళి పోయారు.

౫

ఆ ఆశ్వికులు వింధ్యాటవికి వెళ్ళి తిరిగి వచ్చేవరకు మహారాజుకు నిద్రపోలేదు ఆఇంద్ర జాలమే యాథార్థమయితే ప్రపంచంలో ఇక యధార్థా లెక్కడ ఉన్నాయి? వింధ్యా రణ్యానుభూతి అయధార్థమని కొట్టివేయ డానికి కూడా అతనికి మనసొప్పలేదు. అందుచేతనే ఆశ్వికులు తిరిగి వచ్చేవరకు అతడలాగే ఎదురుతెన్నులు చూచాడు.

ఒక మాసం రోజులలో ఆ ఆశ్వికు లందరు తిరిగి వచ్చారు గిరిమల్లిక, ఆమె పుత్రులు క్షేమంగా ఉన్నారనీ, వారి కాహార సంభారాలు, భూషణాంబరాలు సమర్పించామనీ మహారాజుకోసం వారెగురు తెన్నులు చూస్తున్నారనీ గిరి మల్లిక, ఆమె శిశువులు మహారాజు వియోగభారంతో క్రుంగి కృశించిపోయారనీ అన్నారు.

అదివిని మహారాజు నిలువునా నిర్ఘాంత పోయాడు. వెంటనే వసిష్ఠమహర్షి సన్నిధికి వెళ్ళాడు. మహర్షి మహారాజు నెంతో ఆప్యాయంగా తన సన్నిధి కాహ్వానిం చాడు.

"మహర్షీ! అజ్ఞతవల్ల మీ వాక్కులో యథార్థం కొంచెం శంకించాను. మీరన్నది అక్షరాలా యధార్థమేనది అయితే ప్రస్తుత జీవనలీలలో యథార్థమేదో అయధార్థ మేదో నిర్ణయించుకోలేక పోతున్నాను."

అన్నాడు మహారాజెంతో సందేహిస్తూ.

"ప్రపంచంలో అయథార్థమేదీలేగు మీ మయూర బర్హనగరానుభూతి, అరణ్యాను భూతి రెండు యథార్థాలే! కాని నగరాను భూతి దృష్ట్యా పరిశీలిస్తే అరణ్యానుభూతి మిథ్యగా భాసిస్తుంది. అరణ్యానుభూతి దృష్ట్యా పరిశీలిస్తే మీ నగరానుభూతి మిథ్యగా భాసిస్తుంది. అంతే! జాగ్రద్దృష్టిలో స్వప్నానుభూతి మిథ్యగా భాసింప వచ్చును స్వప్నానుభూతిలో జాగ్రదను భూతి మిథ్యగా భాసింపవచ్చును"

మహారాజు తాను విన్నది యధార్థమా? మిథ్యా? అనే మీమాంసలో పడ్డాను. తిరిగీ ప్రశ్నించాడు:

'అయితే స్వప్న జాగ్రదవస్థల అనుభూతుల యథార్థతలలో తారతమ్యం లేదా?" అన్నాడు

వసిష్ఠ మహర్షి మళ్లీ చిరునవ్వు నవ్వాను. మహారాజడిగిన ప్రశ్న కెంతో ఆనందిం చాడు:

"మహారాజా! వ్యావహారిక దృష్టిలో మీరు చెప్పిన తారతమ్య పూర్వకమైన యథార్థత లేకపోలేదు. కాని పారమార్థిక దృష్టిలో రెండిటి యధార్థతా సమానమే!"

లవణరాజు హృదయంలో సంశయగ్రంథి విడిపోలేదు. తిరిగి సవినయంగా ప్రశ్నిం చాడు:

"నేను తిరిగివచ్చేసరికొక అరగడియ కూడా జరగలేదు. ఈలోగా పదిపన్నెండు సంవత్సరాలు జరిగాయంటే నాకేమీ అవగాహనకాలేదు."

"మహారాజా! ఒక క్షణం వేయి యుగాలుగా భాసించవచ్చును. అలాగే వేయి యుగాలొక క్షణంగా భాసించవచ్చును మానవుల సంవత్సర సహస్రాలు దేవతలకొక దివసంగానే భాసిస్తాయి. అలాగే ఒక్క అణువొక బ్రహ్మాండంగా ప్రత్యక్షం కావచ్చును బ్రహ్మాండం అంతా ఒక అణువంత అల్పాల్పమై ప్రత్యక్షం కావచ్చును. ఇవన్నీ దృష్టిభేదంవల్ల ఏర్పడే తారతమ్యాలు, మిధ్యాభావనలు. అంతేగాని పరమార్థ దృష్టిలో తారతమ్యము, మిథ్య అనేవేమీ లేవు సర్వము పరమార్థ స్వరూపమే. సాపేక్షదృష్టితో పరిశీలించినపుడే సాపేక్ష మిధ్యాత్వం గోచరిస్తున్నది. కాని పరిపూర్ణ దృష్టికన్నీ పరమార్థాలే!"

ఆ మాటతో లవణమహారాజు హృదయంలో ప్రపంచ పరమార్థస్వరూపం అంతా తళుక్కున మెరిసింది. పిమ్మట ఒక్క పెద్ద నిట్టూర్పు విడిచిపెట్టాడు.

"అయితే ఈ మయూరబర్హపురము, ఈ మహారాజభోగాలు, ఈ అంతఃపురాంగనలు ఈ అనురాగాలు — ఇవన్నీ ఎలాంటి యధార్థాలో అరణ్యంలోని గిరిమలిక, ఆమె పుత్రులూ వారి అనురాగాలు అలాంటి యధార్థాలేనన్నమాట!"

"స్వయంగా మీ కళ్లతో మీరే తిలకించారుగదా! ఇంకా వేరే నన్నడుగనేల?" అన్నాడు వశిష్ఠమహర్షి.

౬

ఆ వాక్యం వినగానే మహారాజ హృదయంలో వేలాడే నీలి నీలి తెరలన్నీ ఒక్కమారుగా తొలగించివేసినట్లయింది. అరగడియలో జరిగినా ఆ అరణ్యానుభూతులన్నీ యథార్థాలే ఆ అనుభూతుల దృష్ట్యా పరిశీలిస్తే ఇనాళ్లనించీ అనుభవించిన నగరానుభూతులన్నీ కేవలం మిథ్యలే! పరస్పర తారతమ్యంలో రెండు మిథ్యలే! రెండు యథార్థాలే! అయితే మహారాజు తాను కళ్ళారా చూచినవి కేవలం మిథ్యలని భావించలేకపోయాడు. అన్నీ యథార్థాలే అని నిశ్చయించుకొన్నాడు. పరమార్థ జ్ఞానోపదేశం కోసం మహర్షి మహాతపశ్శక్తితో తనకా విధమయిన విచిత్రానుభూతి కలిగించి ఉండవచ్చునని అనుకొన్నాడు ఆ వినూతన విజ్ఞాన భాస్కరోదయంతో అతని హృదయంలోని రాగద్వేషాది ద్వంద్వాల అంధకారం అంతా పటాపంచలైపోయింది! హృదయంలో ఆవరించుకొన్న అభిమానాహంకారాదులన్నీ మంచు విడిపోయినట్లు విడిపోయాయి ఆ పరిస్థితిలో అతని కొక అనిర్వాచ్యమైన నిర్లిప్తానందస్థితి అనుభూతి కలిగింది ఆ ఆనంద తన్మయతలో అతని పెదవులపై ఒక మందస్మితం నిశ్చలంగా నిలిచింది అంతలోనే ఏదో జ్ఞప్తికి వచ్చింది. అయితే తన ప్రస్తుత కర్తవ్యం?

మహారాజు మళ్ళీ ప్రశ్నించాడు:

"మహర్షీ! ఒక క్షణమైనా ఏమరకుండా ధర్మదృష్టితో నేనీ మహారాజ్యం పరిపాలించాలి! ఇది నా క్షాత్రధర్మం! అరణ్యంలో వివాహమాడిన గిరిమలికను, ఆమె పుత్రులను పరిపాలించవలసిన ధర్మం కూడా నాదే! ఇప్పుడు నేను పరిపాలించవలసిన ముఖ్య ధర్మమేది?"

వసిష్ఠ మహర్షి కొంచెంసేపాలోచించి ఉపదేశించాడు:

"మహారాజా! మీ కీక్షణంలో పరమార్థ సాక్షాత్కారం కలిగింది. ఇక ధర్మాధర్మ నిర్ణయం చెయ్యవలసినది మీరే కాని నేను కాను!" అని మహర్షి తిరిగీ ఒక చిరునవ్వు నవ్వాడు.

"నాకది తెలియక పోలేదు. అయినా ఆచార్య గౌరవంతో మిమ్మల్ని అర్థిస్తున్నాను." అన్నాడు మహారాజు.

"ఈ ధర్మసూక్ష్మంలో కూడా వ్యావహారిక దృష్టిలో కొంత తారతమ్యం ఉంటే ఉండవచ్చును కాని పారమార్థిక దృష్టిలో రెండూ ఒకటే!"

ఆ మాట వినగానే మహారాజు మనస్సులో సంశయగ్రంథులన్నీ పటాపంచలయి పోయాయి ఒకపరిచారకుణ్ని పిలిచి వెంటనే ఒక ఉత్తమాశ్వాన్ని ఒకే ఒక్క క్షణంలో సర్వసిద్ధం చేసి తీసుకు రావలసిందని ఆజ్ఞాపించాడు. మహర్షికి సాష్టాంగ నమస్కారం చేసి ఆశీర్వదించ వలసిందని అర్థించాడు. అంతలోనే పరిచారకుడుత్తమాశ్వాన్ని రాజ సన్నిధికి తీసుకువచ్చాడు


మహర్షి అతని శిరస్సుపై ఆశీర్వర్షం కురిపించాడు:


"మీ రీ విధంగా రాజ్య పరిత్యాగంచేసి అరణ్యానికి వెళ్లవలసిన ఆవశ్యకత నాకేమీ గోచరించడం లేదు!" అన్నాడు మహర్షి.

"ఆటవికులైన భార్యాపుత్రులకు ద్రోహం చేశాననే పశ్చాత్తాపం నన్నింకా విడిచిపెట్టలేదు" అన్నాడు మహారాజు.

"మరి అనాథులయిన మయూరబర్హ ప్రజలను ఎవరి కప్పగిస్తున్నారు!" అన్నాడు మహర్షి!

(౫౬-వ పేజీ చూడండి)


ఆరోగ్యవంతులైన పిల్లలు ప్రతిరోజూ
లైఫ్‌బాయ్ సబ్బుతో స్నానము చేయుదురు
—అది ప్రతిదిన*మలినములోని క్రిములను కడిగివేయును!
* మనకు ప్రతిదినం తార్పడే మామూలు మురికిలో క్రిములున్నాయి. మనలో ప్రతివారికీ యీ క్రిములవల్ల రోగాల ప్రమాదం వుంది. అందుచేతనే చాలామంది ఆరోగ్యవంతులగు జనులు లైఫ్‌బాయ్ సబ్బుతో మురికిని మరియు క్రిములను రోజూ కడిగివేసుకొనుట వల్ల తమ ఆరోగ్యమును కాపాడుకొనుచున్నారు—అది ఆరోగ్యవంతమైన హాయిని గలిగించును.
LIFEBUOY SOAP
LIFEBUOY SOAP
LIFEBUOY SOAP
భారతదేశంలో తయారుచేయబడినది



దామోదరలోయ, హిరాకుడ్ ప్రాజెక్టులు

మన దేశంలో ఇంగ్లీషుభాషను తొలగించరాదని ప్రధాని నెహ్రూ ఎకాలంలో ఉద్ఘాటించి చెప్పడం ఎంతైనా హర్షించదగినది. భారతదేశంలో జాతీయైక్య భావం పెంపొందించడంలో ఇంగ్లీషుభాష వహించిన పాత్ర చాలా గొప్పదని ప్రధాని మరొకమారు జ్ఞప్తిచేశారు. అంటే హిందీ భాషను బలవంతాన దేశంపై రుద్దడంవల్ల భారతీయైక్యానికి భంగం వాటిల్లవచ్చునని భావంకూడా ప్రధాని మనస్సులో ఉన్నదని అనుమానింపవచ్చును. హిందీ త్రిమూర్తులలో ఒకరైన సేఠ్ గోవిందదాస్ హిందీ సమస్యను ఈ దృక్పథంనుంచి ఎప్పుడూ ఆలోచించినట్లులేరు. భారతదేశాన్ని పరిపాలించవలసిన బాధ్యతగాని, దేశ ఐకమత్యాన్ని సంరక్షిస్తూ, దేశౌన్నత్యానికి పాటుపడవలసిన బాధ్యతగాని ఈ త్రిమూర్తులకు లేదు. దాక్షిణాత్యులపై హిందీ రుద్దితే వచ్చే చిక్కులు ప్రధానమంత్రికి బాగా తెలుసు. హిందీభాషను వ్యాపింపచెయ్యాలని కంకణం కట్టుకుని, గోవధ నిషేధింపచెయ్యాలని దీక్షవహించి గణుతికెక్కిన హిందీ త్రిమూర్తులంతటివారు కూడా తమ తమ నియోజకవర్గాలలో ఎన్నికల ఉపన్యాసాలివ్వడానికి, తమను గెలిపించడానికి మళ్లీ ప్రధానమంత్రి మీదే ఆధారపడతారు.

టిక్కెట్లు దొరకని ప్రయాణీకులు

ప్రెస్ గ్యాలరీలో కూర్చుని చూస్తుంటే, టిక్కెట్లు దొరికే అవకాశంలేని పార్లమెంటు సభ్యులమీద, టిక్కెట్లు దొరికినా సీట్లు పోగొట్టుకోబోయే సభ్యులమీదా జాలి కలుగుతుంది. ఇలాంటి సభ్యులు కొందరు జ్యోతిష్కులవద్దకు పోవడం కూడా కద్దు. శ్రీగాడ్గిల్ మాస్టరుగా పదవీభ్రష్టం చేయబడే మంత్రుల గోడు మరీ బాధాకరం. ప్రజాధనం ఖర్చుచేసి దర్జాగా కాలం గడిపే మంత్రిపుంగవులు, ఢిల్లీ రాష్ట్రం స్పీకరు తమ జీవనప్రమాణం ఉన్నట్టుండి ఎప్పుడు పడిపోతుందో అని బెంగటిల్లిపోతున్నారు.

పార్లమెంటు సభ్యులు ప్రజాధన ధర్మకర్తలనేమాట సర్వాబద్ధమని తేలిపోయింది. ఈ సభ్యులు కనీసం రాజ్యాంగానికైనా ధర్మకర్తలు కారని పార్లమెంటు సభాధోరణి పరిశీలించిన ఎవరికైనా బోధపడుతుంది.

అంచనాలను మించినఖర్చు

★

శ్రీకృష్ణ

★

ప్రశ్నల సమయంలో ప్రశ్నల గాలిదుమారం ఎక్కువగా విద్యాశాఖమీదికే వీస్తుంది. 1921 లోనే రాష్ట్రాలకు దత్తం చేయబడిన పద్దులపై ఇప్పుడు కేంద్రం డబ్బు చేయాలని సభ్యులు ఒత్తిడిచేస్తూంటారు. ఇటీవలి వార్తలనుబట్టి, పంచదార ఉత్పత్తి అధికమైంది. కాని పంచదార ధర తగ్గించి ప్రజలకు సదుపాయం కలగజేయాలని ఏ సభ్యుడూ ప్రభుత్వాన్ని ఒత్తిడిచేసినట్లు కనబడటంలేదు. అయితే ఈ ప్రశ్నల గాలిదుమారమంతా దేనికయ్యా అంటే, ఎన్నికలలో తాము గెలిచేందుకు అనువైన వాతావరణం ఏర్పరచడం కోసమే. ఒక ఉదాహరణ: దామోదర లోయ ప్రాజెక్టులో ఒక భాగంపూర్తవగానే సిబ్బంది నేమైనా తగ్గించబోతున్నారా అని కొందరు ప్రశ్నించారు. ఈ సిబ్బందిని తగ్గించకుండా ఉండాలంటే కట్టినంతవరకూ ప్రాజెక్టును పడగొట్టి, మళ్ళీ కట్టిస్తే శ్రేయోరాజ్యమూ, నిరుద్యోగ సమస్యా పరిష్కారమూ సిద్ధిస్తాయని వీరి భావం కావచ్చును.

దామోదర్‌లోయ ప్రాజెక్టు

నదీ జలాల అభివృద్ధి పథకాలను గూర్చి ఈ క్రింది సమాచారం నాకు ఈ మధ్య అందింది.

దామోదర్ లోయ ప్రాజెక్టుకు సంబంధించిన అంచనాలు మొట్టమొదటగా తయారు చేసినవ్యక్తి వూర్‌డూన్. ఈయన 1945లో ప్రాజెక్టుకు మొత్తం రూ. 55 కోట్లు ఖర్చు కాగలదని, అందులో మొదటి భాగానికి రూ 37 81 కోట్లు అవుతుందని అంచనా వేశారు. ఆరేళ్లు తర్వాత 1951 లో దామోదరలోయ కార్పొరేషన్ వారు అంచనాలు వేస్తూ, మొదటి భాగానికి రూ 76.87 కోట్లు అవుతుందని నిర్ణయించారు. 1952లో కొరియా యుద్ధం మూలాన ధరలు పెరిగిపోవడంతో ఈ అంచనాలు రూ 88.84 కోట్లకు పెరిగాయి. 1955 సెప్టెంబరులో మూడోసారి అంచనాలు వేసినప్పుడు రూ 102.79 కోట్లకు అంచనాలు పెరిగాయి. ఇవన్నీ మొదటిభాగం ఖర్చు అంచనాలేసుమండీ!

ఇక ప్రాజెక్టులోని రెండవభాగం ఖర్చుల్ని ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో చేర్పనేలేదు. దుర్గాపూర్ థర్మల్ విద్యుత్కేంద్రానికి మాత్రం రూ 15 కోట్లు అవుతుందనీ, బొఖారో వద్ద జలవిద్యుదుత్పత్తి యంత్రాలకు అయిదు కోట్లనుండి ఆరుకోట్లదాకా ఖర్చు కావచ్చునని ప్రణాళికలో అంచనాలు చేర్చారు.

ఖర్చుపెట్టిన దానిమీద ఎంత గిట్టుబా

★ న్యూఢిల్లీ లేఖ ★

టవుతుందనే దానికి అంచనాలు ఈ దిగువ విధంగా వేశారు:—

1951 అంచనాల ప్రకారం రూ 76.87 కోట్లమీద, ప్రాజెక్టు నిర్మాణ కాలంలో వడ్డీతో సహా 4.2% పై ఖర్చులోంచి వరద నిరోధానికి చేసిన ఖర్చు తీసేస్తే గిట్టుబాటు 5.2%

1952 అంచనాల ప్రకారం రూ 88.84 కోట్లమీద నిర్మాణ కాలంలో వడ్డీతో సహా 4.9%. వరద నిరోధక వ్యయం మినహాయిస్తే 5.26%.

1955 అంచనాల ప్రకారం రూ 102.79 కోట్లమీద గిట్టుబాటు 3.3%. ఇందులో విద్యుచ్ఛక్తి మీద 3.9%; నీటి పారుదల వలన 5.9% కూడా కలిసి ఉంది. వరద నిరోధక వ్యయం మినహాయిస్తే గిట్టుబాటు 4 4%.

దుర్గాపూర్, బొఖారా ప్రాజెక్టులు పని ప్రారంభించిన తర్వాత గిట్టుబాటు ఎక్కువ అవుతుంది. సాళివాపంటలో ఎకరానికి పది రూ॥ల చొప్పున, దాళివాపంటలో ఎకరానికి పదిహేను రూ॥ల చొప్పుల శిస్తు విధిస్తే పైవిధంగా గిట్టుబాటవుతుందని అంచనా.

హిరాకుడ్ ప్రాజెక్టు

1947 అంచనాలనుబట్టి మొత్తం ఈ ప్రాజెకుకు అంచనా రూ॥ 47.81 కోట్లు. ఈ అంచనాలో నీటి పారుదల సౌకర్యాలకు రూ॥ 22 85 కోట్లు, వరదనిరోధానికి రూ॥ 7 80 కోట్లు, విద్యుచ్ఛక్తికి రూ॥ 16.16 కోట్లు, నాకాసౌకర్యాలకు రూ॥ 1 కోటి కలిసి ఉన్నాయి

1952 అంచనాలను బట్టి ప్రాజెకులో మొదటిదశకే ఖర్చుఅంచనా రూ॥ 72 కోట్లు. ఇందులో డామ్ ఖర్చు రూ॥ 35.98 కోట్లు, కాల్వలకు రూ॥ 19.64 కోట్లు, విద్యుచ్ఛక్తికి రూ॥ 16.18 కోట్లు, నాకా సౌకర్యాల పరిశీలనకు రూ 0 20 కోట్లు కలిసివున్నది.

1953 అంచనాలనుబట్టి ప్రాజెక్టు మొదటి దశకు రూ॥ 70.17 కోట్లు. ఇందులో డాం ఖర్చు రూ॥ 45.50 కోట్లు, కాల్వలకు రూ॥ 8.20 కోట్లు, విద్యుచ్ఛక్తికి రూ॥ 16.27 కోట్లు, నాకా సౌకర్యాల పరిశీలనకు రూ॥ 0.20 కోటు కలిసివున్నది.

రెండవదశకు 1952 అంచనాల ప్రకారం ఖర్చు రూ॥ 20 08 కోట్లు, 1953 అంచనాల ప్రకారం ఖర్చు రూ॥ 29 24 కోట్లు. ఇందులో డెల్టా నీటిపారుదల స్కీముకు రూ॥ 14 92 కోట్లు, డామ్ విద్యుచ్ఛక్తి ప్రాజెక్టుకు రూ॥ 14.32 కోట్లుకలిసివున్నది.

గిట్టుబాటు:- 1947 అంచనాల ప్రకారం రూ॥ 47.81 కోట్లమీద మొదటి దశలో 4.29%.

1952 అంచనాల ప్రకారం మొదటి, రెండవదశలలో రూ॥ 92.08 కోట్లమీద 4.63%.

1953 అంచనాల ప్రకారం రెండు దశల లోను రూ॥ 100 02 కోట్లమీద తొమ్మిదవ సంవత్సరాంతానికి 4 90%.

దీనిమీద కొంత వ్యాఖ్యానించడం అవసరమనుకుంటాను. పై లెక్కలనుబట్టి పబ్లిక్ వర్క్సుశాఖవారు తక్కువ అంచనాలు వేసి ప్రాజెక్టులను ఆకర్షణీయంగా చేశారని తేలుతోంది. గడచిన పదేళ్ళలోనూ ధరలు పెరిగి, మొదట వేసిన అంచనాలు పెరిగిపోవలసి వచ్చింది నేది నిజమే. మొదట అనుకున్న ప్లానులో కొన్ని మార్పులు చేయవలసివచ్చింది నేదికూడా నిజమే. కాని ఇంజినీర్లు చేసిన అవకతవక పనులవలన పెట్టుబడిఖర్చు పెరిగిపోయింది నేది స్పష్టంగా తెలిసిపోతోంది. నీటిపారుదల, విద్యుచ్ఛక్తి శాఖను నేను విమర్శిస్తున్నానని దీని అర్థం కాదు. నిజానికి ఈ శాఖ ప్రాజెక్టులను చాలవరకు రక్షించిందనే చెప్పాలి.

*　　*　　*

కొత్తగా ఒక ఉద్యోగ నిబంధన అమలులోకి వచ్చింది. ఏదన్నా ప్రభుత్వ శాఖతో వ్యవహరించే ఏ వ్యాపార సంస్థయైనా, ఆ ప్రభుత్వ శాఖలో పని చేసే ఉద్యోగి తాలూకు బంధువును ఉద్యోగంలోకి తీసుకునే ముందు ప్రభుత్వానుమతిని పొందాలని ఈ నిబంధన విధిస్తున్నది. ఈ నిబంధన వెనకటి ఉద్యోగని యామకాలకు వర్తించదు. క్రమశిక్షణ మీద ప్రభుత్వానికి శ్రద్ధ ఉన్నట్లయితే ఇంకో పని కూడా చెయ్యాల. నీటిపారుదలకు సంబంధించిన ప్రభుత్వ సంస్థలు మట్టితవ్వే యంత్ర పరికరాలను కొన్నిటిని కొన్నాయి. ఈ యంత్రాలను ఎక్కడకొన్నారో, ఎంతకు కొన్నారో మొదలైన వివరాలను ప్రభుత్వం వెల్లడించితే మంచిది.

*　　*　　*

స్టేడియముల విషయంలో నేషనల్ స్పోర్ట్స్ క్లబ్ పని చెప్పుకోదగినంత ఆశాజనకంగా లేదు. తమకు ఏడాదికి రూ. 50,000 నిర్వహణ ఖర్చు ఇప్పించాలని ఈ క్లబ్బు 1955 మే లోనే ప్రభుత్వాన్ని కోరింది. ఢిల్లీ, బొంబాయిలలోని రెండు స్టేడియముల మీద పన్నులు కాక, అంతకు ముందు నాలుగేళ్ళకీ మొత్తం రూ. 93,840 నష్టం వచ్చిందని ఈ కబ్ తెలిపింది. తాత్కాలిక సహాయం ఇవ్వడానికి కూడా ప్రభుత్వం ఇప్పుడు నిరాకరించింది. స్టేడియములు రెంటినీ స్వాధీనం చేసుకుని నిర్వహించడానికి మాత్రం ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఇది క్లబ్బుకు ఇష్టంలేదు.


ఇది ఇలా ఉండగా కలకత్తాలో మరో స్టేడియం నిర్మించడానికి క్లబ్బు రూ. 6 లక్షలు అప్పు చేసింది. ఋణం కావాలనే దరఖాస్తును ఆరోగ్యశాఖ ద్వారాను, నిర్వహణ ధనసహాయానికి దరఖాస్తును విద్యాశాఖ ద్వారాను ఈ క్లబ్బు పంపించుకుంది!


*　　*　　*

ఇటీవల రష్యా జరిపిన అణుశక్తి ప్రయోగాలను గూర్చి ఒక కాంగ్రెసు సభ్యుడు పార్లమెంటులో ధైర్యంగా ప్రశ్నలు వేశారు. ఇటువంటి ప్రయోగాలను అమెరికన్లు చేసినప్పుడు మానవజాతికే ప్రమాదం సంభవిస్తుందని వాదించే కమ్యూనిస్టులు ఈ ప్రశ్నల సమయంలోకి మన్నాస్తిగా ఊరుకున్నారు. ★



ప్రధాని నెహ్రూవెంట ఈ నెల 24న సావుది అరేబియా పర్యటనకు వెళ్తున్న శ్రీ కొత్త రఘురామయ్య.





(ఒకటో అంకం తరవాయి)

ఫణి: వుండు బ్రదర్—ఇంకో సుక్క కావాలంటే ఆగమాఁతో పట్టుకుని పుచ్చుకుందూ నీవేలిముద్రలు తుడవలేక చస్తున్నా మధ్య నేను

[సోఫా కోతిమీదవున్న రుమాల చూపుతాడు గజపతి దానివంక చూస్తాడుగాని ముట్టుకోడు]

రాయ్‌ఘర్‌లో కుసుమయ్యశెట్టిగారి కోటలో పాగా వేశావని తెలుసుకున్నాను. ఆ ముసలాడి పడుచుపెళ్లానికి నువ్వు జ్ఞానోపదేశం చెయ్యడం—ఆమె ప్రతిరోజూ సాయంత్రంపూట క్రమంతప్పకుండా దేవాలయానికి బయలుదేరడం—ఊరిబయట 'తుమ్మనల్ల చెట్లకాడ' 'మునిరివ సీకట్లలో' మీ యిద్దరూ...పాపం నిన్ను నిజంగానే ప్రేమించిం దనుకుంటాను... పిచ్చిపిల్ల! అండాళ్లుకదూ ఆమె పేరు?

గజ: ఓ! చాలా తమాషాగానే వుందే. ఊఁ-కానీ

ఫణి: ఆ పట్టు పట్టూ మూణెల్లు - జులై, ఆగస్టు, సెప్టెంబరు - దివ్యంగా గడిచిపోయాయి జేబులు కాస్త బరువెక్కంగానే ఫారిన్ వైట్ హార్స్ విస్కీ, లైవ్ హార్స్ రేసులూ కావాల్సివచ్చి చాటుమాటుగా హైద్రాబాదుకు మళ్ళీ రాకపోకలు సాగించావు. నిజంగా అదృష్టం అంటే నీదే నీవూ నీ మానాన నువ్వు పబ్లిక్ గార్డెన్స్‌లో తాగిపడివుంటె ఆ సలీమా బీబీ నీకోసమే వెదుక్కుంటూ వచ్చిందా అనిపించింది సీరొట్టె విరిగి నేతిలో పడింది ఆవిడకారేగా పాపం పదిరోజులబట్టీ అమ్మెయ్యాలని నానా తంటాలూ పడుతున్నావ్!

గజ: ఆవిడే అమ్మిపెట్టమంది

ఫణి: అవున్నాను తెలుసా సంగతి. నువ్వొచ్చేముందే ఆవిణ్ణికూడా ఫోనులో పిలిచి మాట్లాడాను. కాని ఆవిడేం అత్యాశకు పోవడంలేదు. రెండువేలు వచ్చినా చాలంటోందా కారుకి.

గజ: (బాగా తేరకుని నెమ్మదిగా) ఇక్కడ దగ్గర్లో పోలీస్ సేషనెక్కడ?

ఫణి: మసీదుకి సరిగ్గా ఎదురుగ్గా వుంది. రెండే రెండు నిముషాల నడక!

గజ: నే నక్కడికి వెళ్తానను కో ఇప్పుడు!

ఫణి ఊఁ వెళ్లి ఏంచేస్తావ్?

గజ: అంతానూ

ఫణి: అంతాఘా? నీ దశావతారాల సంగతి కూడా?

గజ: నువ్వు నన్ను బెదిరించి బ్లాక్ మెయిల్ చేసి నీ...

★ మాతృక: ఫ్రెడరిక్‌నాట్ ★

అనుసరణ: ప్రఖ్యా శ్రీరామమూర్తి

ఫణి: ఊఁ—వా—?

గజ: నీ భార్యను హత్యచెయ్యమని బలవంతం చేస్తున్నావని చెప్తాను.

ఫణి: (విరగబడి నవ్వుతూ) నువ్వు నిజంగా ఆపని చెయ్యగలిగితే బాగుండును ఇది మా—ఆవిడ విన్నతర్వాత ఇద్దరం తృళ్లితృళ్ళి నవ్వుకుంటాం - కరవుదీరా కడుపునిండా నవ్వుకుని ఎన్నాళ్లైందో కూడానూ.

గజ: నవ్వేసంగతి మర్చిపోతున్నావ్!

ఫణి: ఏమిటో అది?

గజ: నువ్వు నీ వైఫ్‌ని ఆ శంకరం గదికి ఎలా వెంబడించి పోయిందీ అక్కడ వాళ్ళిద్దర్నీ ఏ పరిసితుల్లో నువ్వుచూసిందీ అదంతా కూడా పోలీసులకి చెప్తాననుకో—

ఫణి: నువ్వే వెంబడించి వెళ్లావనుకుంటారు.

గజ: నేనా? నేనెందుకు వెంబడించాలి? నాకేం అవసరం?

ఫణి: నువ్వు ఆమెహాండ్‌బాగ్ ఎందుకు దొంగిలించాలి? ఆ ఆకాశరామన్న వుత్తరాలెందుకు రాయాలి? నువ్వు రాయలేదని నిరూపించగలవా? నేను రాశానని అసలే ఋజువు చెయ్యలేవు నీమాట నువ్వు చెప్తావ్- నామాట నేను చెప్తాను అంతే!

గజ: నువ్వేం చెప్తావ్?

ఫణి: ఏం చెప్తానా? తాగి తందనాలాడుతూ నువ్వీ అర్థరాత్రి వేళ ఇక్కడికొచ్చావని చెప్తాను. మనిద్దరి కాలేజీ పరిచయాన్నీ పురస్కరించుకుని నన్ను డబ్బు అప్పు అడిగావని చెప్తాను. నేనివ్వననే సరికి నా పెళ్లాం తాలూకు ఉత్తరమేదో నీ దగ్గరున్నదనీ డబ్బివ్వకపోతే 'అది అందరికీ చూపి నానా అల్లరీచేసి మా పరువు తీస్తానని బెదిరించావనీ చెప్తాను. అప్పుడు విధిలేక డబ్బిచ్చి ఆ వుత్తరం పుచ్చుకున్నానని చెప్తాను దానిమీద నీ వేలిముద్రలు కూడా పడ్డాయి ఇందాక. జ్ఞాపకం వుందా? (జేబులోంచి wallet తీసి చూపుతాడు) అదీగాక—ఇందులో ఇంకెన్ని గొడవలున్నాయో నీకెంత బాదో కాస్త ఆలోచించు మనిద్దరి బొమ్మలూ కూడా పేపర్లో పడతాయి నాకేం ఫరవాలేదు. ఊళ్ళో ఇళ్లద్దెకిచ్చుకున్న ఆసామీలు చాలామంది ఓ సంఘంగా ఏర్పడి ఇదుగో ఈ పెద్దమనిషే మాకు అద్దెలు అప్పులు ఎగ్గొటిపోయినాయన అని పోలీసులకో మహజరు పెట్టుకుంటారు నీ పూర్వచరిత్ర అంతా బైటపడిపోతుంది

గజ ఊఁ చాలాదూరం ఆలోచించావ్. నీకు తెలీనివిషయం లేనట్లుందే

ఫణి: నేను మొహమోటస్తుణ్ణి అట్టే

★ ఫణి ★

పొగడకు. నే చెప్పిందానికి నువ్వు ఒప్పుకు తీర్తావని కూడా నాకు తెలుసు

గజ: ఎందుకని ఒప్పుకుతీర్తానో కూడా శెలవిస్తావా?

ఫణి: అదేమిటోయ్ వెర్రివాడా! ముంగు జనపకట్టె పెట్టి వెనక ముల్లుకర్ర కూడా పట్టుకు నుంచుంటే ఎద్దు ఎప్పుడూ ముందుకు పోతుందిగాని వెనక్కు తిరుగుతుందా?

గజ: ఆఁహాఁ!! సరే—జనపకట్టె సంగతి కూడా చెప్పుచూద్దాం

[ఫణి గజపతివంక సూటిగా చూస్తాడు. ఇద్దరి చూపులూ కలుసుకుంటాయి]

ఫణి. ఐదు వేల రూపాయలు.. రొక్కం!

గజ: ఒక మనిషి ప్రాణాలు తీసినందుకా?

ఫణి: కొద్ది నిముషాల పనికోసం అంతే అది ప్రమాదం ఏమీ లేదు అంగకు నా హామీ. ఐనా ఇప్పటికే నీ పీకలదాకా వచ్చింది—

గజ: నా పీకలమీదకేం వచ్చింది?—

ఫణి: ఏం వచ్చిందో నీకు బాగా తెలుసు ఆ మధ్య పేపర్లనిండా ఆ గొడవేకదా! రాయ్‌ఘుర్‌లో జేబులునింపుకుని ఆ అండాళ్ళమ్మ వొంటిమీది బంగారం అంతా వొలుచుకుని నువ్వు మాయమైపోయిన మర్నాడు ఆమె శవం వూరిబయట దొరకలా? ఆమె కడుపులో కనిపించిన ఆర్సెనిక్ ఎక్కడిదో ఏమిటో ఎవళ్ళకీ తెలీదు - నీకూ నాకూ తప్ప! పాపం - పిచ్చిపిల్ల అండాళ్ళు!

[గజపతి చాలా వ్యగ్రుడైనాడు కొంచెం దీర్ఘ నిశ్శబ్దం ఈసారి మాట్లాడేటప్పుడు ఫణి కంఠస్వరం మారింది—]

అందుకు ఈ పరిస్థితులలో నువ్వు వూళ్లో వుండటం ఏం మంచిది కాదు ఉరిశిక్షకన్నా, ఆజన్మాంతం ఖైదుకన్నా, సలీమా బీబీ తోటి చాటుమాటు సంసారంలో నే కాస్త ఎక్కువ సుఖం వుంటుంది నేనిచ్చే ఐదు వేలూ చేతబట్టుకుని ఆమెను గుట్టు చప్పుడు కాకుండా లేవదీసుకుని ఎటో అటు వుడాయించెయ్ చేతిలో కాస్త పైకం అంటూవుంటం ఎందుకైనా మంచిది కూడా, చూడు.

గజ : ఆ ఐదు వేలూ......

ఫణి : ఒక చిన్న తోలుపెట్టెలో చాలా భద్రంగా వుంచాను.

గజ: అది - ?

ఫణి : అది ఒకానొక బ్యాంకు డిపాజిట్ రూంలో వుంది

గజ: ఎక్కడ ?

ఫణి : హైదరాబాదులో. రేపే అన్నట్టు- మనం మళ్ళీ కలుసుకోం నువ్వు నీ-నా పని పైసలు చేసెయ్యంగానే డిపాజిట్ రూం రసీదు, బ్యాగ్ తాళంచెవీ పోస్టులో పంపుతాను.

[ఫణి డ్రాయరు తెరిచి. చేతిరుమాలు అడ్డంపెటుకుని, రూపాయి నోట్లకట్టలు మూడు తీస్తాడు అక్కణ్నుంచే సోఫాలో పడేట్లు విసిరేస్తాడు]

ఇదుగో మూడు వందలూ ముందు దగ్గరుంచుకో

[గజపతి డబ్బువంక చూస్తాడుగాని దాన్ని ముట్టుకోడు]

గజ: (లేచి జేబులు వెతికి వస్తూ) ఆ తోలు సంచిలో డబ్బు వుందని నాకు నమ్మకం ఎలా ?

ఫణి : నా మాటే.

గజ . ఇదెప్పుడు జరగాలి ?

ఫణి : రేపురాత్రికి పని పూర్తికావాలి.

గజ : రేపా ? అసంభవం. నేను కాస్త ఆలోచించుకోవాలి.

ఫణి : రేపే జరిగితీరాలి. అవసరమైన ఏర్పాట్లన్నీ కూడా అలాగే చేశాను.

గజ : ఎక్కడ ?

ఫణి : ఇక్కడే ఇప్పుడు నువ్వెక్కడ నుంచున్నావో అక్కడే


గజ : ఊఁ...... ఎలా ?

ఫణి : రేపురాత్రి శంకరమూ-వాడే, ఇందాక చెప్పానే-అతనూ నేనూ నాటకానికి వెళ్తున్నాం. నా భార్యమటుకు ఇక్కడే వుంటుంది. సరిగ్గా 10-37కి-అంటే 11 గంటలకి ఇంకా 23 నిముషాలు వుండగా నువ్వు వీధిలోంచి వచ్చి ఈ లోపలికి ప్రవేశించాలి తాళంచెవి ఇదుగో ఈ మెట్లమీద తివాసీకింద ఉంటుంది

[ఫణి హాలు తలుపు బార్లగా తీస్తాడు. వరండాలో ఎవరైనా వున్నారేమోనని అటూయిటూ చూసి గుమ్మంలోంచి చాలా స్పష్టంగా కనిపించే ఓ మెట్టు చూపుతాడు. మళ్ళీ లోపలకు వచ్చి తలుపు వేస్తాడు]

గజ : ఏదో మెట్టు

ఫణి : ఆఁ ఏదో మెట్టు, లోపలకు వచ్చి సరాసరి ఆ కటకటాల తలుపు దగరకు వెళ్ళి తెరల వెనక దాక్కో. అది తోటలోకి దారి సరిగ్గా పదకొండుకు ఇంకా 20 నిముషాలుండనంగా థియేటర్లో మా ప్రొప్రయిటరుకు ఫోను చెయడం కోసం ఫోను ఎత్తుతాను. కాని పొరబాటున రాంగ్ నంబరు—



బాబుల్‌నాథ్ దేవాలయం (బొంబాయి)

ఫోటో: వి ఎస్ రామ్మూర్తి

ఈ నంబరు—రింగ్ చేస్తాను, నేను చేసే దల్లా అంతే ఇక్కడి ఫోను మోగంగానే ఆ బెడ్ రూంలో పెద్దలైటు వెలుగుతుంది

ఫోను అన్సరు చేయడానికి పన్మలేచిందన్న మాట! ఆ తలుపు తెరవంగానే ఆ లైటు ఈ గదినిండా పడుతుంది కనక ఆమె ఫోను దగ్గిరికి వచ్చేదాకా నువ్వు ఏ మాత్రం కదల రాదు—మెదలరాదు చడీ చప్పుడూ ఏమీ కాకూడదు పని పూర్తికాగానే ఫోను ఎత్తి సన్నగా ఒక ఈల వెయ్యి అంతే ఫోను డించేసెయ్ ఏం మాట్లాడవద్దు తెలిసిందా? నేనూ ఏం మాటాడను నీ విజిల్ వినంగానే నేను ఫోను డించేసి మళ్లీ డయల్ చేస్తాను ఈ సారి కరెకుగా మా ప్రొప్రయిటరుగారి నంబరే రింగప్ చేస్తాను ఆయనతో ఏదో మాట్లాడి ఏం ఎరగనట్లు మళ్ళీ హాల్లోకి వెళ్ళి కూర్చుంటాను

గజ తర్వాత?

[ఫణి గోడపక్క నున్న సూట్ కేసు చూపుతాడు]

ఫణి ఆ సూట్‌కేసు అక్కడే వుంటుంది నా మాసిన గుడ్డలేవో అందులో వుంటాయి అవ్వి కింద పారేసెయి

[సూట్‌కేసు తీసి ట్రోఫీలు, ప్రైజులు వున్న అల్మైరా కింద తెరిచి వుంచుతాడ]

ఆ కప్పులూ కొన్నాలూ ఆ టేబులు మీద వెండి సిగరెట్ కేసు అన్నీ ఇందులో పెట్టి మూతవేసెయ్ తర్వాత దాన్ని అక్కడే వొదిలేసెయ్.

గజ ఎవడో దొంగతనానికి వచ్చినట్లూ వాణి చూసి అదిద కేకలెయ్యబోగా అదిక నోరనొక్కి ఆ హడావుడిలో చంపేసినట్లూ చివరికేం జరిగిందో అర్థంకాగానే హడలెత్తి ఎక్కడిది అక్కడ వొదిలేసి పారిపోయినట్లూ!

ఫణి అద్దదీ ఐడియా! ఇక తోటవాకిలి సంగతి—అది గడియ పెట్టివుంటే తీసి తెరిచి వుంచు ఆ తర్వాత సరిగ్గా ఎల్లా వచ్చావో అలాగే వెళ్ళిపోవాలి నువ్వు

గజ (హాలు కుమ్మం చూపుతూ) ఆ ద్వారంకుండానా?

ఫణి అవును వెళ్ళేటప్పుడు తాళంచెవి నువ్వెక్కడనుంచి తీశావో మళ్ళీ అక్కడే పెట్టేసెయ్యాలి అది చాలా ముఖ్యం. మర్చిపోరాదు సుమా!

★ ఫణి ★

గజ : మెట్లమీద తివాసీ కింద—ఇదో మెట్టు మీద!

ఫణి : యస్. ఇదో మెట్టుమీద.

గజ : అసలు నేను తోటలోంచే వస్తే యేం?

ఫణి : రావడానికి వీల్లేదు. అటుపక్క ఎత్తయిన గోడవుంది. అదో, అంతఎత్తు గేటో దూకిగాని గార్డెన్ లోకి రావడానికి వీల్లేదు-అ దూకేటప్పుడు ఎవరైనా చూస్తే?

గజ : ఊఁ......(హాలుగుమ్మంవైపు తిరుగుతూ) ఇటునుంచి వరండాలోకి వెళ్లి, తాళంచెవి ఇదో మెట్టు తివాసి కిందవుంచి, వీధిగేటులోంచి రోడ్డెక్కి వెళ్లిపోవాలన్న మాట!...అవునూ - వీధి గేటే లోపలపక్క వేసివుంటుందనుకో అప్పుడు నేనసలు లోపలికే రాలేనే!

ఫణి దానికి గడియలేదు. ఎప్పుడూ దగిరికి జేరవేసే వుంటుంది.

గజ : తర్వాత నువ్వెప్పుడొస్తావ్ ఇంటికి?

ఫణి : ఏ పన్నెండుకో ఒంటిగంటకో వస్తాను శంకరాన్నికూడా నాతో తీసుకొస్తాను. ఇద్దరంకలిసే ఈ దారుణం చూస్తాం. అంతకుముందు ఇంట్లోంచి వెళ్ళిపోయిన దగ్గర్నుంచీ అతనితో నే వున్నాను గనక నామీద ఎవరికీ ఏ అనుమానం కలగదు.

[గజపతి హాలంతా కలయజూస్తాడు - సన్నివేశం అంతా ఆకళింపు చేసుకోవడానికి నెమ్మదిగా హాలుగుమ్మం దగ్గరకు వెళ్లి ఆ తలుపులు కొద్దిగా తెరిచి మెట్లకేసి ఓక్షణంచూసి మళ్లీ తలుపువేసి ఫణివైపు తిరుగుతాడు]

గజ : ముఖ్యవిషయం మర్చిపోయావు

ఫణి : ఏమిటి?

గజ : అతనిపేరేమిటి ఆఁ - శంకరంతో తిరిగివచ్చినప్పుడు నువ్వు లోపలికెలా వస్తావ్?

ఫణి : ఆ తలుపు తీసుకుని!

గజ : మరి నీ తాళంచెవి మెట్లమీద వుంటుంది. అదితీస్తుంటే అతను చూడక తప్పదు. దాంతో నాటకమంతా బైట పడిపోదూ?

[ఫణి మాట్లాడుతూ హాలుగుమ్మం దగ్గరకు పోయి, తలుపు పిడిమీద గజపతి చేతి ముద్రలూ అవీ తుడిచేసి జేబులోకేసి వచ్చి అదికూడా తుడిచేస్తాడు-]

ఫణి : ఊఁహూఁ అక్కడవుండేది నా తాళంచెవికాదు. నేను వెళ్లేముందు నా భార్యదే సంగ్రహించి అక్కడ పెడతాను. పద్మ బైటకువెళ్లాల్సిన అవసరం వుండదు గనక తాళంచెవికోసం చూసుకోదు శంకరంతో తిరిగివచ్చినప్పుడు నా తాళంచెవితో లోపలకు వస్తాను తర్వాత సమయంచూసి పోలీసులు రాకముందే ఆ రెండో తాళంచెవి తీసి పద్మ హాండ్ బ్యాగ్ లో పెట్టేస్తాను

గజ : దీనికెన్ని తాళంచెవులున్నాయ్?

ఫణి : మావి రెండే.

[టెలిఫోను మోగుతుంది. అన్నరు చేద్దామా వద్దా అని ఫణి ఓక్షణం తటపటాయించి బల్లదగ్గరకువెళ్ళి ఇటు తిరిగి గజపతికి అభిముఖంగా నిలబడి ఫోను ఎత్తుతాడు ఫణి మాట్లాడుతుండగా గజపతి కుర్చీమీదవున్న రుమాలు తీసుకుని పట్టుకుని హాలంతా తిరుగుతాడు—ముందు పడకగది తలుపుతెరిచి తొంగిచూస్తాడు. లోపల లైటు స్విచ్ వేసి తలుపు తెరిచేవుంచి హాలులైటు స్విచ్ దగ్గరకువచ్చి అది ఆఫ్ చేసి చూస్తాడు. హాల్లో ఇప్పుడు పడకగదిలోంచి వచ్చిన వెలుతురుమాత్రం వుంది. గజపతి వెనక్కి వచ్చి తోటవాకిలి తెరలు ఒత్తిగించి చూసి తెరలు వెనక్కి లాగుతాడు గడియతీసి, తలుపులు తీసి. వేసి రెండుసార్లు చూస్తాడు తలుపు చప్పుడేమైనా అవుతుందేమోనని గదిలో లైటువేసి పడకగదిలో దీపం ఆర్పి ఆతలుపు వేసేస్తాడు సోఫాదగ్గరకు వెళ్లి అంగుళం పడివున్న నోట్లకట్టకేసి చూస్తాడు. చూస్తూండగా ఫణి ఫోను దించేస్తాడు.

రసీవరులోంచి పద్మగొంతు వినిపిస్తుంది చాలా ఉత్సాహంగా ఉల్లాసంగా వున్నట్టుంది]

ఫణి : హాలో!—

పద్మ, (ఫోనులోంచి) నేనండీ పద్మని!

ఫణి : (బ్రహ్మానందపడుతూ) హాలో డార్లింగ్. ఎలావుంది సినిమా?

పద్మ : వండర్ ఫుల్! ఎంత బాగుందో చెప్పలేను అనుక్షణం ఎంజాయ్ చేస్తున్నాం, మీ పని ఎందాకా వచ్చింది?

ఫణి : ఇంకా పూర్తికాలేదు. నిద్రముంచెత్తుకొస్తోంది—

[పడకగది గుమ్మంలో నిలబడ్డ గజపతిని చూస్తాడు]

ఓ - డార్లింగ్ ఒక్క క్షణంవుండు—

[ఫోను మౌత్ పీస్ చేత్తోమూసి]

జాగ్రత్తోయ్ బాబూ - ఆ పడకగది కిటికీలోంచి ఎవరికైనా కనిపించగలవ్!... సారీ డార్లింగ్ ఎవరో పిలిచినట్లైందీ - ఎవరూ లేరులే

పద్మ : సినిమా అయిపోయే ముందు ఫోన్ చేస్తాను. వచ్చేస్తారు కదూ?

ఫణి : అదే కుదిరేట్టులేదు పద్మా.

పద్మ : (నిజంగా నిరుత్సాహపడి) అబ్బ ఏమిటండీ - ఎప్పుడూ ఇంతే కదా!

ఫణి : ఈసారికి. .

పద్మ ఐతే నేనూ ఇంటి కొచ్చేస్తాను. ఇక తాజ్ హోటల్ లేదు - ఏం లేదు

ఫణి : అఁహాఁ-పాపం శంకరం ఏమైనా అనుకుంటాడేమో

పద్మ : అందుకని మీరు లేకుండా అతనితో కలిసి అర్ధరాత్రి పూట హోటళ్ళ చుట్టూ తిరగమంటారా యేమిటండీ?

ఫణి : అదేమిటి పద్మా మనమంతా సివిలైజ్డ్ మనుషులం. మరీ అంత చాదస్తం పోతావేమిటి? నాకు ఆకలిగా కూడా లేదు మీరు హోటలుకు వెళ్లిభోంచేసి వచ్చెయ్యండి—సరేనా?

పద్మ : సరే—

ఫణి : అచ్ఛా, అల్లా వుండాలి మరి ఇంటర్వ్యూ ఇది?

పద్మ : ఆఁ...అదుగో బెల్ అవుతోంది నే వెళ్తున్నా.

ఫణి : ఓకే, ఎంజాయ్ యువర్ సెల్ఫ్

[ఫోను దించేసి గజపతి వంక చూస్తాడు]

ఏం వోయ్?

[గజపతి పంశోయిస్తూనే నెమ్మదిగా వంగి సోఫాలోని నోటకట్ట తీసుకుని పేక దస్తా కలిపినట్టు కలుపుతాడు.

తలయెత్తి ఫణివంక ఓ క్షణం చూసి తర్వాత జేబులో పెట్టుకుంటాడు ఫణి పెదవులమీద పెద్ద నవ్వు వెలుస్తుంది]

మనం పన్నింద పద్మవ్యూహం మోయ్ బ్రదర్!

[తెర]

రెండో అంకం

రంగం: అదే

సమయం : గురువారం రాత్రి సుమారు 8 గంటలు. గదిలో లైట్లు వేసివున్నాయి. బయట మాత్రం చీకటిగా వుంది తోలుపెట్టె వెనకటి లాగే గోడవారే వుంది. ఫణి షేర్వాణీ కోట్ రాక్‌కు తగిలించి వుంది. శంకరం కోటు కుర్చీమీద పడివుంది.

[పద్మ, శంకరం సోఫాలో కూర్చుని వున్నారు. ఆల్బం లో పత్రికలలోంచి కత్తిరించిన వ్యాఖ్యలు, ఫొటోలు చూపుతోంది పద్మ అతనికి

టేబులుమీద ఇంకా కొన్ని పత్రికల కటింగ్స్, మడతపెట్టిన పాత పత్రికలు వున్నాయి తెర లేచేసరికి అందరూ నవ్వుకుంటూ వున్నారు.]

ఫణి అంతే - ఆ తర్వాత ఇంకేముంది - నోట్లోంచి ముక్క పెగలేదు వాడికి!

పద్మ : ఐనా పాపం అతని డైలాగు పూర్తిగా చెప్పనీకుండానే మీరందుకోవడం మటుకు బాగుందా యేమిటి?

ఫణి అదేమిటి - నేను డైరెక్టర్ని మొదట్నుంచీ నాటకం అంతా, నానా చావూ చచ్చి ప్రాక్టీసు చేసి చేయించినవాణ్ణి నేను - ఆ డైలాగు అలా మధ్యలోనే కట్ చేస్తే బాగుంటుందని అప్పటికప్పుడు తోచింది! అలా చేశాను ఆమాత్రం అర్థంచేసుకోలేకపోవడ మేమిటంట!

పద్మ. పోగురూ- అతనేదో ఆడియన్స్ మెప్పుపొందుతున్నాడని మీ గోడు! అసలా వేషం అంత మంచిదని ముందే వూహించగలిగితే మీరు వొదిలిపెట్టేవారా యేమిటి!

★ ఫణి ★

ఫణి: ఇలాగే వుంటాయి మీ ఆడవాళ్ల తెలివి తేటలు! వీళ్ళెవరూ సన్నర్థం చేసుకోలేరు మిసెస్ శంకరం! అప్పుడు మా సమాజంలో కూడా అంతే ఏంచేసినా స్వార్థంతో చేశాననే వాళ్లు. సరైన వాళ్లెవరూ లేరు కనక పెద్దపెద్ద వేషాలన్నీ నేనే టేకప్ చెయ్యాల్సి వచ్చేది. చేసినందుకు-అదుగో చూశావా మాకెవళ్ళకీ ఛాన్సు ఇవ్వడం లేదు అని తర్వాత నింద! అందుకే విసుగెత్తి రెండునెలలు ఎడంగా వుండి చూశాను దాంతో క్లోజ్. నేను వున్నప్పుడేం నాటకాలు వేశామో అంతే! మళ్ళీ నేవెళ్ళి అడుగు పెడితేగాని సమాజం బూజు కూడా దులపలేదెవరూ

[శంకరం ఆల్బం మూసి పద్మచేతికిస్తాడు ఆమె టేబిలుమీది కాగితాలన్నీ మడతపెట్టి అందులో పెడుతుంది]

శం: (ఆల్బం ఇస్తూ, ఫణివైపు తిరిగి) అబ్బ ఎన్ని వేషాలు వేశారు! ఎన్ని రూపులు మార్చారు! మీ అనుభవాలన్నీ ఓపుస్తకంగా ఎందుకు రాయకూడదండీ మీరు?

పద్మ: మీరిద్దరూ కలిసి జంటకవిత్వం చెయ్యండి. పోనీ - నాటకాలు బాక్‌గ్రౌండ్‌గా తీసుకుని ఓ డిటెక్టివ్ నవల— "రంగం మీద రక్తఖూనీ".

[ముగ్గురూ నవ్వుకుంటారు. ఒక్క క్షణం అవకాశం]

ఫణి పర్‌ఫెక్ట్ మరర్‌లో మీకేమైనా నమ్మకం వుందా శంకరం గారూ?

శం: ఇప్పటికి లక్ష పర్‌ఫెక్ట్ మర్డరు ప్లాట్ చేశాను. కాని వాస్తవిక జీవితంలో అవ్వి అంత జయప్రదంగా జరగడం అసంభవం!

ఫణి: ఎందుకనంటారు?

శం: ఎందుకంటే—కథల్లో సంఘటనలు రచయిత తిప్పినట్టు తిరుగుతాయి వాడు నడవమన్నట్టు పాత్రలు నడుస్తాయి కాని నిత్యజీవితంలో అలా ఎన్నడూ జరగదు! నెవ్వర్! భగవంతుడి చిద్విలాసం అంటారు చూడండి—

ఫణి. నాన్సెన్స్!

శం: నోనో. నాన్సెన్స్ కాదు. ఎంత నిర్దుష్టంగా ఆలోచించి హత్య చేసినా ఏదో తప్పు-ఏదో తెలివితక్కువ పొరబాటు చేస్తాడు హంతకుడు వీధిలో నలుగురూ నిలబడి అతన్ని ఎగాదిగా చూసేవరకూ తను చేసిన పొరబాటు తెలుసుకోలేడు.

[ఫణి నవ్వి అలారం టైంపీస్ వంక చూస్తాడు]

ఫణి: ఊం - ఇహ మనం బయల్దేరితే బాగుంటుం దనుకుంటాను అన్నట్టు పద్మా—తాళంచెవి గాని నీకిచ్చానా? ఎక్కడా కనిపించటం లేదు

పద్మ (లేస్తూ) రెండూ నా బాగ్‌లోనే వున్నాయేమో చూస్తాను.

[పద్మ పడకగదిలోకి వెళుంది ఫణి తోటగుమ్మందగ్గరకు వెళ్లి గడియ తీసి తలుపు తెరిచి బైటికి తొంగిచూస్తాడు]

ఫణి. తుప్పర పడుతోంది కొద్దిగా!

[అంటూ శంకరం ఇటు చూస్తున్నాడేమోనని క్రీగంట ఇటుచూసాడు. శంకరం అటు తిరిగివుండే కోటు తొడుక్కుంటున్నాడు ఫణి నిశ్శబ్దంగా ఓ తలుపు కొద్దిగా తెరిచివుంచి, తెరలు లాగుతాడు. పద్మ గదిలోంచి హాండ్‌బ్యాగ్‌తో వచ్చి సంచీ తెరిచి ఒక తాళంచెవి బైటకు తీస్తుంది]

పద్మ: నాదగ్గర ఒక్కటే వుందండీ మీ జేబుల్లోనే ఎక్కడన్నా పెట్టుకున్నారేమో!

ఫణి చూశాను కనిపించలేదు. పోనీ ఆ తాళంచెవి నాకియ్యి

పద్మ మరి నాకు?

ఫణి నీ కెందుకు?

పద్మ: కాస్సేపు సరస్వతమ్మగారింట్లో కూర్చుని వద్దామనుకుంటున్నా

ఫణి. ఇప్పుడా? 'ఆప్ కీ ఫర్మాయిష్' ప్రోగ్రాం వినవూ? ఇవ్వాళ గురువారం!

పద్మ: నే కోరిన పాటలు ఒక్కటీ పెట్టడంలేదీ పూటవాళ్ళు

ఫణి (మామూలుగా) ఓహో! (రాక్ దగ్గరకువెళ్లి రెయిన్‌కోటు తీసుకుంటూ వుంటాడు)

పద్మ: నే నెక్కడికి పోయినా మీకంటే ముందే వచ్చేస్తానుగదండీ మీరు రాగానే తీస్తాను తలుపు.

[ఫణి టేబిలుమీదవున్న తన పర్సు తీసుకుని జేబులో పెట్టుకుంటాడు ఆ పక్కనే వున్న చేతి రుమాలు తీసుకుని మొహం తుడుచుకోబోతూ విదిలిస్తాడు తాళంచెవి అందులోంచి కింద పడుతుంది. అది తీసి పద్మకు చూపి, షేర్వాణీ జేబులో పెట్టుకుంటాడు]

ఫణి ఇదుగో చూశావా ఇక్కడే వుంది వెధవ తాళంచెవి!

పద్మ. ఇహ గొడవేలేదు (తన తాళంచెవి పర్సులోపెట్టి అది సంచీలోవుంచి సంచీ టేబులుమీద పడేస్తుంది.)

ఫణి: సరస్వతమ్మగారూ వాళ్లు మొన్నటాటకి ఏదో సినిమాకి వెళ్లినట్టున్నారిందాక?

పద్మ: ఐతే సరళ గారింటికి పోతాను... అబ్బ-వన్నొక్కర్తెనీ ముగ్గిలావమనకండీ ఈ కొంపలో పనీపాటూ లేకుండా నాకసలేం తోచదు కూడానూ

ఫణి పనేం లేకపోవడమేమిటి—ఈ కటింగ్సన్నీ తీసి ఆల్బంలో అతికించి పెడ్తానన్నావుగా మధ్యాహ్నం ఆ మాట అప్పటితోనే ఆఖరా?

పద్మ: ఆఁ-చాలా గొప్పపని లెద్దురూ. మీ రిద్దరూ హుషారుగా జల్సాగా షికార్లు కొట్టడమూ నేనేమో ఈసురోమంటూ ఈ కటింగ్స్ అతికిస్తూ కూర్చోడమూ నా?

[ఫణి ముఖం వున్నట్టుండి ముడుచుకుంటుంది]

ఫణి: ఐతే సరే-నీమూ వెళ్లేం

[షేర్వాణీ గుండీలు ఊడదీస్తూ కోట్ స్టాండు కేసి నడుస్తాడు]

పద్మ: (ఆశ్చర్యంతో) అదేమిటి?

ఫణి నీతోబాటే ఇక్కడ కూర్చుంటాం. ఊఁ-ఏం చేద్దాం-పేకాడుకుందామా? లేకపోతే పచ్చీసు ఆడుకుందాం పదండి

పద్మ: సర్లెద్దురూ మీరు మరీనూ...

ఫణి. అవును మేం నాటకానికి వెళ్లడం నీ కిష్టం లేదని తెలుస్తూనే వుందే!

పద్మ. అబ్బ మీరెళ్లండి బాబూ సరీ పసిపిల్లా ఏమిటా మంకుపట్టు? కటింగ్స తీసి అతికిస్తా లెండి ఇక్కడే కూర్చుని

ఫణి: అంత ఇష్టం లేకపోతే ఎందుకు లెదూ

పద్మ: ఇష్టం లేదన్నానా యేమిటి నేను?

[పద్మ ఆల్బము, న్యూస్ పేపర్లు, పాత కటింగ్సు టేబులుమీద వరసగా పెట్టుకుంటుంది]

కత్తెర ఎక్కడో వుండాలి......

[ఫణి అల్మైరాలోంచి పద్మ అల్లిక దారాల బుట్ట తెచ్చి అందులో రిబ్బన్లు పూలు వగైరాల కింద ఉన్న కత్తెర తీస్తాడు. పద్మ డ్రాయర్లోంచి జిగురు సీసా తీస్తుంది]

శం: (అదిచూసి) అరె - అది ఖాళీ బాటిల్!

[ఫణి పద్మచేతిలో వున్న ఖాళీ సీసా వంక తెల్లబోయి చూస్తాడు. తన ముఖంలో రూపొందిన విసుగునూ, కోపాన్నీ దాచుకోలేక పోతాడు. చేతిలోవున్న కత్తెర టేబిలు మీద పడేస్తాడు]

పోనీ కాస్త మైదాపిండి ఉడికించరాదూ?—ఎంతసేపు?

ఫణి ఔను స్టౌమీద ఎంతో సేపు పట్టదు కూడానూ

పద్మ: ఆఁ—స్టౌ ప్లగ్‌లో ఫ్యూజ్ పోయింది — బాగుచెయ్యమంటే నాలుగు రోజుల్నుంచీ చేశారుకారుగావి—

శంక : ఎక్కడది? ఓ క్షణంలో బాగుచేసి పెడతాను. బాగు చూపించండి.

ఫణి : నువ్వైనా నిలబెట్టు బాబూ మన జాతి గౌరవం!

పద్మ : ఇలా రా చూపిస్తాను.

[వంటయింట్లోకి పోతుంది పద్మ శంకరం కూడా ఆమె వెనకాలే లోపలికి వెళ్తాడు. లోపల ఇద్దరు ఏదో మాట్లాడుకుంటున్నట్టు ఇవతలికి వినిపిస్తూనే వుంటుంది

ఫణి టేబులు కేసి చూస్తాడు. ఓసారి వంటయింటి కేసి చూసి టేబులుమీదనుంచి పద్మ హాండ్ బ్యాగ్ తీసి అందులో పర్సు తెరిచి తాళంచెవితీసి టేబులుమీద పెట్టి మళ్లీ పర్సుమూసి సంచిలో వేసి టేబులు మీద యథాస్థానంలో వుంచుతాడు తాళం చెవి తీసుకుని హాలుతలుపు బోర్లగా తెరిచి వరండాలోకి వెళ్ళి అటూ, యిటూ మెట్ల పైకి చూసి ఎవరూ చూడటంలేదనే నిర్ణయానికి వచ్చి గబగబా మెట్లమీద తివాసీ యెత్తి ఐదో మెట్టుమీద ఆ తాళంచెవి వుంచుతాడు. సరిగ్గా ఆ సమయంలో వంట యింట్లోంచి పద్మ సోల్లాస హాసం తెరలుగా వినిపిస్తుంది ఫణి కొద్దిగా ఉలిక్కిపడి వెనక్కి తిరిగిచూసి మళ్లీ హాల్లోకి వస్తాడు

వెంటనే వంట యింట్లోంచి శంకరం, అతని వెనకే పద్మ వస్తారు]

పద్మ : (ఫణితో) ఈమాత్రం భాగ్యానికి నాలుగురోజుల్నుంచీ వాయిదా లేస్తున్నారు ఇప్పుడైనా మీ ఆల్బంకోసం అవసరమై గాని లేకపోతే—

ఫణి . పోనీలే ఈ రూపంగానైనా అది బాగుపడినందుకు సంతోషించు

శం : (భార్యాభర్తల కీచులాటకి కొస్త మొహమాటపడి చిన్నగా నవ్వుతూ) వెల్. గుడ్ నైట్ పద్మగారూ. నాకు టైం అవుతోంది.

పద్మ : మంచిది వెళ్ళిరండి.

ఫణి : మేం వచ్చేదాకా మేలుకుని వుంటావా?

పద్మ : బాబోయ్ — నే పడుకుంటాను. నన్ను మట్టుకు లేపకండి మీ తాళంచెవి మీకుందిగా!

ఫణి : ఆల్ రైట్.

[ఫణి, శంకరం వరండాలోకి వెళ్తారు. ఫణి తన వెనకే హాలు తలుపు మూసేస్తాడు.

పద్మ టేబుల్ లైట్ కేసి గోడకున్న బ్రాకెట్ లైటు ఆఫ్ చేసి టేబులుముందు కూర్చుని తప్పదురా భగవంతుడా అన్నట్టు ఆ న్యూస్ పేపరు ముక్కల వంక ఓ క్షణం చూస్తుంది.

ఒక కాగితం ముడత తీసుకుని కత్తెరతో కత్తిరిస్తూండగా—

లైటు ఫేడౌట్]

ఇంకావుంది.

నేర పరిశోధన

"గుడ్‌మార్నింగ్ డాక్టర్ వాట్సన్!" అన్నాడు షెర్లాక్ హోమ్స్ తలుపు తోసుకుని నిదానంగా గదిలోకి ప్రవేశిస్తూ.

"గుడ్‌మార్నింగ్ హోమ్స్" అన్నాడు వాట్సన్

హోమ్స్ కుర్చీలో కూచుని గది నాలుగు మూలలూ ఓసారి పరికించాడు గది చాలా పరిశుభ్రంగా వుంది ఓ మూల పుస్తకాల బీరువా, మరో మూల బట్టల స్టాండూ వున్నయ్. మధ్యగా చిన్న టేబిలూ, టేబిలు చుట్టూ కుర్చీలూ వున్నై. టేబిలుమీద వస్తువులు కూడా పొందికగా వున్నయ్ షెర్లాక్ హోమ్స్ సిగరెట్టు తీసి ముట్టించి, 'గుఫ్' మని పొగవదిలి, "మనవాడుఇంకారాలేదా?" అన్నాడు

"ఇంకా లేదు" అంటూ వాట్సన్ తన చేతిలోని సిగరెట్ పీకను ఆష్‌ట్రేలోకి నెట్టాడు.

"ఈ రోజు నువ్వు వీధిలోకి పోలేదు కదూ వాట్సన్?" అని ప్రశ్న వేశాడు హోమ్స్

"లేదు ఎట్లా చెప్పావు?"

హోమ్స్ చాలా తేలికగా నవ్వి, "అదిగో నీ జోడు నీటుగా పాలిష్ చేయబడి నిన్నట్నుంచీ ఆ మూల అట్లాగే వుంది నువ్వు బయటకు పోయివుంటే ధూళి కొట్టుకుని వుండేదేగా!" అన్నాడు

వాట్సన్ ఒకసారి ఎగిరాడు - కరెక్టు... ఈ రోజు నువు నిజంగా హోమ్స్ అనిపించుకున్నావ్ —"

హోమ్స్ ఈమాట వినిపించుకోలేదు. అతను దీర్ఘాలోచనలో వున్నాడు. ఉంగరాల జుట్టు నుదుటిమీద పడుతున్నది. కళ్లు రెండూ ఎటో చూస్తున్నవి. నించున్నాడు. మనిషి అయిదడుగుల రెండంగుళాలుంటాడు. పాంటు, పైన అమెరికన్ షర్టు వేసుకున్నాడు షర్టు మాసివుంది మామూలు స్లిప్పర్ వేసుకున్నాడు రెండు చేతులూ పాంటు జేబులోకి తోసి తలవంచి, గదంతా పచారు చేస్తూ ఆలోచిస్తున్నాడు.

"ఏమిటయ్యా అట్లా ఆలోచిస్తున్నావ్?" అన్నాడు వాట్సన్.

"మనవాడింకా రాలేదు కదా - కారణం ఏమిటని ఆలోచిస్తున్నాను"

వెంటనే తలుపు చప్పుడయింది ఆ 'మనవాడు' ప్రవేశించాడు.

"కమాన్ మిస్టర్ మాజన్! నీకోసమే చూస్తున్నాం" అన్నాడు వాట్సన్

పెర్రీ మాజన్ సేజిమీదికి పాత్ర ప్రవేశించినట్టు, ప్రవేశించాడు ఇరవైనాలుగేళ్లుండవచ్చు. చాలా షోగ్గా వున్నాడు. అతను వచ్చాక ఎవరూ మాట్లాడలేదు ముగ్గురూ కలిసి గది దాటి బయటకు చరచరా వెళ్లిపోయారు!

"ఒరేయ్! భోజనం చెయ్యకుండా ఎక్కడికిరా పోతున్నావ్?" అని కేక వేసింది వాట్సన్ తల్లి వెళ్లిపోతున్న ముగ్గ

రావి కొండలరావు

రోనూ ఈ మాట ఏ ఒక్కడికీ వినిపించి వుండదని గ్యారంటీగా చెప్పవచ్చు

నిజానికి షెర్లాక్ హోమ్స్ అసలు పేరు శాస్త్రి! ఇరవై ఏళ్ళ కుర్రాడు బి. ఏ. దండయాత్రలో రెండేళ్లయి గడుపుతున్నాడు వాట్సన్ అసలు పేరు గోపాలరావు పాతికేళ్ల కుర్రాడే ఉద్యోగ ప్రయత్నంలో వున్నాడు. పోతే మాజనూ, ఆ పెర్రీ మాజన్ కాదు — వెంకటేశ్వర నే ఘనో యువకుడు 'లా'లో చేరబోతున్నాడు!

ఆ వూళ్లో వాళ్లు ముగ్గురూ స్నేహితులు ముగ్గురికీ ఒకటే అభిరుచి ఏదన్నా పుస్తకం చదివితే అది ఏ డిటెక్టివ్ నవలో అయి ఉంటుంది ఏ సినిమా అన్నా చూస్తే అది ఏ డిటెక్టివ్ ప్లాటో ఐవుంటుంది మాట్లాడుకున్నా ఎంతసేపూ హత్యలూ, నేరాలూ, పరిశోధనలూ తప్ప ఇంకో ధోరణి వుండదు తెలుగుదేశంలో ఈనాడు విపరీతంగా అభివృద్ధి పొందుతున్న ఈ డిటెక్టివ్ సాహిత్యాన్ని చూసి, వాళ్లెంతో మెచ్చుకున్నారు! ఐతే మిగతా వాళ్లకూ ఈ ముగ్గురికీ ఓ తేడా వుంది డిటెక్టివ్ పుస్తకాలను ప్రజలు బాగా ఆదరిస్తున్నమాట వాస్తవమే ఐనా—మిగతావాళ్ళు ఆ పుస్తకాలు చదివి వూరుకుంటారు. వీళ్లు వూరుకోరు "ఆ పుస్తకాలు చదివి పారెయ్యటంలో గొప్పలేదు అది చదివి జ్ఞానం సంపాయించి ఆచరణలో పెట్టాలి అప్పుడే మనం దాన్ని అర్థం చేసుకున్నట్టూ, చదివినదానికి ప్రయోజనం వున్నట్టూ" అంటారు వీళ్లు

డిటెక్టివ్ పుస్తకాలు విరివిగా చదవటం, అర్థం చేసుకోటం, ఏది జరిగినా దాన్ని డిటెక్టివ్ కోణంనుంచి పరిశీలించటం — ఇది శాస్త్రీ, గోపాలరావూ, వెంకటేశ్వర్లూ నిత్యమూ సల్పుతున్న కృషి! కానన్ డాయిల్, స్టాన్లీ గార్డ్నరు - వీళ్ళ అభిమాన రచయితలు. వాళ్ల మీదా, వాళ్ళు సృష్టించిన పాత్రలమీదా వుండే అభిమానం కొద్దీ ఆ పాత్రల పేర్లే వాళ్లలో వాళ్లు సర్దుకున్నారు.

* * *

మర్నాటి ఉదయం ముగ్గురు స్నేహితులూ శాస్త్రి గదిలో తీవ్రంగా చర్చ సాగించటం మొదలెట్టారు. పోయిన రాత్రి ఆ ప్రక్క వీధిలో దొంగతనం జరిగింది. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు ఈ గదిలో కూచుని ముగ్గురూ ఆ విషయమే చర్చించారు. ఎంతకూ ఏ విషయమూ తేలలేదు

"కాస కాఫీ పోసుకొస్తే ఆధారాలు దొరుకుతై" అన్నాడు మాజన్

ముగ్గురూ కాఫీహోటల్లో కాఫీ తాగుతూ చర్చ ప్రారంభించారు.

"దొంగతనం జరగటానికి కారణం ఏమిటి?"—

"ఎట్లా జరిగివుంటుంది?"—

"దొంగ ఎట్లా పారిపోయి వుంటాడు?"—

ఈ ప్రశ్నలకు ఏ ఒక్కరూ సమాధానం చెప్పలేదు కాస్సేపటికి హోటల్లోంచి ఓ నూతన వ్యక్తి బయటకు పోవటం గమనించారు. ఆ వ్యక్తిది ఆ వూరు కానట్టు ఆ మొహమే చెబుతున్నది చాలా గంభీరంగా వున్నాడు. చిన్న జుట్టు, పెద్ద ముదురు! చేతిలో సిగరెట్టు అప్పుడే ముట్టించాడు. ముగ్గురూ అతన్ని గమనించి, పరిశీలించారు.

"ఇతనెవరో కొత్తవాడు. చూడటానికి దొంగలాగా వున్నాడు కదూ?" అన్నాడు వాట్సన్ నెమ్మదిగా.

"ప్... నేనుకనిపెటేసాను' నెమ్మదిగా అతని వెనకాలే బయల్దేరాడు హోమ్స్

"నిన్న రాత్రి జరిగిన దొంగతనంతో ఈ వ్యక్తికి సంబంధం వుంటుందని నా నమ్మకం" అన్నాడు వాట్సన్.

"ష్" అని వారించాడు మాజన్.

మూడు నిముషాల్లోనే మొహం తేలవేసుకుని ప్రవేశించాడు హోమ్స్

"ఏంరా, శాస్......సారీ - హోమ్స్?" అన్నాడు వాట్సన్.

"కనిపెట్టాను అతను నిన్ననే ఈ పక్క యింట్లోనే దిగాట్ట. కొత్తగా వచ్చిన హెల్తాఫీసరు."

ఇంకెవరూ మాటాడలేదు. సరాసరి గది చేరుకున్నారు......చర్చ మళ్ళీ ప్రారంభమైంది......

ఆసాయంత్రం నాలుగింటికి పోలీసులు దొంగను పట్టుకున్నారని తెలిశాక, ఆ చర్చ దానంతట అదే ఆగిపోయింది!

* * *

"ప్రొఫెసర్ మోరియార్టీని తన గదిలో హఠాత్తుగా చూసినప్పుడు షెర్లాక్ హోమ్స్‌కు ఎటువంటి భావాలు కలిగివుంటాయో చెప్పగలవా?" అని ప్రశ్న వేశాడు హోమ్స్ మాజన్‌ను

"అబ్బబ్బ... ప్రశ్నలతో చంపుతున్నావురా బాబూ!...అవతలకేసుగొడవ చూడక" అన్నాడు వాట్సన్.

"ఆ కేసు కంటె మరో బ్రహ్మాండమయిన కేసు కనిపించింది. మనతో చదువుకున్న సుశీలాదేవి మీకు గుర్తున్నదా?" అనడిగాడు మాజన్

"ఇంకెవరన్నా గుర్తుండకపోవచ్చునేమోగాని - సుశీలాదేవి తప్పక గుర్తుంటుంది ఏం జరిగింది?" అని ఆత్రుతగా ప్రశ్న వేశాడు హోమ్స్

మాజన్ కేసులోంచి సిగరెట్టు తీసి ముట్టించి, తాపీగా పొగ వదిలి—"నిన్న రాత్రి......" అని ఆగాడు.

"ఏమయింది? కొంపదీసి ఎవరన్నా హత్యచేసిందా?" అన్నాడు వాట్సన్ కొంప మునిగిపోయినట్టు.

"లేక ఎవరన్నా ఆమెను హత్యచేశారా? అన్నాడు హోమ్స్ వాట్సన్ వంక చూస్తూ

"అదన్నా కావొచ్చు సంగతి తేల్చరా" అని తొందరం చేశాడు వాట్సన్

మాజన్ పలకలేదు. తను వొదుల్తున్న సిగరెట్టు పొగ 'రింగ్స్'ను చూస్తూ ఆలోచనలో పడ్డాడు

"చెప్పరా" అన్నారిద్దరూ

"నిన్న రాత్రి..." అని మళ్లీ ఆగాడు మాజన్.



"బజారుకి"

—చిత్రకారుడు: వై. అప్పారావు.

"ఏమిట్రా 'నిన్న రాత్రి' అని ఆగుతావేం? ఏం జరిగిందో చెప్పక నిన్న రాత్రి ఎవరితోనన్నా లేచిపోయిందా యేమిటి?" అన్నాడు వాట్సన్

"ఆ అమ్మాయి అటువంటిపని చేస్తుందని నేను అనుకోను ఆమె పెళ్ళికి ప్రయత్నాలు జరుగుతున్నై" అన్నాడు పెర్రీ.

"ఐనప్పుడేం జరిగింది?"—

"నిన్న రాత్రి ఆమె సినిమానుంచి ఇంటికి చేరుకున్నది ఇంటికి రాగానే ఆమె మామూలుగా చేసే పని అద్దంలో తన్ను చూసుకోటం లైటువేసి నిలువుటద్దంలో తనను చూసుకున్నది తన మెడలో వుండాల్సిన నెక్లెస్ కనిపించలేదు!"

"ఆశ్చర్యంగా వుందే!" అన్నాడు వాట్సన్

"అమితాశ్చర్యంగావుంది ఆమె మెళ్ళో వున్న నెక్లెస్ పోయినప్పుడు ఆమెకు వెంటనే తెలియక, ఇంటికొచ్చి అద్దంలో చూసుకున్నప్పుడు తెలియడమేమిటి?" అన్నాడు హోమ్స్ తన ఇంగిత జ్ఞానాన్ని ఉపయోగించి.

★ నేరపరిశోధన ★

"చిత్రంగావుంది. ఆమె వెతుక్కుందా?" అన్నాడు వాట్సన్.

"తీవ్రంగా ఇల్లంతా వెతికిందట."

"చాలా బావుంది కథ చెప్పినట్టు ఎక్కడో సూది పారేసుకుని దీపం ఉన్నచోట వెతికొట్టు. ఎవడో. ఇంట్లో వెతికితే ఏం ప్రయోజనం?" అన్నాడు హోమ్స్.

"అదే. మనకు తెలిసినట్టు, ఆమెకు ఎట్లా తెలుస్తుంది? ఈ విషయం పరిశోధించాల్సిన విషయమే!" అన్నాడు మాజన్. ముగ్గురూ మూడు నిమిషాలపాటు మౌనం వహించారు.

"ఆమెను కలుసుకున్నావా?" అన్నాడు వాట్సన్.

ఫ్రీ మాజన్ తల అడ్డుగా త్రిప్పాడు–

"కలుసుకోలేదు పొద్దున్నే మా పిసర్ ఈ సంగతి చెప్పింది. సుశీలా దేవిని కలుసుకుందా మనుకున్నాను. కాని వీల్లేదు."

"ఏం?"

"అదో కథ. చదువుకుంటున్న రోజుల్లో ఆమెను నేను ప్రేమించానని ఎవరో ఆమెతో చెప్పాట్ట. నామీద కోరాలూ మిరియాలూ నూరి ప్రిన్సిపాల్‌తో రిపోర్టు చేస్తానని హెచ్చరించిం నేను ప్రేమించినట్టు ఎవడు చెప్పాడో చెప్పమన్నాను. చెప్పలేదు, పైగా కళ్ళెర్ర జేసింది" మాజన్ సిగరెట్ పొగ వదులూ "ఇంతకూ నా జీవితంలో నేనామెను కనీసం రెండు నిమిషాల పాలన్నా ప్రేమించలేదు.. ఐతే ఆనాటి నుంచీ ఆమె నేను కనిపించగానే ఎర్రగా చూసుంది. లేనిపోని అభాండం నానెత్తిన రుద్దినందుకు నేను అట్లాగే చూస్తాను ఈ కారణం చేత ఆమె దగ్గిరికి పోవడం అసంభవం!"

"నేను వెళ్తాను" అని లేచాడు హోమ్స్.

"నేనూ వస్తా" అని లేచాడు వాట్సన్.

"నువ్వొద్దురా భాయ్......ఇక్కడే కూచో ఇద్దరు వెళ్ళకూడదు...ఆడ పిల్లలతో వ్యవహారం!" హోమ్స్ చరచరా బయటకు పోయాడు!

ఎంతో అందంగా కనపడాల్సిన సుశీలా దేవి ఆరోజు చాలా నిరాడంబరంగా వున్నది. కుర్చీలో కూచుని ఏదో తీక్షణంగా ఆలోచించుకుంటున్న సమయంలో సిగరెట్టు పారేసి, హఠాత్తుగా ప్రవేశించాడు షెర్లాక్ హోమ్స్! అతనిరాకను సుశీలాదేవి గమనించలేదు. అతను చుట్టూ చూశాడు. ఇల్లంతా నిశ్శబ్దంగావున్నది' సుశీలాదేవి మొహం నీరసంగా వున్నట్టుంది. ఐనా, ఆమె మొహంలో సహజంగా వున్న సౌందర్యం మాత్రం హోమ్స్‌కు కనిపించనే కనిపించింది. ఒక్క క్షణం వొళ్లు మరచి, ఆమె మొహంలోకిచూచి, చటుక్కున తనపని గుర్తొచ్చి సర్దుకుని, "గుడ్ మార్నింగ్ మిస్ సుశీలా!" అన్నాడు హోమ్స్.

"గుడ్‌మార్నింగ్" అని తిరిగిచూసింది.

"ఏమిటి విశేషం?" అన్నది.

తనను చూడగానే ఆమె మొహంలో కొత్తకళ కనిపిస్తుందనుకున్న హోమ్స్ అప్రశ్నతో కళ కనిపించక నిరుత్సాహ పడ్డాడు.

"ఏంలేదు–నిన్న రాత్రి మీ నెక్లెస్ పోయిందని విన్నాను."

"సానుభూతి తెల్పటానికి వచ్చారా?"

"కాదండి." హోమ్స్ ఆగిపోయాడు. ఏం ప్రారంభించాలో తెలియలేదు

"చెప్పండి. ఆ మాకీ ఏమన్నా తెలిసిందా? అన్నది సుశీల ఆత్రంగా

"కాదు-అదాకే తియ్యాలని వచ్చాను"

సుశీలా దేవికి ఏమిటో అర్థం కాలేదు. అగమ్యంగా క్షణకాలం పాటు చూసి, "కూచోండి" అన్నది. హోమ్స్‌కు ఎక్కడ లేని ధైర్యం వచ్చేసింది. సోఫాలో పోజ్ పెట్టి కూచున్నాడు - ఆమె యింకా అగమ్యంగానే చూస్తున్నది.

"విషయం చెబుతాను వినండి ఈ మధ్య నేను ఒక 'డిటెక్టివ్' ఉద్యోగాన్ని లేవదీశాను అంటే ఏం లేదు- తెలివితేటలున్న వాళ్లు డిటెక్టివ్ పుస్తకాలు చదివి అర్థం చేసుకుని- విపరీతమైన పరిశోధనలు చేస్తూ ఫలం ఆశించకుండా ప్రజలకు ఇంతో అంతో సహాయం చేస్తూవుండటం- అంటే మా కెవ్వరూ జీతాలివ్వరు. ఎవరూ ఏమీ ఇవ్వక్కరలేదు ఇదీ ఒకవిధంగా ప్రజాసేవే అనుకోండి ప్రభుత్వానికి ఉపలబ్ధిగా తోడ్పడుతాము. నేరాలు జరిగినప్పుడు మేమూ శోధిస్తాము. ఇందులో కేవలం ప్రజోపకారమే తప్ప ..."

"సరేలెండి" అన్నది సుశీల.

"అంచేత మీ నెక్లెస్ పోయిందన్న వార్త విన్నాక - దాని విషయం ఏమన్నా ఆరాతీసి మీకు మేలు చేకూర్చగలమేమో అనే సదుద్దేశంతో—"

"ఇదివరకు ఏమన్నా కేసులు పట్టుకున్నారా?"

"చాలా పట్టుకున్నామండి అసలు ఎవరన్నా సరే, సగగెస్తుకుని మాదగ్గిరికి వస్తారు. వీలయినంతవరకూ మేము కృషి చేస్తాము పెద్దపెద మర్డర్ కేసులు శోధించక పోయినా దొంగతనాలు మొదలయినవి చాలామట్టుకు కనుక్కున్నాము"

"మీరొచ్చినందుకు చాలా థాంక్సు ఐతే నన్నిప్పుడేం చెయ్యమంటారు?" అన్నది సుశీలాదేవి.

"మీరు చెయ్యవలసిందేమీ లేదు విసుక్కోకుండా నా ప్రశ్నలకు మీరు కరెక్టుగా సమాధానాలు యిస్తే చాలు"

"సరే, అడగండి"

హోమ్స్ కుర్చీలో సర్దుకుని కూచున్నాడు. ఇల్లంతా పరికించాడు గొంతు సర్దుకున్నాడు—

"నిన్న మీరు సినిమాకు వెళ్లారు కదూ?" అన్నాడు.

"అవును. మొదటి ఆటకు వెళ్లాను"

"వెళ్లినప్పుడు నెక్లేస్ తగిలించుకున్నారా?"

"అవును"

"అంటే వెళ్లబోయేముందు సరిగ్గా తగిలించుకున్నారా-అంతకు పూర్వం నుంచే మీ మెడలో..."

"లేదు ఆవేళకే తగిలించుకున్నాను"

"మీరు సినిమాకు ఒంటరిగానే వెళ్లారా?"

"అవును"

హోమ్స్ క్షణకాలం ఆలోచించాడు.

"మీరు నెక్లేస్ పెట్టుకుంటున్నప్పుడు ఎవరన్నా చూశారా?" అనడిగాడు.

"అంటే?"

"అంటే-మిమ్మల్ని ఎవరన్నా గమనించారా అని"

"నేను సినిమాకు వెళ్ళాను వెళుతున్నప్పుడు ఇంట్లో మా అమ్మకు చెప్పాను చెప్పి గుమ్మంలోకొచ్చి బయల్దేరబోతూవుంటే నెక్లెస్ గుర్తొచ్చి గదిలోకి వెళ్ళాను"

"అప్పుడు గదిలో ఎవరన్నా ఉన్నారా?" అన్నాడు హోమ్స్ తప్పీ మని.

"ఎవరూ లేరు"

"సరే. పూర్తిగా ఏం జరిగిందో చెప్పండి!"

"నేను గదిలోకి వెళ్ళి కేస్‌లోంచి నెక్లేస్ తీసి మెడలో తగిలించుకుని బయటకు వెళ్ళాను అంతకు పూర్వమే మా నౌకరు రిక్షా తెచ్చి బయటవుంచాడు ఎక్కాను నేను వెళ్ళేసరికి ఆట మొదలయింది. ఆదరా బాదరాగా టికెట్టుకొని, లోపలకు జొరబడ్డాను చీకటిగానే వుంది. ఏదో సీటులో కూచున్నాను మెడలో చూసుకున్నాను నెక్లెస్ వుంది. ఇంటర్వల్‌లో కూడా నెక్లేస్ వున్నది. ఆతర్వాత మళ్లీ నేను దాన్ని గురించి పట్టించుకోలేదు. రిక్షాలో కూచుని ఇంటికొచ్చాను. గదిలో లైటు వేసి అద్దంలో చూసుకున్నాను. అంతే— నెక్లెస్ మాయమయి పోవటం గమనించాను. మా అన్నయ్యతో చెప్పాను. వాడు పోలీసుకు వెంటనే రిపోర్టు యిచ్చాడు. నౌకర్లను థియేటరుకు వెళ్లమన్నాను. వాళ్లికు ఏమీ తెలీక ఇంటికొచ్చారు"

"చూడండి - ఆదరా బాదరాగా మీరు టికెట్టు కొంటున్నప్పుడు బుకింగ్ దగ్గర ఇంకెవరన్నా ఉన్నారా?"

"గమనించలేదు కాని ఎవరో ఉన్నట్టున్నారు"

"మీరు లోపలకు వెళ్ళి కూచున్నాక ఎవరన్నా వచ్చారా?"

"లేదు"

"మీ చుట్టుపక్కల మనుషులెవరన్నా కూచుని వున్నారా?"

ఆమె చెప్పలేదు.

"చెప్పండి - ఫరవాలేదు"

"ఇతరు లెవరూ లేరు" అన్నది.

"అంటే మీవాళ్లే వున్నారన్నమాట!"

"అవును."

★ నేరపరిశోధన ★

"అంటే ఎవరో - ఎంతమందో వివరంగా చెప్పండి!"

"ఒక్కరే"

"మొగా - ఆడా?"

సుశీల సంశయించి, ఒక్క నిముషం ఆగి - "మీకు నిజం చెప్పాలని చెబుతున్నాను. మా అన్నయ్య స్నేహితుడు అక్కడ వెయిట్ చేస్తున్నాడు!"

హోమ్స్ కళ్లు రెండూ తేలిపోయినై. మాట సంభించింది గుండె దడ దడ కొట్టుకున్నది. రెండు మూడు క్షణాలకు తెప్పరిల్లాడు!

హోమ్స్‌కు తను వచ్చినపని గుర్తొచ్చింది. సర్దుకున్నాడు -

"అతడు మంచివాడేనా?" అన్నాడు.

"చాలా మంచివాడు" అన్నది.

'అదృష్టవంతుడు' అనుకున్నాడు హోమ్స్ మనసులో.

"మీ నెక్లెస్ గురించి అతను ఏమన్నా మాట్లాడాడా?"

"ఏం లేదు."

"క్షమించండి - అతను... ఆట జరుగుతున్నపుడు..... మీ మెడమీద చెయ్యి వెయ్యటం...?"

సుశీల చురచుర చూసింది. ఆ కళ్లల్లో వేశక్తి వుంటే హోమ్స్ భగ్గునమండి పూరుకు వేవాడు!

"అనవసరం" అన్నది కటువుగా.

"మీరు ఏమీ అనుకోకుండా చెప్పండి!"

మళ్లీ మొహం చిట్లించి చూసింది - "ఐతే?" అన్నది.

హోమ్స్ గభాలున లేచాడు. చప్పట్లు చరుస్తూ అరిచాడు -

"సందేహం లేదు. ఆ నెక్లెస్ అతడే కొట్టేశాడు!"

"నాన్సెన్స్" అన్నది సుశీల లేస్తూ.

"అవును" అన్నాడు రెట్టిస్తూ హోమ్స్.

ఇదా మీ తీర్పు! ... గెటవుట్ - ఫస్టు గెటవుట్ ..." అన్నది కోపంగా.

హోమ్స్‌కు మాటరావటం లేదు - లేచాడు!

"వెళ్లండి మిస్టర్... మీకూ మీ డిటెక్టివ్ సంస్థకూ నమస్కారం గెటవే!" అని అరిచింది.

ఒక్క అంగలో బయటపడిన హోమ్స్‌కు, ఇంటికొచ్చి వాట్సన్ మాజన్‌లముందు పడే వరకూ వంటి మీద స్పృహ రాలేదు!

* * *

ఆ సాయంత్రం సుమారు ఆరుగంటల ప్రాంతాన ముగ్గురు పరిశోధకులూ వాట్సన్ గదిలో కూచున్నారు. ఎవరినోటా మాట లేదు అంతా అగమ్యంగా కనిపిస్తున్నది హోమ్స్ చాలా చిరాగ్గావున్నాడు అతను సుశీలాదేవి మీద చాలా కోపంగావున్నాడు. ఆమె తనను 'ఇన్‌సల్టు' చేసింది. 'గెటవుట్' అన్నది తను ఎంత నీచంగా కనిపించాడు ఆమెకు! హోమ్స్ సుశీలాదేవిపై మండిపడ్డాడు!

మధ్యాహ్నం హోమ్స్ చేసిన పరిశోధన ఒకటున్నది ఏమిటంటే సుశీల అన్నయ్య స్నేహితుడు ఎవడో, వాడి సంగతేమిటో కనుక్కున్నాడు. అతని పేరు రాజారావు మనిషి అనాకారి కాడు; అందగాడూ కాడు రాజారావు సంగతి తనకు తెలుసును కాని — వాడు సుశీల స్నేహితుడని తెలియదు. వాడికి తెలివితేటలు కూడా విపరీతంగా లేవు. అటువంటి వ్యక్తితో సుశీల సినిమాకెందుకు వెళ్లిందో ఎవరికీ అర్థంకాలేదు! ఇంకా ఆరాలు తియ్యగా తేలిన విషయం మరొకటివుంది. రాజారావు ఆమె చెప్పినట్టు 'చాలా మంచివాడు—' ఏమీ కాడు! పైగా చెడు లక్షణాలూ వున్నయ్. రహస్యంగా రాత్రులు గడపటం, తప్పించడం కూడా చేసినట్టు తెలుస్తున్నది. తండ్రికి చెప్పకుండా ఓసారి యింట్లోనుంచి ఆరువందల రూపాయలు తస్కరించి ఎక్కడికో పారిపోవటం, తనయింట్లో వుంటున్న ఒక చుట్టంగారి పర్సు దొంగిలించటం - ఇత్యాదికార్యాలు ఋజువైనయి అటువంటి రాజారావు సుశీల నెక్లెస్‌ను దొంగిలించకుండా వుండడు! పైగా నాలుగురోజుల క్రిందట అతను తన స్నేహితునితో సుశీల 'నెక్లెస్' గురించి ముచ్చటించినట్టు వాట్సన్ చెబుతున్నాడు!

చూడగా సుశీల స్నేహితుడు దొంగకాడని దబాయిస్తున్నది. అమాయకురాలు! ఈ వెధవనుంచే తను ఆమెచేత చీవాట్లు తిన్నాడు-'గెటవుట్' అనిపించుకున్నాడు. ఆ మాట గుర్తొస్తున్న కొద్దీ హోమ్స్ మండిపోతున్నాడు! రాజారావుగాడిని ఎట్లాగన్నా జైగులో వేయించాలి! ఛటాలున లేచాడు హోమ్స్!

"నేను పోలీస్ స్టేషనుకు వెళ్తాను" అని చరచరా బయటకు పోయాడు

* * *

అన్నీ విని, ఇన్‌స్పెక్టరు "థాంక్స్" అన్నాడు హోమ్స్‌తో.

"ఏమీ సందేహం లేదు. రాజారావు ప్రవర్తన అటువంటిది!" అని మళ్ళీ రెట్టించాడు హోమ్స్.

"ఔను - చెప్పారుగా" ఇన్‌స్పెక్టర్ 'ఉఫ్' మని పొగ వొదిలి, "నిన్న రాత్రి నుంచీ కనిపెడుతూనే వున్నాము. సుశీలాదేవిని నేనుకూడా అతని విషయం ప్రశ్నించాను ఆమె ఏమాత్రం, అతని ప్రవర్తనగురించి చెడుగా చెప్పలేదు. నా అనుమానం నాకూ వుంది ఐనా, మిగిలిన విషయాలన్నీ కూడా పరిశోధిస్తున్నాము. సరే! నిజంగా మీరు చేసిన సహాయం మరవలేము రాజారావును కలుసుకుని, వీలయితే అరెస్టు చేస్తాను" అని లేచాడు. హోమ్స్ ముఖం పువ్వల్లే వికసించింది. వెనకాలే బయల్దేరాడు!

ఇద్దరూ బయటకొచ్చారు. ఎదురుగా హెడ్ కానిస్టేబుల్, ఒక రిక్షావాడిని లాక్కొస్తూ వుండటం గమనించి, ఆగాడు. కానిస్టేబుల్ సాల్యూట్ చేసి—"వీడేసార్ నెక్లెస్ దొంగ!" అన్నాడు.

"నాన్సెన్స్—వాడిని వదిలేయ్!" అని ముందుకు అడుగువెయ్యబోయాడు ఇన్‌స్పెక్టరు.

"అవును సార్. వీడిల్లు సోదా చేశాం. నెక్లెస్ దొరికింది! ఇదిగో!" తళతళ మెరుస్తున్న నెక్లెస్‌ను చూపించాడు హోమ్స్‌కు కాళ్ళు స్వాధీనం తప్పినై నేలమీద కూలబడాల్సినంతపని జరిగింది! వొంట్లో వేడిగా ఆవిరిలాగా ఏదో ప్రవహించింది నెక్లెస్ కేసి కళ్ళప్పగించి వుండిపోయాడు!

"లోపలకు తీసుకురా" అన్నాడు ఇన్‌స్పెక్టరు. అందరూ లోపలకు ప్రవేశించారు

"నిన్న రాత్రి నువ్వే కట్టావా యేమి రిక్షా ఆమెకు?" అన్నాడు ఇన్‌స్పెక్టరు.

"లేదండి!"

"మరి ?"

"ఆరిక్షా వెనకాలే, వారిక్షా తొక్కుతూ వెళ్ళానండి"

"వస్తున్నప్పుడా - వెళ్తున్నప్పుడా?"

"వస్తున్నప్పుడేనండి!"

"నెక్లెస్ దొంగతనం చేశావా?"

"...చేశాను సార్.!"

"లాకప్‌లో పెట్టు వీడిని."

హెడ్ కానిస్టేబుల్ వాడిని తీసుకుపోయాడు ... టేబిల్ మీద మెరుస్తున్న నెక్లెస్ వేపు చూస్తూ కూచున్నాడు హోమ్స్.

రెండు నిమిషాలపాటు ఇన్‌స్పెక్టరు హోమ్స్ మొహంలోకి చూసి - "బ్రదర్!" అని సంబోధించాడు.

"నేనా ?"

"ఆఁ...ఏమిటి సంగతి—రాజారావుకూ నీకూ విరోధమా ?"

"లేదు సార్!"

"మరి, అతనే దొంగని - నెక్లెస్ చూశావని - కనుక్కున్నానన్నావ్—"

హోమ్స్ మాట్లాడలేదు.

"మిస్టర్ - జాగ్రత్త. ఒకరిమీద నేరం ఆరోపించటం ఎంత నేరమో నీకు తెలుసా? ...చాలా చిక్కుల్లో పడతావ్ ఇదంతా తమాషా కాదు - ఆటకాదు - పిచ్చి పిచ్చి వేషాలు వెయ్యకు...ఫస్టు టయిమ్‌అనీ, వదిలి పెడుతున్నాను మీకూ మీకు విరోధాలుంటే-ఇట్లా నేరం రుద్దాలని చూస్తావా?. వెళ్లు!..."

* * *

బాగా చీకటి పడింది ఏడుగంటలయి వుంటుంది. 'షెర్లాక్ హోమ్స్' అని పేరు పెట్టుకున్న 'శాస్త్రి' అనే ఇరవై ఐదేళ్ల కుర్రాడు తన యింటి గుమ్మంలో ప్రవేశించాడు తలంతా రేగిపోయింది. కళ్లు ఎరుపెక్కినై శరీరంలో ఏ నరమూ స్వాధీనంలో లేదు......

సుశీలాదేవి గద్దింపూ — ఇన్‌స్పెక్టర్ వార్నింగూ అతని తలలో ప్రవేశించి దొలుస్తున్నయ్...

గది తలుపు తోసి లోపలకు ప్రవేశించి, లైటు వేశాడు. టేబిలు మీద ఏదో వుత్తరం కనిపించింది. ఆత్రంగా తీసిచూశాడు

"డియర్ శాస్త్రి,

అంతా గందరగోళమైపోయింది. ఒకదాని కొకటి జరిగింది. సుశీలాదేవిని నువ్వు ఇంటర్వ్యూ చెయ్యటం, ఆమె అన్నయ్య స్నేహితుడే నేరస్తుడని ఆమెతో అనటం - ఈ విషయాలన్నీ - ఆమె రాజారావుతో చెప్పిందట! రాజారావు తోకత్రొక్కిన త్రాచుపాములాగ మా యిద్దరి దగ్గరికీ వచ్చి 'దీర్ఘమయిన వార్నింగ్' ఇచ్చాడు. నీకోసం వెయ్యికళ్లతో నిరీక్షిస్తున్నాడు! అతను ప్రయోగించిన పదాల్లో మచ్చుకు చెబుతాము విను— "సున్నంలోకి బొమికె మిగలకుండా వళ్లు నలగగొట్టిస్తాను, నా సంగతి తెలీదేమో!" అన్నాడు. మా ప్రాణాలు పైనే పోయినయ్. మన ఉద్యమం కొంపముంచింది. 'డిటెక్టివ్' అంటే మాటలు కాదు! వాళ్ల పేర్లు పెట్టుకుని వాళ్ల పరువులు పూర్తిగా తీసేస్తున్నాము. అవును- పులిని చూసి నక్క వాత వేసుకుంటే ఏమవుతుంది? (ఈ మాటలుకూడా రాజారావే అన్నాడు) ఆ పేరూవద్దు - ఆ వ్యవహారమూ వద్దు. ఈ సంగతి పొక్కిందంటే వూళ్ళో నలుగురూ నోట్లో ఎంతయినా గడ్డి పెట్టక మానరు. మన పేరెంట్స్‌కు గూడా తెలిసినట్టుంది. అదంతా ఎందుకు? మేము మట్టుకు ఈ ఉద్యమానికి స్వస్తిచెబుతున్నాము.

నీ శ్రేయోభిలాషులు

గోపాలరావు, వెంకటేశ్వర్లు"

★



మూన్నాళ్ళ ముచ్చట

"ఫస్టు తారీఖు వచ్చింది."

"ఆ అదిగో కాలెండరు."

"అది కాదండీ ... మరి...తప్పకుండా తెస్తారుకదూ" అంది రాధ తమలపాకులు అందిస్తూ.

"ఓ యస్, తప్పకుండానూ, దేవిగారు సెలవివ్వటం నేను తేకపోవడమూనా? లేకపోతే...అమ్మో ఇంకేమేనా వుందా?" అన్నాడు చలపతి.

"చాలెద్దురూ వేళాకోళాలూ మీరూనూ" అంటూ కోటు అందించింది రాధ.

"మర్చిపోకండేం!" రాధ హెచ్చరించింది చలపతి రికార్డులు సైకిలు కారియరుకు కట్టుకుంటూవుంటే.

"చిత్తం" అంటూ నవ్వితే సొట్టపడే రాధ బుగ్గపైన చిటిక వేసి ఆఫీసుకి వెళ్లిపోయాడు చలపతి.

రాధకి ఆ రోజు ఏ పని చేయటానికీ తోచలేదు. మనస్సంతా చలపతిమీదవుంది, ఎప్పుడు సాయంత్రమవుతుందా? ఎప్పుడు ఆయన వస్తారా అని. ఆ వేళ వుదయమే ఇద్దరూ ఇంటి బడ్జెటు తయారుచేసేరు. అన్నీ లెక్కచూడగా మిగిలింది సరీగ్గా తను కొనమన్నదానికి సరిపోయింది. తప్పకుండా అందులోనే మంచిరకం వస్తుంది అనుకుంది రాధ.

ఎల్లాగయితేనేం సాయంత్రం అయిందయింది. "అమ్మయ్య వచ్చారా? తప్పకుండా తెచ్చారన్నమాటే, ఏం రంగు? ఎంతిలో కుదిరింది?" అంటూ ప్రశ్న పరంపరలు కురిపిస్తూ చిరునవ్వు మొహంతో చలపతికి ఎదురువెళ్ళింది రాధ. ఆ క్షణంలోనే ఆమె బుగ్గలమీది సొట్టలూ, చలపతి మనస్సులోని హుషారూ ఒక్కసారిగా మాయమయ్యేయి.

"ఏం తేలేదూ" అంటూ చలపతి వట్టి చేతులు చూచి చిన్నబుచ్చుకుంది రాధ.

చలపతి లేని నవ్వు తెచ్చిపెట్టుకుని "ఇదిగో, చూడు రాధా, ఇవాళే నారాయణ అప్పు అడిగేడు అర్జంటుగా పాతిక రూపాయలివ్వాల్సి వచ్చింది" అంటూ నేరస్థుడి పోజులో ఉపక్రమించేడు.

"పోనెండి మీరెప్పుడూ యింతే, ఎంత కాలంనించో ముచ్చటపడ్డాను పువ్వులచీర కొనుక్కుందామని. ఈ మొహానికి ఆ అదృష్టంకూడానూ" అంటూ కన్నీళ్లు తెరవాయిగా వంటింట్లోకి వెళ్ళిపోయింది రాధ.

"నీకు ఎంతచెప్పినా అర్థమవదు. ఆ పాతిక వాడికివ్వకపోతే వాడి ఉద్యోగం ఆఖరు. ఎంతో ప్రాణంమీదికి వస్తే తప్ప వాడసలు అడగనే అడగడు. వచ్చేనెలలో తప్పకుండా కొనిపెట్తాను కదూ" అంటూ చిరునవ్వుతో రాధ చెయ్యి పట్టుకున్నాడు చలపతి.

"అబ్బ వదలండి, సంతోషించారు తమ ప్రతాపానికి. క్రితంనెల తెస్తానన్నారు. అది కాస్తా కోటుకి అయిపోయింది. ఈ సారి ఆపద్ధర్మం. వచ్చేనెల యింకోటి వస్తుంది. ఇష్టంలేకపోతే తేనని చెప్పకూడదూ? ఎందు

నిట్టల శ్రీరామమూర్తి

కీ పూరించడాలు" అంటూ చెయ్యి విదుల్చుకుంది రాధ.

"అదిగో అప్పుడే వచ్చేసేయి బుల్లి కోపాలు. వచ్చేనెల తప్పకుండా తెస్తానన్నాను కదూ" అంటూ రాధకి నవ్వు తెప్పించడానికి ప్రయత్నించేడు చలపతి.

ప్రక్కింటి రేడియోలోంచి వినిపిస్తోంది "కోపమేల రాధా..."

"అలమారులోవుంది కాఫీ ఫ్లాస్కు" అని విసుగ్గా పెరట్లోకి వెళ్ళిపోయింది రాధ.

చలపతికి చిరాకువేసింది. "తను ఎంత చెప్పినా అర్థం చేసుకోలేదే! ఈ ఆడవాళ్లింతా ఇంతే. తమకి తోచిందకాని ఇవతల వాళ్ళ సంగతీ సందర్భమూ గ్రహించరు" అంటూ విసుక్కున్నాడు ఇంతలో "ఆడువారి మాటలకీ అర్థాలే వేరులే" అని పాడుకుంటూ వీధిలోంచి గెంతుకుంటూ వచ్చేడు గోపీ "ఛీ వెధవా అవతలికి పో" అని చలపతి కేకపెట్టేసరికి వాడు హడలిపోయి బిక్కమొహం పెట్టి "అమ్మా నేనేం చేసేనే" అంటూ తల్లి దగ్గరికి పారిపోయేడు.

రాధకి ఎంతో ఉడుకుమోతనం వచ్చింది. అడక్క అడక్క ఎన్నాళ్ళకో అడిగింది ఓచీర కొనిపెట్టమని. "ఏదో వంక పెట్టి ఇల్లాగే కాలయాపన చేస్తారు. ఈ మగాళ్లు అంతా ఇంతే. ఏదో అడిగింది కదా తెద్దామని అన్న సరదాలేదు. మళ్ళీ ఇంట్లో చాకిరికీ, అన్నిటికి తను కావాలి. ఈ మగాళ్లంతా వట్టి స్వార్థపరులు" అనుకుంది రాధ.

ఆ వేళ రాత్రి ఇద్దరూ మాట్లాడుకోలేదు. కారు హారన్‌లా బుంగ మొహం పెట్టింది రాధ. చిల్లుపడిన రబ్బరు బంతిని నొక్కినట్లుగా ముడుచుకుపోయింది చలపతి మొహం. మౌనంగానే అన్నం వడ్డించింది రాధ. చలపతి కిక్కురు మనకుండా మారు అడక్కుండా తినేసి వెళ్లిపోయాడు.

......మర్నాడు......

పొద్దున్నే రాధ లేచింది. "చిట్టీ నాన్నగారికి యిచ్చిరా" అని కూతురు ద్వారా పంపింది కాఫీ. ఉదయానికి వాతావరణం కాస్త చల్లబడుతుందేమో అని అనుకున్న చలపతి చిట్టి చేతిలో కాఫీగ్లాసు చూసి తనూ బిగిసేడు. ఆ వుదయం పదిగంటలదాకా ఆఫీసు కాయితాలు తెగరాసేస్తున్నాడు చలపతి మధ్యమధ్యని చెంబులూ, తప్పేలాలూ బ్రహ్మాండమైన చప్పుళ్లతో క్రిందపడుతూండడమూ, "పదేళ్లు దాటుతున్నాయి ఇవతల చెంబు అవతల పెట్టలేవు" అని చిట్టినీ, "ఎనిమిదేళ్లు వచ్చినా ఇంకా ఓనమాలేనా రావు" అని గోపీ గాడినీ రాధ కసరడమూ, వాళ్లు 'నాన్నా నాన్నా' అంటూ వీధి గదికేసి దృష్టి సారించి ఏడవటమూ, చలపతి ఆఫీసుపనికి అంతరాయం కలిగించేయి. ఈ ప్రమాదకర పరిస్థితుల్లో తనేమేనా అంటే శ్రుతి మించి రాగాన్ని పడుతుంది వ్యవహారం అని చలపతి తనలో తనే సమాధానపడి మళ్లీ వ్రాతపనిలో మునిగిపోయాడు.

పదీ కాగానే చిట్టి సీరియసుగా మొహం పెట్టి "అమ్మ వడ్డించింది నాన్నా" అంది. కిమ్మనకుండా రెండు మెతుకులు నోట్లో వేసుకుని భోజనం అయిందనిపించాడు చలపతి పప్పులో వుప్పు యెక్కువైనా, కూర అంతా కారంగుంటే అయినా కిక్కురు మనకుండా తినేసి వక్కపలుకులు మాత్రం నోట్లో వేసుకుని ఆఫీసుకి చెక్కాపోయాడు.

"ఏం! తనకంత పట్టుదలేం? మళ్లా ఓసారి సామరస్యంతో మాట్లాడితే కొంప

మునిగిపోయిందా? ఎందుకో అంత గర్వం?" అనుకుంది రాధ.

"ఈ ఆడవాళ్ళతో వున్న చిక్కే యిది. వాళ్ళు ఏం అనుకుంటే అది నోట్లో మాట నోట్లోవుండగా అయిపోవాలంటారు. ఇంత స్వల్ప విషయానికి అంత రుసరుస లెందుకు? ఆమాత్రం సహకారం లేకపోతే సంసారం ఎల్లా నడుస్తుంది?" అనుకున్నాడు చలపతి.

ఆ రోజల్లా ఒకరితో ఒకరికి మాటలు లేవు. చలపతి కోపం అంతా ఆఫీసు ఫైల్సు మీదా, బంట్రోతు వెంకన్న మీదా చూపించాడు. రాధ కోపం అంతా గోపి గాడిమీదా, చిట్టిమీదా, పోపు డబ్బాల మీదా ప్రసరించింది. రెండోరోజు గడిచిపోతోంది. కాపరానికి రాధ వచ్చిందిలగాయతు అంతవరకూ ఇద్దరూ అలిగింగా ఎప్పుడూ వుండలేదు.

ఆరోజు సాయంత్రం చలపతి ఆఫీసు నుంచి రాగానే ధుమధుమలాడుతూ కోటు అదీ విప్పేసి, కాఫీయేనా తాగకుండా వీధి అరుగుమీద చిట్టినీ గోపినీ దగ్గరగా కూర్చోబెట్టుకుని, మొహం సీరియసుగా పెట్టుకుని కబుర్లు సాగించేడు.

రాధకి చలపతి మొహం చూసేసరికి నవ్వు వచ్చింది వచ్చే నవ్వుని అణచి పెట్టుకుని తండ్రీ పిలల ధోరణి చూస్తూ వీధి గుమ్మందగ్గర నిలబడింది "చిట్టీ కాఫీ పట్టుకెళ్ళి ఇయ్యవే" అంది మెల్లిగా. చిట్టి లేవబోతూంటే "ఒసే చిట్టీ లేవకు" అని గదమాయించేడు చలపతి. చిట్టి నిస్సహాయంగా తండ్రి వళ్ళో కూర్చుండిపోయింది. చలపతి మెడచుట్టూ చేతులు పెనవేసి వీపుమీద వేళ్ళాడుతూన్న గోపీ "అమ్మా నాన్నకి కాఫీ వొద్దుటే. మాకిచ్చెసెయ్ అక్కా నేనూ తాగుతాం" అన్నాడు. రాధ లోపలికి వెళ్ళిపోయింది.

"అదీ నిజమే, ఆయన సాయపడకపోతే ఆ స్నేహితుడు ఏమైపోయేవాడు? అతని భార్యాపిల్లలూ ఎంత బాధపడివుండేవారు! తమకే ఆ అవస్థ వచ్చినవాడు!" రాధకి తను పొరపాటు చేసినట్టు అనిపించింది. "నిజంగా తన భర్త ఎంతో వుదాత్తమైన పని చేసేరు. ఆ ప్రథమ కోపంలో తనకి వివేకం లేకపోయింది" ఒక్కసారి ఆయన పలకరిస్తే బాగుండును అనుకుంది రాధ. ఆ రాత్రి కూడా ఇద్దరూ ఎడమొహం పెడమొహంగానే వున్నారు.

చలపతికి రాధనిచూస్తే జాలి వేసింది. "అవును పాపం. చాలా కాలంనించి మురిపించేను చీరకొంటానని. ఎంతో ఆశపడింది. కాపరానికి వచ్చిన ఇన్నాళ్ళకి మొదటిసారిగా అడిగింది" నిద్రపోతూన్న రాధ సౌందర్యంచూసి దగ్గరగా తీసుకుందామనుకున్నాడు. "ఉహూ, ఆడదానికి అంత అహంభావమూ బెట్టుసరీ వున్నప్పుడు తనకి మాత్రం వుండదూ?" రాధ పలకరిస్తే బాగుండును అనుకున్నాడు చలపతి

...ఆ మర్నాడు....ఆదివారం. చలపతి వీధి గదిలో కుర్చీలో కూర్చుని న్యూస్ పేపరు చూస్తున్నాడు. రాధ గుమ్మం దగ్గర చాప వేసుకుని కూర్చుని వార పత్రిక చూస్తోంది ఇద్దరి చూపులూ చదువుతూన్నట్టున్నా పేజీలుమాత్రం కదలటంలేదు. మనస్సులు ఒకదానివైపు ఒకటి ప్రయాణం చేస్తున్నాయి చిట్టి గోపీ ఆడుకుంటున్నారు

"చిట్టక్కా నువ్వు అమ్మవి నేను నాన్ననిఆట్లాడుకుందామా?" అన్నాడుగోపీ చిట్టి తల వూపింది.

"ఏయ్ అన్నం పెట్టు" అన్నాడు గోపీ దర్జాగా బాసినపట్టు వేసుకుని కూర్చుని. చిట్టి. వుత్తుత్తి వడ్డనలు చేసింది. గోపి తినేస్తున్నాడు.

"కూర ఇంకొంచెం వెయ్యనా" అంది చిట్టి.

"అబ్బ కూరనిండా వుప్పే వంట ఏం బాగాలేదు" అని లేచిపోయాడుగోపీ విస్తరి వదిలి.

"పోనీలే" అంది చిట్టి జాలిగా.

"నువ్విలా వండితే నీకు చీరా అదీ ఏం కొని పెడను చూసుకో" అన్నాడు గోపీ

ఫక్కుమని నవ్వారు రాధా చలపతీ ఒక్కసారిగా. ఆ నవ్వుతో ఇద్దరూ ఒకరి మొహం ఒకరు చూసుకున్నారు. న్యూస్ పేపరూ వారపత్రికా తమ తమ యజమానుల చేతుల్లోంచి జారి క్రిందపడి ఒకదానొకటి పరామర్శించుకుంటున్నాయి మంచు కరిగినట్టు కరిగిపోయింది అంతటి ముభావమూ. ప్రక్కింటి రేడియోలోంచి వినిపిస్తోంది... వాతావరణ సూచన ... "వాతావరణం బాగానే వుంటుంది." ★

షర్జవా దేశాన్ని పాలించిన ప్రభువులలో షేక్ "బా అకాస్ బెన్ అకౌబ్" ప్రసిద్ధుడు. అరబ్బుల చరిత్రలో ఈ వంశీయులంతా పేరు మోసిన వారు.

షేక్ "బా అకాస్" వయసు 49 సంవత్సరాలు. గంభీరవిగ్రహం. ఆకృతికి నప్పేవిధముగా దాన్ని ఇనుమడింపజేసే పద్ధతిన, కాబిలెన్ తెగవిరుల ఫక్కీలో అలంకరించుకుంటాడు. ఆపాదమస్తకం ఉన్ని కౌబా వేసుకుంటాడు. నడుముకు వెడల్పయిన తోలుపట్టీ. శిరోవేష్టనానికి సన్నటి చక్కటి పట్టుతాడు చుట్టి, ముచ్చటగా ముడివేస్తాడు. భుజద్వయంమీదనుండి దిగే పటకాకు ఎడాపెడా జోడు పిస్తోళ్లు పొందికగా, వాటంగా, అమరి ఉంటాయి. ఎడమవైపు నడుమున కాబిల్ చురిక వేలాడుతూంటుంది. ఇవికాక, మంచి పదునైన బాకు ఒకటి, మెడనుండి వేలాడుతూ ఉంటుంది. చిన్నదీ చూడ ముచ్చటైనదీని. ఆ బాకుకు వెల్లటి పిడి.

బా అకాస్‌కు హమేషా ఒక నీగ్రో, వెంట ఉంటాడు. ఎక్కడికి వెళ్ళినా ఆ నీగ్రో, బా అకాస్ తాలూకు బారు తుపాకిని చేతబట్టి, ముందు నడుస్తూ దారితీస్తూ ఉంటాడు. పెద్ద వేటకుక్క ఒకటి వెంట వంటి ఉంటుంది.

బా అకాస్ మొత్తం పన్నెండు తెగలవారికి ఏలిక. తన నీడన ఉండే ఈ ప్రజలమీద పరాయివాళ్ళెవరయినా దండెత్తివచ్చి హాని చేసిపోతే, ఈ ఏలిక తొందరపడి రోషావేశంతో వాళ్ళమీద విరుచుకపడడు. బా అకాస్ పగ తీర్చుకునే పద్ధతే వేరు. అటువంటి సమయంలో అతడు ముందు తన నీగ్రోని పంపిస్తాడు. పగవారి రాజ్యంలోని ప్రధాన గ్రామానికి హుటాహుటిని వెళ్తాడు ఆ రాజప్రతినిధి. ఆ గ్రామం మధ్యన నిలబడి, బా అకాస్ బారు తుపాకిని సవాలుగా పైకెత్తి చూపిస్తాడు. చూపించి, సరాసరి తిరిగి వచ్చేస్తాడు. అంతే అక్కడితో బాఅకాస్ పగ తీరినట్టే అతను సంతృప్తి చెందుతాడు.

బా అకాస్ దైవభీతి గలవాడు. అతడి కొలువులో ఇద్దరు ముగ్గురు 'తోల్బాలు' ఉన్నారు. వారు ప్రజలకు ప్రతినిత్యము కొరాన చదివి వినిపిస్తూంటారు. మక్కా వెళ్ళే యాత్రికులు ఎవరయినా సరే ఎందరయినా సరే బా అకాస్ భవంతివైపు వస్తే తలా మూడేసి ఫ్రాంకుల ధర్మం లభిస్తుంది. అంతేకాదు షెట్టువాలో వాళ్ళుండదలచినవాళ్లు బా అకాస్ దివాణంలో వాళ్ళ భోజనాదికాలు బేఖర్చుగా ఖుషీగ్గా సాగిపోతాయి. అయితే ఎవడైనా దొంగవేషాలు వేసి, యాత్రికుడినని చెప్పుకుని తిష్టవేసి వెళ్ళాడని తెలిసిందా, బా అకాస్ సైరించడు. వాడి పని పట్టించవలసిందని తన మనుషుల్ని బనాయిస్తాడు. వాళ్ళు వెతికివెతికి తరిమి తరిమి ఆ బూటకపు భక్తుల్ని పట్టుకుంటారు. ఇంక మళ్ళీ, తమ ఏలిక హుకుంకోసం ఎదురుచూడ నక్కరలేదు. పట్టుబడ్డ దోషిని అప్పటికప్పుడే అక్కడికక్కడే బోర్లగిల పడుకోబెట్టి, అరికాళ్లమీద ఇరవై కొరడా దెబ్బలు వడ్డించి మరీ వదిలి పెడతారు.

బా అకాస్ ఒక్కొక్క రోజున మూడు వందల మందికి భోజనాలు పెడతాడు. ఎందరైనాసరే, ఆ విందులో అతడు మాత్రం పంక్తిన కూర్చోడు. అందరికీ వంటకాలు అన్నీ సరిగా అందుతున్నాయో లేదో చూసుకుంటూ, చిన్న బెత్తం ఒకటి చేతబట్టి చురుగ్గా పనులు పురమాయిస్తూ తిరుగుతూ ఉంటాడు. అతిథులు లేచాక, మిగిలిందేమైనా ఉంటే, కాస్తాకూస్తా ఆరగిస్తాడు. అదైనా ఆఖరున అన్నమాట.

బాఅకాస్ ప్రభువు. అతనికి పైన ప్రభుత్వం నెరపేవారెవరు లేరు. ఎవరైనా ఉన్నారనున్నా అతడు ఎవర్ని ఖాతరు





మూలం: అలెగ్జాండర్ డ్యూమా

చెయ్యడు. అతడు ఖాతరుచేసి, గౌరవించేది ఒక కౌన్‌స్టాంటినా గవర్నర్‌ను మాత్రమే ఎప్పుడేనా ఆ గవర్నరు ఎవర్నైయినా ఫర్జువాకు పంపిస్తే జాఅకాన్ వారికి సకలమర్యాదలూ చేస్తాడు. తన ఇంటనే కాదు, తన ఏలుబడిక్రిందఉన్న ప్రాంతంఅంతటా అలాజరిపిస్తాడు. ఆ వచ్చినమనిషి హోదానుబట్టి, అతడి అంతస్తునుబట్టి, అతగాడు తెచ్చుకున్న సిఫార్సు ఉత్తరాన్నిబట్టి, అతడికి జాఅకాన్ తన తుపాకినిగాని, కుక్కనిగాని, బాకునిగాని ఇస్తాడు. అవిరాజలాంఛనాలన్నమాట. శ్రీరామరక్షవంటివి. ఆ మూడిటిలో ఏఒకటి దగ్గరఉన్నాసరే, ఫరవాలేదు. ఆ వ్యక్తి జాఅకాన్ రాజ్యంలోని 12 పరగణాలలో ఎక్కడికివెళ్ళినా, ఏ మారుమూలకి వెళ్ళినాసరే అతడికి ఎక్కడా ఎటువంటి ప్రమాదంగాని, హానిగాని జరుగదు. భోజనాదికాలు కోలీ ఖర్చు లేకుండా సమకూరుతాయి. ఎవరైనాసరే ఆ లాంఛనాలు చూడగానే, జాఅకాన్ అతిథిగా అతణ్ణిగుర్తిస్తారు గౌరవిస్తారు. సరే, ఈ లాంఛనాలుగల వ్యక్తి, తిరగదలచి నన్నాళ్లు ఫర్జువా నలుమూలలా తిరుగుతాడు. వెళ్ళిపోయేటప్పుడు పవిగట్టుకు మళ్లీ జాఅకాన్‌కోసం వెళ్లనక్కరలేదు. తనెక్కడఉంటే అక్కడ, తనకితోచిన క్షణాన, ఎదురుపడే మొట్టమొదటి అరబ్బు చేతికి తనవద్దఉన్న రాజ లాంఛనాన్ని (కత్తిగాని తుపాకిగాని, కుక్కగాని) ఒప్పగించివేస్తేచాలు. తన మానాన పోవచ్చు. ఇక, ఆ ముద్రిక అందుకున్న ఆసామి, ఆసమయంలో వేటాడుతూఉంటే తక్షణం మానుకుంటాడు; పొలం దున్నుతూఉంటే, ఉన్న పళాన హలాన్నలా వదలిపెట్టేస్తాడు, తనఇంట ఆలుబిడ్డలతో చల్లగా కబుర్లాడుకుంటూఉంటే, అమాంతం లేచి పోతాడు; వెంటనే ఆ రాజ లాంఛనాన్ని పట్టుకుని హుటాహుటిని ఫర్జువావెళ్లి జాఅకాన్‌కు దానిని ఒప్పగించివేస్తాడు.

అందులో ముఖ్యంగా, జాఅకాన్ బాకును దేశం నలుమూలలా ఆ బాల గోపాలం ఎరుగుదురు. ఆ బాకునిబట్టి జాఅకాన్‌కు “బాజెనో” అని బిరుదు బహుళ ప్రచారంలోకివచ్చింది. నల్లటి పిడితో తళతళమెరిసే ఆ బాకు దుష్టశిక్షణకు శిక్షరక్షణకూ జాఅకాన్ వాడే ఆయుధం. ఒకవ్యక్తి దోషి అని తోచినప్పుడు, అది నిజమని తేలగానే, వెంటనే ధర్మం పేరిట శిక్ష అమలు జరుపడం అవసరమని తోస్తే, జాఅకాన్ ఆబాకుతోనే దోషుల తలలు నరికివేస్తాడు.

అసలు, జాఅకాన్ రాజ్యానికి వచ్చిన కొత్తల్లో, దేశమంతా దొంగల, దోపిడీమూకలతో నిండి ఉండేది. ఈ పీడ త్వరగా విరగడ చేసినవాడు అతడే. దానికి అతడొక ఉపాయం అవలంబించాడు.

ఒక చిన్న వర్తకుడి వేషం వేసుకుని వీధి వెంట పోతూ ఉండేవాడు. అలా పోతూ పోతూ ఒక బంగారు నాణాన్ని చల్లగా క్రింద జారవిడచేవాడు. అక్కడనించి మెల్లిగా అడుగులో అడుగువేస్తు నడుస్తునే ఓరకంట ఆ నాణెంవంక చూస్తు ఉండేవాడు.

నడివీధిన నాణెం కనబడితే, మడికట్టుకున్నట్టు దాన్ని చూసి తప్పుకుపోయేవారెంతమంది?...సరే దాన్ని ఎవడో చూసేవాడు, తీసేవాడు. ఆపైన జేబులో వేసేవాడయితే ఆనాడు వాడికి కీడు మూడిందే. వాడు అలా ఆ నాణాన్నితీసి గుటుగా జేబులో వేసుకున్నాడో, ఉత్తరక్షణాన, మారువేషంలోఉన్న జాఅకాన్ అంతికంటె గుటుగా, తన అనుచరుడికి కనుగిలిపేవాడు. మారువేషంలో అనుసరించి వచ్చే ఆ సైనికుడు, అమాంతం ముందుకు దూకి, పటుబడ్డ ఆ దొంగని అటెపట్టుకుని ఛ్రురున పీకె తెగవేసేవాడు. గుప శిక్షణ కార్యక్రమం ఇంత కఠినంగా ఇంత చురుకుగా అమలుజరిగిపోవ

★ ధర్మసూక్ష్మం ★

డంతో దొంగల కథ మహా ముసుగాదారికి వచ్చేసింది.

"పన్నెండేళ్ళపసివాడైనా సరే బంగారు నాణెం చేతబట్టి నిర్భయంగా ఎక్కడికి వెడితే అక్కడికి వెళ్ళవచ్చు. 12 పరగణాలలోను ఎక్కడ అయినా సరే, ఏ ఒక్కడైనా సరే వాడి జోలికిపో సాహసించడు." అని చెప్పుకునేవారు ఆనాడు అరబ్బీ ప్రజలంతా.

జౌఅకౌస్ ఏలుబడి క్రింద ఉన్న వారిలో ఒక తెగ నాయకుడు, తగవులు పరిష్కరించడంలో ప్రదర్శిస్తున్న బుద్ధి కుశలత గురించి, అతడి ధర్మపాలన గురించి ఎన్ని తెగని కథలు వినవచ్చాయి. న్యాయమూర్తులలో మహాపురుషుడుగా ప్రసిద్ధి కెక్కిన సాలమన్ రాజు అవతారమే ఈయన అని అంతా చెప్పుకొనసాగారు.

ఈ కథలు విన్న మీదట. వీటి నిజానిజాలు తెలుసుకోవాలని జౌఅకౌస్‌కు బుద్ధిపుట్టింది తన రాజ్యంలో మంచి చెడ్డలు ప్రజల కష్టసుఖాలూ స్వయంగా కని విని తెలుసుకొనే హరూనాల్ రషీద్ లాగే జౌఅకౌస్ చివరకు ఒక రోజున ఒక మామూలు అశ్వికుడి లా మారువేషం వేసుకొని బయలుదేరాడు.

రాజలాంఛనాలు కత్తికటారూ, కథా కమామీషు లేకుండా, నిరాడంబరుడై, ఒక మామూలు గుర్రాన్ని ఎక్కి హుటాహుటిని, పేరొందిన ఆకాదీ (న్యాయాధికారి) పరిపాలన క్రింద ఉన్న పట్టణం చేరుకొన్నాడు.

ఆరోజున సంత. ఊరంతా సందడిగా ఉంది. ఇరుగుపొరుగు ఊళ్లనించి వలుగురు, నానా తరహాలవారూ వచ్చేరోజు గాబటి ఆవేళ న్యాయస్థానం కూడా తెరిచి ఉంచారు.

ఆ ఊరి శివారు చేరీచేరగానే జౌఅకౌస్ సంకల్పసిద్ధికి కథ మొదలైంది సింహద్వారం దాటగానే ఒక కుంటివాడు చెయ్యి జాపాడు. సిసలైన ముసల్మాన్ కాబట్టి జౌఅకౌస్ వెంటనే జాలితలచి, తోచినది ధర్మం ఇచ్చాడు. అయినా, ఆ వికలాంగుడు దాతనివదలి పెట్టక కుంటు కుంటూ వెంటబడ్డాడు.

"నువ్వు అడిగినది ఇచ్చాను. ఇంకా వెంటవస్తావెందుకు?" అన్నాడు జౌఅకౌస్.

"తోటి మానవుడికి ధర్మం చెయ్యాలనే కాదు; ఓపినంత సహాయం చెయ్యాలని అల్లా ఆనతి" అన్నాడు కుంటివాడు.

"అయితే సరే ఏం చెయ్యమంటావు చెప్పు."

"నేను ఊళ్ళోకి వెళ్లాలి. ఇలా ఒక్కణ్ణీ లేసూ పడుతూపోతే ఏ గుర్రాలో ఒంటెలో మట్టేస్తాయి. అందుకని నన్ను సంతవరకూ మీ గుర్రంమీద తీసుకువెళ్లి దిగవిడవండి"

"సరే కానీ" అంటూ జౌఅకౌస్ ఆ కుంటివాణ్ణి గుర్రంమీద తనవెనక ఎక్కించుకున్నాడు.

మొత్తంమీద ఇద్దరూ సంత దగ్గరకి వచ్చారు.

"ఇదేనా నువ్వు చెప్పిన చోటు?" అన్నాడు జౌఅకౌస్.

"ఔను"

"అయితే దిగు"

"నువ్వేదిగు" అన్నాడు కుంటివాడు.

"నన్ను దింపడానికా సరేలే" అన్నాడు జౌఅకౌస్.

"అబ్బెబ్బే, ఈ గుర్రాన్ని నాకు ఇచ్చెయ్యడానికి"

జౌఅకౌస్ విస్తుపోయాడు. "అదేమిటది? నా గుర్రాన్ని నీకెందు కివ్వాలి?" అన్నాడు.

"ఎందుకేమిటి? ఈ గుర్రం నాది."

"ఓహోహో అలాగేం? అదేదో తేల్చుకుందాం ఆగు" అన్నాడు జౌఅకౌస్.

"నామాటవిని బాగా ఆలోచించుకో" అంటూ ఓ సలహా ఇచ్చాడు కుంటివాడు.

"ఇప్పటికి వింటూనే ఉన్నాగా. ఆలోచన తరవాత అఘోరిస్తానులే."

కుంటివాడు ధీమాగా నవ్వాడు. "మనం ఉన్న దెక్కడో తెలుసా? పేరుమోసిన కాదీ ఈ ఊరి ఏలిక" అన్నాడు.

"నాకు తెలుసులే"

"తెలిసికూడా ఆయనదగ్గర ఫిర్యాదు చేస్తావా?"

"బహుశా మూడు వంతులు అలాగే చేస్తాను"

"ఓయి వెర్రిబాగులవాడా! అల్లా నీకు దుక్కల్లాంటి కాళ్ళిచ్చాడు. నడవడానికి, నడిచినడిచి అలసిపోవడానికీ పిక్కబలం ఇచ్చాడు. నాకేమో కాళ్లు విరిగిపోయాయి. కుంటుతూ అవస్థపడుతున్నాను. కాదీ ఈ పళంగా నిన్నూ నన్నూ చూస్తూ చూస్తూ, గుర్రం నీకెలా ఇస్తాడనుకున్నావు? దాని అవసరం నీకన్న నాకెక్కువ కాబట్టి అది నాకే చెందాలని తీర్పు ఇవ్వడూ?"

"అలాటి తీర్పేగనక ఇస్తే, అతడు అసలు కాదీ కానేకాడు."

"నీమాట ఎవడిక్కావాలి. జనంఅంతా ఆయన్ని న్యాయస్వరూపుడనే అంటారు" అన్నాడు కుంటివాడు హేళనగా నవ్వుతూ.

జౌఅకౌస్‌కి ఉత్సాహం కలిగింది. పేరుమోసిన ఈ ఊరి కాదీ తీర్పుమీద తీర్పు తేల్చుకోవడానికి ఇదే మంచి అదను అనుకుని సంతోషించాడు

"అయితే పద మరి వెళ్దాం" అన్నాడు హుషారుగా.

*　　*　　*

సంతలో మెల్లిగా సందుచేసుకుంటూ జౌఅకౌస్ గుర్రాన్ని న్యాయస్థానానికి నడిపించుకువెళ్లాడు. అంతసేపు ఆ కుంటివాడు కోతిపిల్లలా ఆ గుర్రాన్ని అంటిపెట్టుకు కూర్చున్నాడు.

జౌఅకౌస్ వెళ్ళేసరికి రెండు తగాదాలు విచారణకు వచ్చిన తగాదాలలో మొదటిది ఒక తలీబ్ (లిపికారుడు)కూ, ఒక రైతుకూ సంబంధించినది. కొన్నాళ్లక్రితం తలీబ్ భార్యను రైతు లేవదీసుకుపోయాడట

"అదంతా అబద్ధం ఈవిడ నాభార్యే" అంటాడు రైతు.

"కాదు నాది" అని వాదిస్తున్నాడు తలీబ్.

చిత్రం ఏమిటంటే, తగాయిదాకి కారకు

రాలైన ఆవేగమూ నిజం చెప్పనిరాకరిస్తోంది. అయితే ఇద్దరూ భర్తలే అంటుంది. తిరిచి అడిగితే ఎవడూ కాడు పొమ్మంటోంది గుర్భ ద్యంగా తయారైన యీ వివాదంలో ఇరు పక్షాల వాద ప్రతివాదాలూ ఆలకించాడు కాదీ.

"సరే ఆమెని ఇక్కడఉంచి మీరు రేపు రండి" అన్నాడు చివరికి.

వందనం చేసి, ఆ ఇద్దరూ వెళ్ళిపోయారు.

సరే రెండోతగాదా విచారణకు వచ్చింది. ఒక కసాయివాడూ, ఒక నూనె వర్తకుడూ వాదప్రతివాదులు. వర్తకుడి బట్టలన్నీ నూనె ఓడుతున్నాయి. కసాయివంటి నిండా రక్తపు మరకలున్నాయి

విచారణలో కసాయి చెప్పుకున్న కథ ఈ విధంగా ఉంది.

"ఈ వర్తకుడి దగ్గర నూనె కొనడానికి వెళ్ళాను. సరే సీసాలో నూనె పోయించుకున్న తరువాత, నా సంచిలో నుంచి డబ్బు తీసి ఇవ్వబోయాను. పదైదు డబ్బు మాడడంతో ఇతడికి ఒక్కసారిగా కళ్లుకుట్టాయి. అంతే, అట్టే నా చెయ్యి వాటేసి పట్టుకున్నాడు. నేను దొంగ దొంగ అని కేకలు పెట్టాగాని నా చెయ్యి వదిలాడు కాడు. సరే ఆ పళంగానే, అతని పిడికిట్లో నా చెయ్యి, నా చేత నా డబ్బు, ఉన్నది ఉన్నట్టుగా తమ వద్దకు వచ్చాము. చేసింది చాలక, నేనే తన డబ్బు దొంగిలించబోయానని ఇప్పుడితడు ఎదురు బుకాయిస్తున్నాడు. నమ్మకండి. అల్లాసాక్షిగా చెబుతున్నాను. అది అబద్ధం ఈడబువ్వాదే"

నూనె వర్తకుడు చెప్పుకున్న కథ ఇది: "ఇతగాడు నూనె కావాలంటూ సీసా పట్టుకు వచ్చాడండి మా యింటికి నూనె ఇచ్చాను. పెద్ద నాణానికి చిల్లర ఉందా అని అడిగాడు. ఉందంటూ, నేను జేబులో నించి పదైదు చిల్లర నాణేలు తీసి బల్లమీద ఇలా పోశానో లేదో, అమాంతం ఇతడు ఆ డబ్బంతా ఊడ్చి చేత నంకిచుకుని బయటకి నడవసాగాడు నేను ఒక్క దూకుదూకి ఇతడి చెయ్యి ఇలా ఒడిసి పట్టుకుని దొంగ దొంగ అని కేకలు వేశాను నేనెంత కేకలు వేసినా నాడబ్బు ఇచ్చాడు కాడు. అందుకని ఆపళంగా ఇక్కడికి ఈడ్చుక వచ్చాను. నేనే దొంగనని వీడు చెప్పేమాట, చేసే వాదం పచ్చి అబద్ధం అని అల్లా ఎదుట ప్రమాణం చేస్తున్నాను దొంగ అతడే, డబ్బు నాదే"

మళ్ళా మీమీ కథలు చెప్పండని కాదీ ఆ ఇద్దరినీ ఆదేశించాడు. ఎవరి కథ యూ తీసిపోకుండా, చెప్పిన కథను మళ్ళా పొల్లుపోకుండా ఒప్పగించారు

కాదీ ఒక్క క్షణం ఆలోచించాడు,

"సరే ఆ డబ్బుని ఇక్కడ వదిలేసి పొండి. రేపు రండి" అన్నాడు. అంతవరకూ తన చేతులోనే పెట్టుకున్న ఆ నాణాలను కసాయివాడు సరాసరి కాదీ వశిలో పోశాడు అనంతరం ఇద్దరూ వందనం చేసి వెళ్ళిపోయారు

తరవాత బొఅకాన్ అభియోగం విచారణకు వచ్చింది. ముందు బొఅకాన్ తన ఫిర్యాదును వివరించాడు:

"ప్రభూ. ఈ ఊరి సంతలో సరుకులు కొనుక్కుందామని చాలా దూరంనుండి ప్రయాణమై వచ్చానండి ఊరి శివారులో నే ఈ కుంటివాడు ఎగురై చెయ్యిజాచాడు. నాకు తోచింది ఇచ్చాను అంటూ, తను సంతకి వెళ్లాలనీ, కుంటుతూ వెళ్లితే, ఏ ఒంటెలో గుర్రాలో మట్టేస్తాయనీ, అందుకని తనని కాస్త గుర్రం ఎక్కించి సంతదగ్గర దిగవిడవలసిందనీ ప్రబతిమాలుకున్నాడు. సరే కదా అని గుర్రం ఎక్కించుకున్నాను. తీరా సంత దగ్గరికి వచ్చాక దిగవయ్యా అంటే ససేమిరా దిగనంటాడు. నాగుర్రం తనదని బుకాయించడం మొదలు పెట్టాడు. న్యాయాధికారికి 'ఫిర్యాదుచేస్తా జాగ్రత్త అని నేను బెదిరించి చూశాను "అ పోదూ. ఈ ఊరి కాదికుశాగ్రబుద్ధి; గుర్రం ఎవరికి ఎక్కువ అవసరమో వాళ్ళకే అని తీర్పు ఇస్తాడూ అంటూ మొదలు పెట్టాడు. అయ్యా ఇదీ కథ. ఇదే నిజం. నిజం అని అల్లా మొఖం చూసి మనఃపూర్వకంగా ప్రమాణం చేసి చెబుతున్నాను."

ప్రతివాది కుంటివాడు. ఇందుకు విరుద్ధమైన కథ చెప్పాడు.

"ఈ గుర్రం నాదేనండి నేను మామూలుగా సంతకి వస్తుంటే, దారిపక్కన కూలబడి, ఇప్పుడో ఇంకో నిముషానికో గుటుక్కుమనేట్టున్న ఈ ఆసామి కనబడ్డాడు. నేను ఆగి ఇతని దగ్గరకు వెళ్లి, ప్రమాదం ఏమైనా జరిగిందా అని అడిగాను. అదేం లేదు బాబూ, నీరసంతో కోవ వచ్చి ఇలా కూర్చుండిపోయానూ, నన్ను కాస్త సంతదాకా నీ గుర్రంమీద తీసుకువెళ్లి పుణ్యం కట్టుకో, అల్లా నిన్ను కటాక్షించాలని కోరుకొంటానూ అంటూ ప్రాకులాడాడండి సరేనని నా గుర్రం ఎక్కించి సంతకి తీసుకొచ్చి దిగమందునుకదా, దిగను పొమ్మన్నాడండి. ఈ గుర్రం తనదేనంటూ, నన్ను దిగమని డబాయించడం మొదలు పెట్టాడు. ఇదే నిజమని మహమ్మద్ సాక్షిగా ప్రమాణం చేస్తున్నాను. మీరు న్యాయం చెప్పండి."

కాదీ ఈ ఇద్దర్నీ తిరిగి తమ తమ కథలు చెప్పమన్నాడు. రెండోసారివిన్నాక, ఒక్క క్షణం ఆలోచించాడు.

"గుర్రాన్నిక్కడే వదిలేసి, మీరువెళ్లండి రేపు రండి" అన్నాడు

మర్నాడు న్యాయస్థానం, జనంతో కిటకిట లాడిపోయింది. క్రితం రోజున వచ్చిన అభియోగాల క్రమం ప్రకారం కాదీ మొదట తలీబ్ నీ రైతునీ పిలిపించాడు.



NAS-56 E-9

★ ధర్మ సూక్ష్మం ★

"ఇదుగోనయ్యా ఈమె నీభార్య నీవెంట తీసుకువెళ్ళవచ్చు" అంటూ, తీర్పుఇచ్చాడు ఆతరువాత, ప్రతివాది రైతుకు, అరికాళ్ళ మీద 50 కొరడా దెబ్బల శిక్ష విధించాడు.

రెండవ అభియోగంలో వాది కసాయి వాడిని పిలచి, క్రితంరోజు తనకు ఒప్పగించ బడ్డ డబ్బును అతడికి ఇచ్చివేశాడు. "ఈ డబ్బు నీదే నువ్వు చెప్పింది నిజమే" అన్నాడు.

తరవాత, నూనెవర్తకుని భటులకు ఒప్పగించి అరికాళ్ళమీద 50 కొరడా దెబ్బలు కొట్టి పంపమని ఆజ్ఞాపించాడు.

తరువాత బౌ అకాస్ అభియోగం వచ్చింది.

ఇరవై గుర్రాల మధ్య ఉన్నప్పటికీ నీగుర్రాన్ని నీవు గుర్తుపట్టగలవు కదూ? అని బౌ అకాస్‌ను అడిగాడు.

"తప్పకుండా" అంటూ బౌ అకాస్‌తో పాటు కుంటివాడు కూడా జవాబు చెప్పేడు.

"సరే నాతో రా" అంటూ ముందర బౌ అకాస్‌ను వెంటబెట్టుకుని గుర్రాలశాలకు వెళ్లాడు కాదీ. బౌ, వెంటనే తన గుర్రాన్ని గుర్తు పట్టేశాడు.

"సరే నువ్వు వెళ్లి నీ ప్రతివాదిని ఇక్కడికి పంపు అన్నాడు కాదీ.

కుంటివాడు ఓపినంత చప్పున గుర్రాల శాలకు వెళ్ళాడు. కాలు కుంటి అయినా, కళ్లు చురుకైనవే అయినందువల్ల, సరాసరి వెళ్లి గుర్రాన్ని చూపించాడు.

"సరే న్యాయస్థానానికి రా" అన్నాడు కాదీ.

"కుంటివాడు తిరిగి రావడానికి ఐదునిమిషాలు పట్టింది రొప్పుతూ ఆదరాబాదరా వచ్చి తన చోటులో నిల్చున్నాడు. కుంటివాడు.

జనమంతా ఎంతో కుతూహలంతో, చెవులొగ్గి తీర్పుకై ఎదురు చూడసాగారు.

"గుర్రం నీదే వెళ్ళి తీసుకో" అన్నాడు కాదీ బౌ అకాస్ వంక తిరిగి

"కుంటి వాడికి వీపు మీద 50 కొరడా దెబ్బలు కొట్టండి" అని భటుల కాజ్ఞాపించాడు.

* * *

కాదీ ఇంటికి వెళ్ళే సరికి బౌఅకాస్ అక్కడ ఆయన కోసం కాచుకు కూర్చున్నాడు.

"నా తీర్పు మీకు తృప్తి కలిగించలేదా?" అని అడిగాడు కాదీ.

"ఎంతమాట! నాకు ఎంతో సంతోషం కలిగింది. నా విషయంలో లాగేమిగతా రెండు అభియోగాలలోనూ మీ తీర్పులు అక్షరాలా న్యాయమైన వనడానికి లవలేశం సందేహం లేదు. మీకు ఈ నిజానిజాలు ఎలా తెలిశాయో, దేన్ని ఆధారం చేసుకుని తీర్పు ఇచ్చారో తెలుసుకుందామన్న కుతూహలంతో వచ్చాను" అన్నాడు బౌ అకాస్.

"ఇవేమీ క్లిష్ట విషయాలు కావు ప్రభూ" అన్నాడు కాదీ

"మొదటి అభియోగానికి కారణమైన స్త్రీని నిన్న మాయింట ఉంచాను గదా. అలాగే రెండవ వివాదంలో డబ్బునీ, మీ గుర్రాన్నీ కూడా నా దగ్గర ఉంచాను. అర్ధరాత్రివేళ హఠాత్తుగా ఆ స్త్రీని నిద్రలేపించాను. సిరాబుడ్డి శుభ్రం చేసి సిరాపొయ్యమన్నాను ఇంతకు ముందు వందసారు అటువంటి పని చేసిన దానికి మల్లె ఆవిడ సిరాబుడ్డిని శుభ్రంగా కడిగి, సిరాతో నింపింది ఆవిడ రైతు భార్య అయితే ఇంత చక్కగ, తొణుకు బెణుకు లేకుండా ఆపని చెయ్యలేదు కాబట్టి. తలీబ్ (లేఖకుడు) భార్యేనని వెంటనే తీర్మానించుకున్నాను" అని వివరించాడు.

"బాగుంది అయితే, రెండో వివాదంలో డబ్బు విషయం ఎలా తేల్చారు?"

"ప్రతివాది నూనెవర్తకుడు అతగాడి గుడ్డలు నూనెఓడుతున్నాయి చేతులుకూడా జిడ్డుగా ఉన్నాయి—మీరు గమనించారో లేదో,"

"ఆ...ఆ... చూశాను."

"మరింకేం నేను చేసిందల్లా, వాళ్లు నాకిచ్చి వెళ్లిన నాణాలను జాగ్రత్తగా తీసుకువచ్చి, నిండా నీరున్న ఒక పాత్రలో వేశాను ప్రొద్దుటే లేచిచూశాను. నీటిమీద నూనె తెట్టు కాగుగదా. ఒక బొట్టుకూడా తేలలేదు. నాణాలు నూనెవర్తకుడివే అయితే అవి జిడ్డుగా ఉండడం ఖాయం. అలా అయితే నీళ్లలో వేసినపుడు వాటికి అంటి ఉన్న నూనె పైకి తేలితీరాలి. అటువంటి దేంలేదు కాబట్టి, ఆడబ్బు కసాయివాడిదే అని ఖరారు చేసుకున్నాను" అన్నాడు కాదీ

"ఇది కూడా బాగుంది అయితే మరి నా గుర్రం సంగతి ఎలా కనుక్కున్నారు" అని అడిగాడు బౌఅకాస్.

"దాని సంగతి మాత్రం ఇవాళ ఉదయం వరకూ తేల్చుకోలేకపోయాను ఎంతకీ చిక్కు తెగిందికాదు" అన్నాడు కాదీ మందహాసం చేస్తూ.

"అయితే, ఇవాళ ఉదయం ఆ కుంటి వాడు గుర్రాన్ని గుర్తుపట్టలేక పోయాడన్న మాట" అన్నాడు బౌ అకాస్

"అబ్బే అదేంలేదు. కుంటివాడు కూడా మీలాగే గుర్రాన్ని నిక్షేపంలా గుర్తు పట్టేశాడు."

"అయితే మరెలా...?"

నిజమే అయితే ఆ కాదీ సూక్ష్మ బుద్ధి ఈ రహస్యాన్ని ఎలా కనుక్కున్నట్టు? మీరు చెప్పాల్సి వస్తే ఏం చెబుతారు?

కాదీ మందహాసం చేశాడు.

"మీ ఇద్దర్నీ గుర్రందగ్గరికి తీసుకువెళ్లడంలో నా ఉద్దేశం మీలో ఎవరు గుర్రాన్ని గుర్తుపడతాడో తెలుసుకోవడం కాదు... ఆగుర్రం మీ ఇద్దర్లో ఎవర్ని గుర్తుపడుతుందో కనిపెడదామని.. మీరు గుర్రాన్ని గుర్తుపట్టబోయినపుడు, అది సకిలించింది. కుంటివాడు దగ్గరకి వచ్చినపుడు ఫెడేలున తన్నింది అక్కడితో ఆగుర్రం మీదే అని తేల్చుకున్నాను ఆప్రకారమే మీసొత్తు మీకు ఇప్పించాను" అన్నాడు కాదీ.

బౌఅకాస్ ఈ ధర్మసూక్ష్మంవిని ముగ్ధుడై పోయాడు. క్షణంసేపు తలవాల్చాడు "అల్లా మిమ్మల్ని కటాక్షిస్తాడు. నిజానికి నా స్థానంలో ఉండతగ్గవారు మీరే; మీకు 'షేక్' పదవికి అర్హత ఉందిగాని, నేను మాత్రం మీరు నిర్వహిస్తున్న ఈ కాదీ పదవికి యోగ్యుణ్ణి అని గట్టిగా చెప్పలేను" అన్నాడు. ★

అశక్త దుర్జనత్వం

మధిర భానుమూర్తి

"ఏంతులు గారొచ్చారు...చూడవోయ్!...జాగ్రత్తగా..." అని అరిచాడు అయ్యరు సర్వరు నుద్దేశించి— శర్మగారు కాఫీ హోటలులో అడుగు పెట్టీ పెట్టడంతో.

శర్మగారు అజానుబాహు మనిషి. రిటైరయి అయిదారేళ్ళు కావచ్చినా నేటికీ ఆయనలో ఆ అధికార దర్పం ఏమాత్రం తగ్గలేదు. ఆయన వేషభాషల్లో, మాట్లాడటంలో, నడకలో... ఒకటేమిటి-ప్రతి కదలికలోను పూర్వపు వైభవం, ఔన్నత్యం హోదా ప్రస్ఫుటంగా కనిపించేలాగ తగు జాగ్రత్త తీసుకుంటారు...బిళ్లె మడతలు పెట్టి అంచులు అగుపించేలాగ గాస్కు-కుంచ, పంచలోపలగా పెట్టిన చొక్కా, మెషను రంగువెలిసి వెలవెలబోతున్న-కనీసం పది పన్నెండు సంవత్సరాల వయస్సుగల-నెక్ టై. ఆయన సర్వీసులో చేరిన రెండు మూడేళ్లకు కుట్టించిన ఒక ఖరీదైన కోటు-(అది ఇప్పటికీ ఇంకా-ఉందంటే ఆయన దాన్ని కలరా ఉండలతోను, జాగ్రత్తయిన వాడకంతోను ఎంత శ్రద్ధగా చూసున్నారో తెలుస్తుంది)-దాని పైన ఇరువైపుల మోకాళ్లవరకు వ్రేలాడే జరీకండువా, ఆయన పేరు చెక్కిన, చావకరి, నగిషీలున్న చేతికర్ర... వీటిలో ఏ ఒక్కటి లేకపోయినా ఆయన వీధిలోకి రానేరారు...అంతనిండైన విగ్రహానికి అంతనిండైన దుస్తులు లేకపోతే నిండే ఉండదని ఆయన్ని చూసినవాళ్లు అనుకోక తప్పదు.

ఆయన అయ్యరు హోటల్లో సూర్యోదయ సమయానికి హాజరు కావటం ప్రతినిత్యం జరిగేపని. ఆయన రానిరోజున అయ్యరు కూడా దిగాలు పడి ఉంటాడని, ఆయన బోణీ చెయ్యనినాడు అయ్యరు అమ్మకాలు అంతంతగానే ఉంటాయని అయ్యరు విశ్వాసమని జనవాక్యం. ఈ ఊరు ఆయన రిటైరయేముందు అయిదేళ్ళముందుగా వచ్చారు అంటే ఇప్పటికి పదేళ్లు దాటింది అప్పటి నుంచి ఆ అయ్యరు హోటల్లోనే ఆయన నిత్యం కాఫీ టిఫిను సేవిస్తున్నారు. ఈ ఊరు రాకపూర్వం పనిచేసిన ఊళ్లో ఈయన రోజూ వెళ్ళేహోటలు అయ్యరు ఈ ఊరి అయ్యరుకు దూరపు బంధువట. అందుచేత శర్మగారికి అక్కడనుంచి ఇక్కడకి బదిలీ అయినప్పుడు ఆ అయ్యరు ఈ అయ్యరుకు కబురు చేశాడట. "ఫలానా శర్మగారు మీ ఊరు వస్తున్నారు. ఆయన కొత్తా చాలా మంచిది అలాంటివి రెండు మూడు కొత్తాలుంటే చాలు... నేను ఆయనకు నీ హోటలు; వివరాలన్నీ చెప్పాను....నువ్వుకూడా వాకబు చేసి ఆయన్ని మంచి మాట చేసుకో!..." అని, సరే!....ఆయనా ఈ హోటలును వెదుకుకుంటూవచ్చారు. అయ్యరుకూడా ఆయన్ను గురించి వాకబు చేశాడు. మొత్తానికి ఆనాటినుంచి ఈనాటివరకు వాళ్ళిద్దరూ ఏవిధమైన పొరపొచ్చాలూ లేకుండా కాలక్షేపం చేస్తున్నారు.

ప్రతిరోజులాగే ఇవాళకూడా శర్మగారు సూర్యోదయం కాకుండానే హోటల్లో అడుగుపెట్టడం, అయ్యరు సర్వరును హెచ్చరించటం జరిగాయి. శర్మగారువచ్చి కూచోవటంతోటే శుభ్రమైన గాజుగాసు-(అంతకు ముందు కడిగినదే అయినా శర్మగారికోసం ఆయనకు కళ్ళెదుట మరొకమారు కడిగి).తో మంచినీళ్లు తెచ్చి "ఏం ఇప్పించమంటారు - బాబూ!..." అని అడిగాడు సర్వరు సవినయంగా.

"మామూలేనోయ్!...రెండు ఇడ్లీ... చూడు...పచ్చడి. కారప్పొడి వేసి,... సాంబారు వేరే ఇయ్యి...ఆఁ!.. కారప్పొడిలో కూడా నెయ్యి వేస్తావుగా!..." అన్నారు ఆయన

"తమరన్ని సార్లు చెప్పాలా!... తమకి మరోకలా ఇస్తే మా అయ్యరుగారు నన్ను బ్రతకనిస్తారాండి?.. ఇడ్లీ తెమ్మంటారా- అని అడిగానుగాని, మిగిలినవన్నీ నాకు తెలియవాండి?...మీరు అవన్నీ గట్టిగా అంటే మా అయ్యరుగారు నన్ను నానా చీవాట్లు పెడతారు.." చివరి మాటలు రహస్యంగా చెప్పినట్టు అన్నాడు.

"నీకు తెలియదని కాదబ్బాయ్! 'పోనీ' అని మరోసారి చెప్పాను-అంతే!..." అన్నారు ఆయన మందహాసం పెదవులపైకి తెచ్చుకుంటూ.

ఆయనను అంతటితో వదిలి ప్రక్కవాడినికూడా అంత ఆప్యాయంగాను పలకరించి, ఏం కావాలో కనుక్కొని, లోపలకి పోయాడు సర్వరు.

ఇక్కడి సర్వర్లు, యజమాని ప్రదర్శించే ఆప్యాయత, ఓరిమి, శాంత స్వభావాలకు ముగ్ధులయారు శర్మగారు. వాళ్లు అక్కడకి వచ్చిన వాళ్లని ఒక్కొక్కరినే పలకరించే తీరు చూస్తే ఎవరికైనా సంతోషం కలుగక తప్పదు. ఎవరిమట్టుకు వారే తమకోసమే వారంతా ఆ హోటలును నడుపుతున్నారా!- అని అనుకునేటట్టుగా మాట్లాడుతారు. తమ కోరికలు గ్రహించి వాటిని తీర్చటానికే ప్రయత్నిస్తారు ..తనకి ఏది ఇష్టమో, ఏది అయిష్టమో తెలుసుకుని, అది బాగా గుర్తుంచుకుని అందరికీ వారివారి ఇష్టానుసారముగా అమర్చిపెడతారు అన్నీ...ఇది ఆయనకి ఎక్కువగా నచ్చింది.

చాకిరీ చేసిచేసి ఇంటికి వచ్చేసరికి కలకలా నవ్వుతూ కాఫీయో, కాకపోతే కనీసం మంచినీళ్ళైనా ఇస్తే భార్యవద్దనుండి పుచ్చుకుని సేవించటం ఆయనకు సరదాయే!... కాని...ఆ భాగ్యానికి ఆ మానవుడు నోచుకోలేదు...పగలల్లా ఆఫీసులో పనిచేసి ఇంటికి వచ్చేసరికి బోలెడన్ని పేచీలు, ఫిర్యాదులు. 'ఇవి లేవు', 'అవి లేవు' అనే సణుగుడు, అసంతృప్తితో ముటముటలాడే ముఖారవిందంతో ప్రత్యక్షమయి పంచభక్ష్య పరమాన్నమే ఇస్తేమాత్రం అది ఆయనకు రుచిస్తుందా? ఈ బాధ పడలేకనే ఆయన అయ్యరుని ఆశ్రయించారు...తను వచ్చేసరికి తనని చిరునవ్వుతో ఆహ్వానిస్తాడు...ఉచితరీతిని గౌరవిస్తాడు...తను కూచున్నచోట పంకా వేస్తాడు...ప్రత్యేకంగా తనకు కావలసిన వస్తువిశేషాలని సమకూర్చేందుకు ఒక మనిషిని నియమిస్తాడు తన పని పూర్తయాక అన్నీ సవ్యంగా ఉన్నాయా లేదా! అని అడుగుతాడు. తను తృప్తిపడ్డాకనే డబ్బులు పుచ్చుకుంటాడు.. ఇంత ఇలాగ కట్టుకున్న ఇల్లాలుగాని, కన్న తల్లిగాని చెయ్యదనే ఆయన విశ్వాసం అనుభవంవల్ల ఏర్పడ్డదే!...

ఇంతలో ఆవిరి కక్కుతున్న రెండు ఇడ్డెన్లు, పచ్చడి, కారప్పొడి. సాంబారు సమేతంగా ఆయన కెదురుగా హాజ

★ అశక్త దుర్జనత్వం ★

రయాయి వాటికేసి చూసి అంత పరిశుభ్రంగా తెచ్చిన సర్వరు తెలివితేటలకి లోలోపల సంతోషించారు ఆయన.

చటుక్కున అవధాని జ్ఞాపకం వచ్చాడు ఆయనకు..."కాఫీ హోటల్లో ఏమీ శుభ్రంగా ఉండవు - అక్కడ ఏమీ తినకూడదు...పైగా లోపల చాలా అసహ్యంగా ఉంటుంది...ఒక్కసారి లోపల కెళితే మళ్ళా హోటలుకి వెళ్ళ బుద్ధిపుట్టదు. ఆ ప్లేట్లు, గ్లాసులు సరిగా కడగరు-అక్కడ ఎలా తింటారోగాని!..." అన్నాడు ... ఇప్పుడు వాడు ఇక్కడ ఉండవలసింది ... ఇక్కడి ఏర్పాట్లన్నీ చూపిస్తే నోరు తేలవేసును. వాడికేం తెలుసు? ... ఎప్పుడేనా హోటలుకి వచ్చినముఖమైతేనా? - తెలియటానికి?...కానీ, దమ్మిడీ లెక్క కట్టుకుని, కడుపునిండా తిండితింటేనే డబ్బు ఖర్చయిపోతుందని అఘోరించే అవధానికేం తెలుస్తుంది- కాఫీహోటలు మజా...అవి తయారయేచోటు చూడాలంటా డేమిటి - తెలివితక్కువ పెద్దమ్మ! మన విస్తట్లోకి శుభ్రంగా అమరటం ప్రధానంగాని మిగిలినవి మనకెందుకు?...ఇంట్లో భార్య వంట చేస్తుంటే వంటిల్లు, పొయ్యి.. వగైరాలు చూసి మరీ తింటాడా ఏమిటి? ... యీమాత్రం ఆలోచించలేక పోయినందుకు అవధానిమీద ఆయనకు కోపం వచ్చింది. అయినా తన కెందుకని మనస్సు సమాధానపరచుకొని వేడి చల్లారకముందే ఇడెను తినటం ప్రారంభించారు.

ప్రక్కాయనకిచ్చిన గ్లాసులో నలకలు సమృద్ధిగా ఉన్నాయట...అందుకు ఆయన సర్వరును పిలిచి అనరానిమాట లంటున్నాడు. వాడికి బుద్ధిలేదన్నాడు. ఒళ్లు పై తెలియకుండా ప్రవర్తిస్తున్నా డన్నాడు. ఇంత పొగరుమోతుతనంగా ఉంటే నౌకరీకి పనికిరావన్నాడు ... ఒకటేమిటి? - నోటికి వచ్చినట్లల్లా అన్నాడు. తను గనక అంతటితో వదిలాడుగాని మరొకడయితే తప్పనిసరిగా గ్లాసు వాడిముఖాన వేసి కొట్టివుండు వని, అంతటితో వదిలినందుకు తనే వాడి పాలిట చాలా దయదలచాడని ఎలుగెత్తి చాటాడు...అన్నీ అని అక్కడ ఉన్న వారి ముఖంలోకి చూశాడు-వారి ఆమోద ముద్ర కోసం. కొందరు ఆయనతో గొంతు కలిపారు. మరికొందరు అయన్ను లోలోపల తిట్టుకున్నారు. ఇంకా కొంతమంది ఇదేమీ పట్టించుకోకుండా తమ తిండి ధోరణిలోనే ఉండిపోయారు.

ఆ సర్వరుమాత్రం ఏమీ మారుమాట ఆడకుండా మరొక గ్లాసుతో నీళ్లు తెచ్చి ఇచ్చి తనపని చూసుకోవటం మొదలు పెట్టాడు - ఆయన కాస్త తగాక.

శర్మగారికి ఇదంతా చూస్తే ఆశ్చర్యం, జాలి కలిగాయి నిజానికి ఆ సర్వరుని అన్ని మాటలుఅనక్కరలేదని ఆయనఅభిప్రాయం నెమ్మదిగా పిలిచి మరొక శుభ్రమైన గ్లాసుతో నీరిమ్మంటే ఇచ్చేవాడే!...అయితేనేం?...తన ప్రక్కనున్న ఆసామీకి ఆమాత్రం ఓరిమి లేకపోయింది...ఆ మాటకొస్తే అతడు ఆ సర్వరునుచూచి నేర్చుకోవచ్చు...అన్ని మాటలు అంటున్నా గాని పల్లెత్తుమాట అనకుండా తనపని తను చేసుకుపోతున్నాడే!...అంతకంటే నిదర్శనమేమిటి ఓరిమికి?...అందులో వెయ్యోవంతయినా ఆ ఆసామీకి ఉందా?...

ఈ ఆలోచన రావటంతోటే ఆ వ్యక్తి ఎవరా అని ఆత్రత కలిగింది శర్మగారికి ... తీరా చూస్తే తను ఎరిగున్నవాడే! ... తన సహాధ్యాయుడు జోగిరాజు...ఆ విషయం తెలవటంతోటే ఆయనకు అసహ్యం, కోపం కూడా కలిగాయి...వాడిని తను చిన్నప్పటి నుంచి ఎరుగును...'వీడా ఇంతగా ఎగురుతున్నది?' అని ఆశ్చర్యం కలిగింది... అద్దాల్లో బిడ్డడుగా ఉండగానే వాడికొక ఆలిని అమర్చి తమ బాధ్యత నెరవేర్చుకున్నారు తల్లిదండ్రులు...ఆమె వాడికి సమవయస్కురాలు కావటంచేత ఎవరి చేయి పైనో తేలలేదు చాలరోజులు...చివరకు ఆమెదే పైచెయ్యయి, వీడు ఆమె ఆజ్ఞానుసారం తు. చ. తప్పకుండా ప్రవర్తిస్తూ, ఆమెకు అనుకూలుడయిన భర్తగా చలామణీ అవుతూవచ్చాడు కొన్నాళ్ళపాటు...తరువాత తిరువాతి అదికూడా మారిపోయి, కేవలం భార్యావిధేయుడయి, చేసిన తప్పిదాలకి ఆమె చేత చివాట్లుతింటూ, పక్కన పేనలే పడివుంటున్నాడు...ఆమె పేరు చెప్తేనే హడలు...ఆమె నోరంటే వీడికున్నభయం అంతా ఇంతా కాదు... అటువంటి వీడు ఇక్కడ గొంతెత్తి మరొకడిని చీవాట్లు పెడుతూంటే తనకి కోపం రాదు మరీ!...

ఇంతకంటె అసహ్యంగా ఉన్నవేనా సరే-ఆవిడ ఇస్తే కిమ్మనకుండా అమృతమా అన్నంత ఆప్యాయత ముఖంలో కనబరుస్తూ ఒక్క గుక్కలో తాగేస్తాడు. దాంట్లో నలకలున్నాయనిగాని, గ్లాసు పరిశుభ్రంగా లేదనిగాని. మరేవిధమైన వంక గాని పెట్టేందుకు వాడికి దమ్ములేవనే చెప్పాలి. ఎలా ఉన్నా గాని ఆవిడ చేతిమీదుగా వచ్చినవి బాగున్నట్టే లెఖ్ఖ!...ఆవిడ ఇచ్చిన దేదయినా మారుమాటాడకుండా తినవలసిందే!.. అందుచేతే ఆవిడదగ్గర నోరెత్తలేక, ఆ అక్కసంతా ఇక్కడ ఈ సర్వరుమీద తీర్చుకుంటున్నాడు. లేహ లేశాలకే అనవసరంగా కోపం తెచ్చుకుని వాడిమీద బాగా కోప్పడి తను తృప్తిపడ్డాడు... ఇన్ని అన్నా గాని వాడేమీ అనలేదు .. నిజానికి జోగిరాజు అవసమాస్థ జాలికూడా కలిగింది.

ఇడ్డెన్లు తింటూ ఆలోచిస్తూండగా పచ్చడి అయిపోయిందన్న సంగతి ఆయన చూసుకోనేలేదు...ఆ సర్వరు తను అడక్కముందే గమనించి, తెచ్చి కొంచెం పచ్చడివేసె అప్పుడు తెలిసింది ... తను అడిగనైనా అడక్కముందే తనకి ఏంకావాలో గ్రహించి అన్నీ తెచ్చి ఇస్తున్నాడు...ఎంత అనురాగంగల ఇల్లాలయితే మాత్రం ఇంత ఇలాగ చేస్తుందా? ... ఫలానిది కావాలని నోరు తెరచి అడిగినా గాని, 'వ...స్తు...న్నా...' అనో. 'తీరుబడి లేదు మీరే చేసుకోండి.' అనో అనేస్తుంది గాని...అంతకన్న ఎక్కువ చెయ్యదు...వీడు అలాగ అనడు గదా!...

అందుకనే జోగిరాజు కూడా ఈ అయ్యరుని నమ్ముకునే జీవిస్తున్నాడు. స్వగృహంలో తనకు లభ్యంకాని కొన్ని సౌకర్యాలు, కొన్ని సౌఖ్యాలు ఇక్కడ అయాచితంగా లభిస్తాయి ఇంతటి ఆదరణ ఇంటి దగ్గరే గనక ప్రతి వ్యక్తికీ ఉన్నట్లయితే ఈ పాటికి కాఫీహోటళ్లు ఎత్తెయ్యవలసి వచ్చును.

ఈ విషయం స్ఫురణకు రాగానే శర్మగారికి జోగిరాజు అనే మరొక మాటకూడా స్మృతిపథంలో మెరిసింది. వాడు ఈ కాఫీహోటళ్ళని గురించి ఎక్కువ పరిశీలన చేశాడు. అంతేకాదు. కొంత పరిశోధనకూడా చేశాడంటాడు...ఆ పరిశోధనవల్ల వాడు కనుక్కున్న కొన్ని క్రొత్తవిశేషాలు ప్రజోపయోగం కోసమై పదిమందికి చెప్పేవాడు. అలాగ చెప్పినవాటిలో ముఖ్యమైనది:- వెనుక బ్రహ్మదేవుడు స్త్రీజాతిని సృష్టించేందుకు పూనుకున్న సమయంలో వారిని అందరినీ ఎంతో మంచివారుగానూ, అనుక్షణం భర్తలకి కావలసినవన్నీ కనుక్కుంటూ వారికి అనుకూలురుగా ఉండేటట్టుగానూ సృష్టించాలని సంకల్పించాడట. ఈవిషయం భూలోకంలో ఉన్న అయ్యర్లకి, అయ్యరేతర కాఫీహోటలు యజమాన్లకి కూడా

తెలిసిందట. వెంటనే వారంతా బ్రహ్మను గూర్చి కఠోరమైన తపస్సు చేశారట అంతట బ్రహ్మ వారి తపోవైభవానికి అచ్చెరువందినవాడై. వెంటనే వారికి ప్రత్యక్షమయి "మీకేం కావలసి నన్నుద్దేశించి ఇంతటి ఘోరతపస్సు చేస్తున్నారో చెప్ప"మన్నాడట. అప్పుడు వారు బ్రహ్మకి నమస్కరించి "ప్రభూ! మా జీవనోపాధి కాఫీ హోటళ్లే! వాటికి తగిన బేరాలుండాలంటే ప్రజలు ఎక్కువగా రావాలి అలాగ ప్రజలు రావటానికి వీలుగా ఉండే పరిస్థితి లేకపోతే మేం మా మా కుటుంబాలతో సహా సమూలంగా నాశనమయిపోతాం. ప్రజలకి ఇంటిదగ్గర అనుకూల వాతావరణం ఏర్పాటు చేయించేస్తే ఇక వారు మా ముఖాలు చూడరు. అందుచేత మీరు మాయందు దయయుంచి కనీసం కొందరికైనా అననుకూల పరిసితి ఏర్పాటు చెయ్యకపోయినటయితే మేం మీపాదాలు విడువము" అంటూ గట్టి పట్టుపట్టారట అంతట బ్రహ్మదేవుడు వారి కోరికలోని యదార్థ విషయాలను విచారించి వారి కోరికను మన్నించినవాడై "భక్తులారా!... నేను మీరు చేసుకున్న మనవి విన్నాను. చాలా ధర్మమైన కోరిక మీది. కనుక నేను మీకు ఒక వాగ్దానం చేస్తున్నాను. వినండి. ఇకమీదట భూలోకంలో కనీసం నూటికి యాభై అయినా అననుకూల దాంపత్యాలను ఏర్పాటుచేస్తాను. మిమ్మల్ని ఈరీతిని ప్రోత్సహిస్తాను..." అని వరం ప్రసాదించి తదనుగుణంగా సృష్టిలో స్త్రీ జాతిని మార్చాడని, అప్పటినుంచి కాఫీ హోటలు యజమానుల సంఘంవారు ఆ బ్రహ్మదేవుని కెంతో కృతజ్ఞులై ఉన్నారని అంటాడు జోగిరాజు. దీనిలోని నిజానిజాల మాట ఎల్లాగున్నా జోగిరాజు కల్పనాశక్తికి ముగ్ధులయారు శర్మగారు. నిజానికి అలాంటిది ఏదో గనక జరుగక పోయినట్లయితే ఈ కాఫీ హోటళ్ళకి ఇంతటి ప్రచారంవచ్చి ఉండేది కాదని ఆయనకూడా నమ్మారు.

ఇంతలో తను ఇడ్లీ తినటం పూర్తయిందని గ్రహించి సర్వరు తెచ్చిన కాఫీవాసనలు నాసికకు సోకగా కాఫీ వైపుకు మరల్చారు. తన దృష్టిని శర్మగారు

తనతోపాటే తన ప్రక్కన కూచున్న సోమయాజులుకి కూడా కాఫీ ఇచ్చి వెళ్ళాడు సర్వరు. తను వెంటనే ఆ కాఫీ గ్లాసు నందుకుని చప్పరించటం ప్రారంభించినాగాని, సోమయాజులు ఆ గ్లాసును పట్టుకోవటమేగాని ఒక్కసారయినా నోటికి తగిలించలేదు. అది చూస్తే సోమయాజులు ఏదో తీవ్రమైన ఆలోచనలో ఉన్నాడనిపించింది అలాంటప్పుడు అతన్ని పలకరించటమెందుకని తన ధోరణిని తను ఉన్నారు శర్మగారు. ఇంతలో లోపల నుంచి వచ్చిన సర్వర్ను ఉద్దేశించి "నీకేమైనా బుద్ధి ఉందా?" అని సోమయాజులు ఉరుముతూ వేసిన ప్రశ్న చెవిని పడిని శ్చేష్టులయారు శర్మగారు. ఇందాకటినుంచీ ఈ సర్వరు రాకకోసమే సోమయాజులు వేచి ఉన్నాడని ఆయన ఇప్పుడు తెలుసుకోగలిగాడు. కాని అతనికంత ఆగ్రహం రావటానికి కారణంమాత్రం సరిగా తెలియదు.

సోమయాజులు కేక విన్న సర్వరు ఉలిక్కిపడి అక్కడే నిలబడి చూస్తూ ఉండిపోయాడు తను ఏ నేరంచేసి అంత ఘాటైన మందలింపుకి అర్హుడయాడో అర్థంకాక...

"ఏమిటి-ఈ కాఫీ!...చప్పగా చల్లారిపోయి!..." అన్నాడు సోమయాజులు.

సర్వరు ఏదో చెప్పాలని నోరు తెరవబోయాడు...అంతలోనే సోమయాజులు మళ్ళా అందుకుని "చాతకాకపోతే చాతకాదని ఏడు...అంతేగాని. ఇలాంటి పని ఎప్పుడూ చెయ్యకు...కాఫీ ఎల్లా ఉండాలో తెలియని వాళ్ళందరికీ కాఫీ హోటళ్ళలో ఉద్యోగాలు..." అంటూ రుసరుసా చూశాడు నలుగురికేసి...ఆ సర్వరు ఆ కాఫీ గ్లాసు లోపలకి తీసుకుపోయి బాగా వేడి కాఫీ మరొక గ్లాసులోకి తెచ్చి ఇచ్చాడు.

శర్మగారికి నవ్వు ముంచుకువచ్చింది. వీళ్ళిలా ఎలాగ ప్రవర్తించగలుగుతున్నారో ఆయనకేమీ అర్థంకాలేదు. మొన్న నీమధ్యన ఈ సోమయాజులు మద్రాసు వెళ్ళివచ్చి అక్కడినుంచి అసలు మనవాళ్ళెవరికీ కాఫీ త్రాగటం చాతకాదనీ, త్రాగితే ఐస్ కాఫీనే త్రాగాలి, లేకపోతే పూర్తిగా మానెయ్యాలి గాని, మామూలుగా వేడి వేడి కాఫీ త్రాగకూడదని, అసలు ఈ వేడికాఫీకి రుచిపచిలేవని, తనకి కనిపించిన వాళ్ళందరితోనూ చాటిచెప్పాడు. అలాంటి వాడికి ఇవాళ మరి వేడికాఫీ ఎందుకు కావలసివచ్చిందో తనకి అర్థంకాలేదు. ఆమాట అతన్నే అడుగుదామని నోటి చివరిదాకా వచ్చింది గాని, అంతలో తమాయించుకుని, "మనకెందుకులే!" అని ఊరుకున్నారు శర్మగారు.

ఈ ఆలోచనల్లో ఉండగానే చేతిలోని గ్లాసు ఖాళీ అయిపోయింది. దాన్ని బల్లమీద ఉంచేసి, జేబురుమాలుతో మూతితుడుచుకుని, లేచివెళ్ళి బిల్లు చెల్లించి వెళ్ళబోతూ ఒక్కసారి లోపలకి చూశారు... జోగిరాజు ఇంకా ఏదో వాదిస్తూనే ఉన్నాడు. సోమయాజులు పాలు ఎక్కువయాయని డికాక్షను, డికాక్షను ఎక్కువయిందని పాలు...మళ్ళీ తెప్పిస్తూ ఒక గ్లాసు కాఫీని రెండుగ్లాసులు చేసే కార్యక్రమంలో నిమగ్నుడైఉన్నాడు...మరొకమూల ప్రపంచంలోకల్లా కాఫీహోటలే రాజకీయాలు చర్చించటానికి తగిన ప్రదేశమన్నట్లు అవధాని, ఆచార్లు అంతర్జాతీయ సమస్యల నుంచి, పంచాయతీ ఎన్నికలవరకూ ఒకే విధమైన ప్రాముఖ్యాన్ని ఇస్తూ చాలా జోరుగా చర్చిస్తున్నారు...ఇలాగ ఉన్న వివిధ ప్రవృత్తులు గల వ్యక్తులని చూసి, అదొక మోస్తరు హుందా తెచ్చిపెట్టుకుని, నవ్వుకుంటూ ఇంటివైపుకి బయలుదేరారు శర్మగారు. నాలుగు అడుగులు వేసేసరికి ఆయనకికూడా తన ఇల్లాలి స్వరూపం జ్ఞప్తికి వచ్చింది. వెంటనే ఆయన ముఖంలోని చిరునవ్వు మాయమైంది చేతిని, మూతిని మరొకమారు బాగా తుడుచుకుని, గడియారంకేసిచూసి, ఆలస్యమయినందుకు ఆదుర్దా పడుతూ అడుగులు చురుగ్గా వేశారు శర్మగారు... ★

బాల సాహిత్యం

మోసం

'నవ్యశ్రీ'

పులుగుల ఏలిక కా
దలచి యొక్క మాలకాకి
సేకరించె పలుపిట్టల
ఈకలెన్నొ కడుశ్రద్ధగ

సేకరించినంతనె ఆ
ఈకలన్ని అంటించుక
కడువింతగ కనుపించెను
గడసరి ఆ మాలకాకి.

అబ్బురపడు పక్షులగని
అనె నిటు లా మాలకాకి
"పక్షులార! చూచారా?
లక్షణముగ మహారాజుగ
విధాత పంపించె నన్ను
సదా మిమ్ము పాలించగ."


ఆమాటలు వినిన యట్టి
అమాయకపు పక్షులన్ని
మాలకాకి నేలికగా
కొలుచుచుండె కడు భక్తిగ

మాలకాకి మోసమంత
తెలిసికొనిన కాకి యొకటి
గుట్టు బట్ట బయలుచేయ
ప్రవేశించె సభలోపల

ప్రవేశించి మెలమెల్లగ
కావుకావు మనుచు కూసె
ఆవేశం పట్టలేక
మాలకాకిగూడ కూసె.

ఒక్కసారి దానిగుట్టు
వెల్లడయ్యె పక్షులంత
ఈకలన్నిలాగి దాని
తరుమగొట్టె వేగవేగ

మోసము చేదామనియెడి
మనసుగల్గు వారలెపుడు
మాలకాకి వలెను సదా
గోలుపోవుదురు సర్వము.



ఒకానొకప్పుడు అమరావతి రాజ్యాన్ని పద్మనందుడనే రాజు పరిపాలిస్తుండేవాడు. పద్మనందుడు అష్టభాషాకోవిదుడు. ఆడంబర ప్రియుడు—రాజ్యకాంక్షగల రాజు. ఆ 'తృష్ణ' ఒక్కటే అతనిలో మన మెంచగల దుర్గుణము అది మినహా అతడన్ని విషయములలోను ఎంతో మంచివాడు.

పద్మనందునికి ఒక నమ్మకమైన 'బంటు' ఉన్నాడు అతనన్ని వేళలలోనూ ప్రతి విషయములోనూ మహారాజను కంటికి రెప్పలా చూచుకునేవాడు. మహారాజు తోడిదే వాడి లోకం. పద్మనందు

★ పరీక్ష ★

నికి మినహా మరెవ్వరూ అతణ్ణి ఆదరించేవారు కారు. ఏననేమి? ప్రభు సేవాతత్పరతలో అతను మరవక మసలుకునే ఆ నమ్మకమైన బంటు కేలోటూ రానీయలేదు మహారాజు.

ఆ సంవత్సరం ప్రక్కనున్న రాజ్యంపై దండెత్తి, తన రాజ్యపు విస్తీర్ణాన్ని పెంచ సంకల్పించాడు పద్మనందుడు అనుకున్నదే తడవుగా అన్ని హంగులూ చూచుకుని ప్రక్క రాజ్యం మీద సేనల నడిపించాడు మహారాజు.

ప్రక్కరాజ్యంలో కరువు కాటకాలతో ప్రజలు బాధపడుతున్నందున ఆ రాజు పద్మనందునితో సంధిచేసుకున్నాడు. సంధి షరతుల ప్రకారం పద్మనందుడు లక్ష వరహాల కప్పం కోరాడు. కానీ అతడెలా యీయగలడు ? మంచిమాటలతో సాదరంగా 'మహాజరునామా'తో అప్పటికి వాయిదా వేసి సాగనంపాడు.

పద్మనందుడు విజయయాత్ర ముగించుకుని అమరావతి జేరాడు పరివార సమేతంగా. విజయయాత్ర ముగించుకుని తిరిగి వెనక్కు మరలేటప్పుడే 'రాజుగారిబంటు'కు జ్వరం తగిలింది. రాజభవనం చేరుకునే సరికి వ్యాధి మరీ ఎక్కువైంది.

మహారాజు రాజవైద్యుల నాజ్ఞాపించాడు చికిత్సకొరకు. ఎందరెందరో కొమ్ములు తిరిగిన వైద్యశిఖామణులు చికిత్సలు చేశారు. తుదకు ఒకక్షణాన 'బంటు' ప్రాణవాయువు అనంతవాయువులో లీనమైంది మహారాజు విచారానికి మేరలేదు.

మహారాజు కారాత్రి నిద్ర పట్టలేదు. తన నంతా చిత్తం చిత్తం అంటూ వంగి వంగి సలాము లాచరించినా తానింతవరకెవ్వరినీ పూర్తిగా నమ్మలేదు ఒక్కబంటును మినహా! ఒకసారి వేటకువెళ్ళినప్పుడు అనుకోని విధంగా సంఘటించిన దుస్సంఘటనలో తన ప్రాణాన్ని లెక్కచేయక స్వామిని సంరక్షించి తన స్వామిభక్తిని ఋజువు చేసుకున్నాడు. అందరూ ప్రదర్శించే నక్కవినయాలు అతను ప్రదర్శించకపోయినా నిష్కల్మషంగా—నిండు హృదయంతో మహారాజును సేవించాడు. అటువంటి బంటు దూరమైనాడంటే ఎలాంటి మహారాజుకైనా విచారం వేయదూ?

అతను తలచుకుంటే ఎంతమంది బంట్లనైనా పెట్టుకోగలడు-రప్పించుకోగలడు. కానీ ఆ బంటు కాలిగోటికి సరిరారు. మహారాజు మనస్సులో అశాంతి బయల్దేరింది. ఆలోచించి ఆలోచించి బుఱ్ఱ వేడెక్కింది.

తనకు నమ్మకమైన బంటు యిప్పుడు కావాలి? ఎలా వస్తాడు? ఎక్కడి నుంచి వస్తాడు? పేరుకైతే వస్తారు చాల మందికానీ 'బంటు' లాంటివాడు దొరకవద్దూ! - ఏదిఏమైనా తను ఎట్లాగూ ఒకబంటును నియమించుకోవాలి. వాడికి 'బంటు' లోని గుణాలుండాలి?

తను పరీక్ష పెట్టాలి. తన పరీక్షలో ఎవరు నెగ్గుతారో వానిని తనబంటుగా నియమించుకోవాలి. తను పరీక్ష పెట్టాలి: కానీ ఏవిటా పరీక్ష. మహారాజు తీవ్రంగా ఆలోచిస్తున్నాడు. పరిపరి విధాల ఆలోచించినా అతనికి సరియైన పంథా ఏమిటో బోధపడుటంలేదు.

మహారాజు యీ విషయం గురించి—బంటు నియామకం—తను పెట్టదలుచుకున్న పరీక్ష గురించి—ఎవ్వరితోనూ సూచనామాత్రంగా గాని—సలహాకొరకు గాని సంప్రదించ దలచుకోలేదు. అది అతని ప్రకృతికే విరుద్ధం.

మహారాజుకు ఉండుండి మెరుపులాంటి వెలుగు తట్టింది. దానికి తోడు 'దండయాత్ర' కనుకూలమైనపరిస్థితులూ వున్నాయి. మహారాజు మాళవదేశం మీద యుద్ధం ప్రకటించాడు. చతురంగ బలాలు సిద్ధంచేసుకుని మహారాజు మాళవం మీదికి సేనలను నడిపించాడు.

అమరావతి మహారాజుకూ—మాళవ మహారాజుకూ పోరు

ఘోరంగా జరిగింది. అమరావతీపతి అనుకున్న దానికంటె హెచ్చు స్థాయిలో పోరుజరిగింది. ఘూర్జర భూపతి అతనికి సాయం చేసినట్లు వేగులవలన వార్తలు వచ్చాయి. ధైర్యం చిక్కబట్టి-వ్యూహాలూ-ఎత్తులకు పైఎత్తులూ వేసి మాళవ మహీపతిని ఓడించాడు పద్మనందుడు.

సంధి షరతుల ప్రకారం మాళవ మహీపతి పద్మనంద మహారాజుకు పదివేల మొహరీలు కప్పం కట్టుకున్నాడు, ఒక రాష్ట్రాన్ని పూర్తిగా వదలుకుని. మొహరీల సంచులు గజములపై వేసుకుని స్వరాజ్యం వైపు గమించారు అమరావతీ ప్రభువులు సైన్యయుక్తంగా.

సైన్యం అలసి సొలసి వున్నందున కాస్త అప్రమత్తతతోనే ప్రయాణము సాగించుచుండెను మహారాజు కూడా కడు డస్సి ఉన్నాడు. తానెక్కిన గజముపై నున్న మొహరీల సంచికి చిన్న బెజ్జము గావించినా డుద్దేశపూర్వకంగా.

కొంత దవ్వేగునరికి సంచిలోని మొహరీలు పూర్తిగా క్రిందకు జారిపోయెను. సైన్యయుక్తంగా మరి కొంతదూరం సాగిపోయాడు మహారాజు. ఒకచోట సైన్యాన్ని ఆగ నాజ్ఞాపించి గంభీర స్వరంతో యిట్లనెను. "సైనికులారా! ఎన్నో ప్రయాసలకోర్చి మొక్కవోని వీరత్వంతో మాళవీయుల నోడించి కప్పంకట్టునట్లు చేశారు. మాళవీయులు చెల్లించిన మొహరీలుగల సంచుల్లో నొకదానిలోని మొహరీలు పూర్తిగా దానికున్న చిన్న బెజ్జంనుండి జారిపోయినవి. ఈ దిగ్విజయ యాత్రా సంతోష సమయంలో మీకు వానిని బహుమానంగా యిస్తున్నాను. వెళ్ళండి. బాట వెంట బంగారు మొహరీలు పడివున్నాయి. ఎవరికి దొరికినవి వారే తెచ్చుకోండి. మీ యిష్టానుసారంగా ఖర్చుచేసుకోండి."

ఉరుకులు పరుగులతో-బంగారు మొహరీల కొరకు-సైన్యం వెనక్కు ఉరికింది. మహారాజుగారు ఆసీనులైయున్న గజంమాత్రం అక్కడే వుంది. దాని వెనకమాత్రం ఒక నల్లటి వ్యక్తి కరవాలంతో నిలబడి వున్నాడు.


మహారాజు ఒక్కక్షణం అనంతరం వెనక్కు మళ్ళి చూచారు. సైన్యం ఆనందోత్సాహాలతో వెనక్కు వురుకుతూవుంది ఒకరి కొకరు తగువులాడుకుంటూ మొహరీల కొరకు యింకా వెనక్కు వురుకుతున్నారు-గజం వెనక నిలుచున్న "నల్లని వ్యక్తి"పై బడింది మహారాజుల దృష్టి. మహారాజాశ్చర్యచకితుడై, "సైనికులంతా బంగారు మొహరీలేరుకొనుచుండ నీ వొక్కడ విక్కడేల యుంటివి?" అని ప్రశ్నించెను.

"బంగారు మొహరీలు నా ఒక్కనికి వుపయోగిస్తవి. కానీ మీరు మా దేశాన్ని కాపాడుతున్నారు-ఇదిఅనలే కొండప్రదేశం. ఎక్కడైనా ఏదైనా అఘాయిత్యం చేయవచ్చు-నరువాతపశ్చాత్తాప పడితేమాత్రం ప్రయోజన మేముంది? నా ఒక్కని స్వలాభమునకై దేశ శ్రేయస్సును కాపాడే నాస్వామిని విడిచి ఎలా పోను? నాకు ఆమణులూ మాణిక్యాలూ వద్దు-నా ప్రభువు చల్లగా వుంటే అలాంటివి కోట్లు కోట్లాది ప్రజలకిస్తారు. వారంతా హాయిగా వుంటారు అన్నాడతను.

పద్మనందుని కళ్ళల్లో ఆనంద భాష్పాలు నిలిచాయి. తాను మహారాజనే సంగతి మరచి-అంబారినుండి దిగి తన మొదటి బంటును తాకినట్లుగా అతనిచేతిని తాకి నెమ్మదిగా అతని వీపు తట్టి 'సెభాష్' అని అంబారి ఎక్కాడు. "నేటినుండి నీవు నా బంటువు" అన్నాడు రాజు.

సైన్యం తిరిగి వచ్చింది సరివారంతో రాజు ముందుకు సాగిపోయాడు. "బంటును" చూచి మంత్రులు ముక్కు మీద వేలేసుకుని "వీడు గజదొంగ" అని నవినయంగా విన్నవించారు, మహారాజుకు—"దొంగలని భ్రమింప జేసే దొర" మందహాసంచేశాడు మహారాజు.

★



జరిగిన కథ :—

అది 1866 వ సంవత్సరం ప్రారంభం. సాగర గర్భంలో బ్రహ్మాండమైన జలజంతువేదో కనిపించిందనే వార్త ప్రపంచప్రజలను విభ్రాంతులను చేసింది. సముద్రంలో ప్రయాణంచేసే నౌకలకది ఇట్టే కనిపించి ఇట్టే మాయమయ్యేది. అమెరికా ప్రభుత్వం అబ్రహాం లింకన్ అనే యుద్ధనౌకను ఆ జలజంతువును వేటాడడానికి నియమించారు. అమెరికా ప్రభుత్వ నౌకాశాఖా కార్యదర్శి హాబ్సన్ ఫ్రెంచి ప్రకృతిశాస్త్రపరిశోధకుడు ప్రొఫెసర్ అరోనాను ఈ విజ్ఞానయాత్రలో పాల్గొనవలసిందని ప్రార్థిస్తాడు. అతడు వెంటనే దాని కంగీకరించి తన పరిచారకుడు కౌన్సిల్‌తో సహా ఓడ ఎక్కుతాడు. అబ్రహామ్‌లింకన్ క్రమక్రమంగా పసిఫిక్ ఆమహాసముద్రంలో ప్రవేశిస్తుంది. అది అలాగ కొంతదూరం ప్రయాణం చేసేసరికి కొంతదూరంలో సముద్రతీరంగాలమీద ఒక పెద్ద వెలుగుకనిపించింది. ఆ వెలుగు ఒక పెద్ద జలచరానికి సంబంధించినదై ఉండాలని నౌకాధికారులంతా ఊహించారు. నావ దానిదగ్గిరికి పట్టించి దానిమీద ఫిరంగిగుళ్ళవర్షం కురిపించారు. అబ్రహామ్‌లింకన్ తరవాత జరిగిన పోరాటంలో ఎందుకు పనికిరానిదై పోతుంది. ప్రొఫెసర్ అరోనా, కౌన్సెల్ నెడ్‌లాండులతో కలిసి ఒక జలాంతర్గామిలో ప్రవేశిస్తాడు. కొంతసేపటికి ఓడనావికులు వారికి సుష్టుగా భోజనం పెడతారు. తిరిగీ తము కన్నపానాలు రాలేదని అంతా మథనపడుతూంటే వారికి హఠాత్తుగా జలాంతర్గామి అధికారి హెచ్చరిక వినిపిస్తుంది. కెప్టెన్ నీమో ఇక ఆ ఓడలోనించి ఎవరూ బయటపడలేరని చెప్పి ప్రొఫెసరు అరోనాకు జలాంతర్గామి యంత్రాల రహస్యాలు తెలియజేస్తాడు. కెప్టన్ నీమో జలాంతర్గామి నడిపించేపద్ధతి అంతా ప్రొఫెసర్ అరోనాకు తెలియజేస్తాడు. పిమ్మట జలాంతర్గామి కిరువైపులా తెరచుకున్న అద్దాలలోనించి అద్భుతమైన సాగరగర్భ జలచరాలు కనిపిస్తాయి ఆ తరవాత జలాంతర్గామి సాగరగర్భంలోని క్రెస్పో ద్వీపానికి బయలుదేరుతుంది. తరవాత సాగరగర్భంలో క్రెస్పోద్వీపంలో వేట జరుగుతుంది జలాంతర్గామి వానికారో ద్వీపంమీదుగావెళ్ళి గిలోబ్బావాద్వీపానికి సమీపంలో నిలబడుతుంది. అరోనా అనుచరులతో కలిసి ఆ ద్వీపంలో ప్రవేశిస్తాడు. ముగ్గురు గిలోబ్బావాద్వీపంలో వేట ముగించుకొని వస్తూండగా హఠాత్తుగా ఒకరాయి వారిదగ్గర పడుతుంది. పిమ్మట కెప్టెన్ నీమో వజ్రాయుధంతో ఆటవికుల నందరినీ హడలగొట్టి వేస్తాడు క్రమంగా జలాంతర్గామి పగడాలదీవి చేరుకుంటుంది చనిపోయిన నావికునికొకనికి అక్కడ సమాధి ఏర్పాటుచేసారు. కెప్టెన్ నీమో మన్నారు సింధుశాఖలో ఒక పెద్దముత్యం సంపాదిస్తాడు పిమ్మట ఎంతో చాకచక్యంతో ఒక బెస్తవాని ప్రాణాలు సంరక్షిస్తాడు.

తరవాత నీమో ఒక చిన్న మీట నొక్కాడు. వెంటనే జమాజట్టీలవంటి నలుగురు నావికు లక్కడ ప్రత్యక్షమైనారు. కెప్టెన్ వారితో ఆ పెట్టె అక్కడినించి తీసుకుపోవలసిందని ఆజ్ఞాపించాడు. తరవాత నాకేసి తిరిగాడు.

"మీరీవేళ ప్రత్యేకంగా నాతో మాటాడవలసిన పని ఏమైనా ఉందా?" అని అడిగాడు. నేనతని ప్రశ్న అంతరార్థం గ్రహించుకొని

అనువాదం: "వినాయక"

అంతగా మాటలాడవలసిందేమీ లేదని చెప్పిచల్లగా అక్కడినించి జారాను.

అక్కడినించి కదిలివెళ్లానన్న మాటేగాని అప్పటినించీ నాకేమీ తోచలేదు. అదంతా ఎందుకు జరుగుతూందోనని అనేకవిధాలుగా మథనపడ్డాను

అంతలోనే జలాంతర్గామి మళ్ళీ సముద్రంమీదికి తేలిన సూచనలు

కనిపించాయి. జలాంతర్గామి నావ కూడా సముద్రంమీదికి వదిలిపెట్టిన చప్పుడు వినిపించింది. అప్పటికి నా కదంతా చాలావరకు అర్థమయింది. కెప్టెన్ బహుశః ఆ బంగారు ఇటికలన్నీ గ్రీస్‌ద్వీపావళిలోనివసిస్తున్న వారి కెవరికో పంపిస్తున్నాడన్న మాట! జలాంతర్గామి సముద్రం మీదికి తేలడము, నావ సముద్రం లోనికి విడిచిపెట్టడము అందు కోసమే జరిగి ఉంటాయని ఊహించాను.

తరవాత జలాంతర్గామి మళ్లీ సముద్రంలో మునిగిన సూచనలు కనిపించాయి.

ఆ మర్నాడు నేనదంతా పూస గుచ్చినట్లుగా నెడ్‌లాండ్‌కు, కౌన్సెలుకు చెప్పాను. వారిద్దరు అదంతా విని నాలాగే ఎంతో ఆశ్చర్యపోయారు ఆ బంగారం అంతా కెప్టెన్ నీమో ఎలాగ సంపాదించాడో! ఎంతగా తలబద్దలుకొట్టుకున్నా మాకేమీ అంతు చిక్కలేదు. అందులో ఏదో మహా రహస్యం ఇమిడిఉండాలని అనుకొన్నాము.

తరవాత నెడ్‌లాండ్, కౌన్సెలు తమతమ గదుల్లోకి వెళ్లిపోయారు.

కొంతసేపయిన తరవాత జలాంతర్గామి అంతా బాగా వేడెక్కిపోయినట్లనిపించింది. దానికి కారణమేమో బోధపడలేదు. జలాంతర్గామి ఎక్కడైనా అంటుకుపోతూందేమోనని భయం వేసింది తొందరగా కెప్టెన్ నీమో ఉన్నచోటికి వెళ్లాను. అతడు అప్పటికప్పుడే థర్మామీటర్ కేసి చూస్తున్నాడు నన్ను చూడగానే '42 డిగ్రీలు' అన్నాడు.

"ఈవేడి ఇంకా కొంచెం పెరిగిందంటే మనమింక భరించలేం!" అన్నాను.

"ఇందులో మనం చేసేదేమీ లేదు!" అన్నాడు కెప్టెన్.

"అదేమిటి అలాగంటున్నారు! ఈ వేడి తగ్గించడానికి వీల్లేదా?"

"వీల్లేదు."

"ఎందుచేత?"

"అది పైనించివచ్చిన వేడి!"

"అంటే?"

"అంటే ఏమీ లేదు. మనమిప్పుడు కళపెళా కాగేనీటిలో ప్రయాణంచేస్తున్నాము. ఆ నీరంతా గంధకపు గనులమూలంగా అలాగ కళపెళా కాగిపోతూంది. ఆ నీటి గుండం దాటిపోయేదాకా మనకీ వేడి తప్పదు."

తరవాత కెప్టెన్ నీమో మీట నొక్కి-అద్దాలు తెరిచాడు. నేనా అద్దాలలోనించి ఆవేడి నీటిగుండం అంతా పరిశీలించి చూచాను. సముద్రం కళపెళ కాగిపోతూ పొగలు, సెగలు చిమ్ముతూంది.

తరవాత మానౌక ఆ వేడినీటి గుండం దాటిపోయింది. కెప్టెన్ నీమో మాకందరికీ అనతిదూరంలో గ్రీస్‌ద్వీపావళి చూపించాడు. ఆ ద్వీపావళి తిలకిస్తూంటే నా మనస్సులో ప్రాచీన గ్రీస్ వైభవం అంతా ఒక్కసారిగా కళ్ళఎదుట జరుగుతున్నట్లుగా మెరిసింది.

23

మధ్యధరాసముద్రం

తరవాత మా జలాంతర్గామి గ్రీసు ద్వీపావళి దాటి మధ్యధరా సముద్ర మధ్యంలోనించి ప్రయాణం సాగించింది.

మధ్యధరాసముద్రంలో ప్రవేశించగానే కెప్టెన్ నీమో బాగా చిరచిరలాడడం మొదలుపెట్టాడు. అతనికా సముద్రం అంటే బొత్తిగా ఇష్టం లేదు. కారణం ఎవరికీ తెలియదుగాని ఆ ప్రాంతాలలో అతనికెలాంటి దుఃఖస్మృతులు జ్ఞాపకం వచ్చాయో ఎవరు చెప్పగలరు?

కౌన్సెలు జలాంతర్గామి మధ్యధరా సముద్రంలో ప్రవేశించినప్పటినించీ చాలా ఉత్సాహంగా ఉన్నాడు. అక్కడ కనిపించినన్ని చిత్ర విచిత్రమైన చేపల జాతులతని కింకెక్కడా కనిపించలేదు. అతడవ్వన్నీ జాగ్రత్తగా పరిశీలించాడు. వెంటనే వర్గీకరణ కూడా ప్రారంభించాడు.

మా జలాంతర్గామి క్రమక్రమంగా ఆల్జీరియా తీరానికి జేరుకుంది. ఆ తీరంలో ఎన్నెన్నో నౌకలు సముద్రం పాలైపోయాయి. ఆ ప్రాంతంలో ఇట్టే గాలివానలు లేస్తాయి. ఇట్టే తగ్గిపోతాయి. ఆలోగా ఎన్నెన్నో ఓడల సముద్రంలో మునిగిపోతాయి.

జలాంతర్గామి బాగా నీటి అడుగునించి సాగిపోతుంటే నాకా మునిగిన ఓడల తెరచాప కొయ్యలన్నీ స్పష్టంగా కనిపించాయి.

క్రమంగా మా జలాంతర్గామి జిబ్రాల్టర్ జలసంధి దాటి అట్లాంటిక్ మహాసముద్రంలో ప్రవేశించింది.

కాని ఆ ప్రాంతంలో ఎన్నెన్ని ఓడలు సముద్రంలో రాళ్ళగుట్టల పాలైపోయాయి! ఎంతమంది ప్రయాణీకులు సాగర జలసమాధిలో కన్నులు మూశారు! అది తలుచుకుంటే నా ఒళ్ళు జలదరించింది.

జలాంతర్గామి అట్లాంటిక్ సము

ద్రంలో ప్రవేశించగానే నేనొక్క నిట్టూర్పు విడిచిపెట్టాను.

అట్లాంటిక్ మహాసముద్రం రెండుకోట్ల 50 లక్షల చదరపుమైళ్ల వైశాల్యం గలిగిన జలప్రదేశం. దాని పొడవు తొమ్మిదివేలమైళ్ళు! వెడల్పు రెండువేల 7 వందలమైళ్లు. నేనా సముద్ర వైశాల్యం ఊహించుకుంటూ నా గదిలోనికి వెళ్ళిపోయాను. కొంతసేపటికి నెడ్ లాండ్ కౌన్సెలు లిద్దరూ అక్కడికి జేరుకొన్నారు నెడ్‌లాండ్ మధ్యధరా సముద్రంలోనే జలాంతర్గామి లోనించి పారిపోయి బైటపడాలని అనుకొన్నాడు. కాని అతని సంకల్పం నెరవేరలేదు.

అందుచేత అతడింకా బాగా దిగులుగానే ఉన్నాడు. నేను మా గదితలుపులన్నీ బిగించాను. మేము ముగ్గురము కొంతసేపు పలకకుండా ఒకరొకరికేసి చూస్తూ కూర్చున్నాము.

కొంతసేపటికి నేనందుకొన్నాను:

"నెడ్‌లాండ్! నీవేదో దిగులు పడుతున్నావు గాని జలాంతర్గామి సాగరగర్భంలో అంత తొందరగా వెళ్ళిపోతుంటే అందులోనించి బయటపడడం మాటలతో పని గాదు. తెలిసిందా?"

నెడ్‌లాండ్ పళ్లు పటపటాకొరికాడు తనదృఢ నిశ్చయం ఇంకా విడిచిపెట్టిన జాడ ఏమీకనబడలేదు.

నేను మళ్లీ అన్నాను

"నెడ్‌లాండ్! నీవు అనవసరంగా కంగారుపడుతున్నావు. మాజలాంతర్గామి క్రమక్రమంగా పోర్చుగల్ తీరంవైపు సాగిపోతూంది. మనకు ఫ్రాన్సు ఇంగ్లండు దేశాలు బాగా దగ్గిర పడ్డాయి. అందుచేత త్వరలో మనందరికి మంచిఅవకాశమే దొరక వచ్చును. కొంచెం ఓపిక పట్టు!"

నెడ్‌లాండ్ లాగే కొంత సేపటి వరకు నాకేసి చూసి పెదవులు కదిపాడు:

"ఏమైనా సరే! ఈవేళ రాత్రే మన మిందులోంచి ఇవతల పడాలి."

నేనా మాట విని త్రుళ్లిపడ్డాను. మొట్టమొదటగా నేనతడంత దూకుడుగా మాట్లాడతాడని అనుకోలేదు. నాకెంతసేపటికి నోట మాట పెగల్లేదు

అంతలోనే నెడ్‌లాండ్ మళ్లీ అందుకొన్నాడు:

"మనం అంతా ఏదో ఒక అవకాశం చేజిక్కగానే ఇందులోనించి పారిపోవాలని అనుకొన్నాముగదా! అందులో ఇక మార్పేమీ లేదు. ఈవేళ రాత్రి 9 గంటలకే అది జరిగిపోవాలి."

"అయితే సముద్రం బాగా అల్లకల్లోలంగా ఉంది మరి!" అన్నాను.

"అయినా సరే! మనం తెగించి తీరాలి! సాహసించలేని వారికి స్వాతంత్ర్యం రావాలంటే ఎలాగ వస్తుంది?"

తరవాత నెడ్‌లాండ్ అక్కడినించి వెళ్లిపోయాడు, గాని నేనావిషయమే ఆలోచిస్తూ కూర్చున్నాను. నెడ్‌లాండ్ చెప్పిన దానిలో కొంత సబబు లేకపోలేదు.

అంతలోనే నాటిలస్ సాగరగర్భం లోపలికి వెళ్ళిపోయింది. నేనిక కెప్టెన్‌నీమోకంటబడ దలుచుకోలేదు. నెడ్‌లాండ్‌తో బాటే పారిపోవాలని అనుకొన్నాను కాని జలాంతర్గామిలో సేకరించిన అమూల్యవస్తు సంపద చూస్తూంటే నాకది విడిచిపోవాలని బుద్ధి పుట్టలేదు. కాని ఏమి చెయ్యడం! తప్పదు. జలాంతర్గామి విడిచిపెట్టి పారిపోయి తీరాలి. అంతకంటె వేరే గత్యంతర మేమీ లేదు.

నాభోజనం యథాప్రకారంగా నాగదిలోకే వచ్చింది. సుఖంగా కడుపునిండా భోజనంచేసి మళ్లీ ఆలోచనలో పడ్డాను. తరవాత వరసగా ఎనిమిది గంటలు కొట్టిన చప్పుడు వినబడింది ఇక మేమిక్కడినించి ఒక గంటలోనే పలాయనం చిత్తగించాలన్న మాట!

నేనుసాగరగర్భంలో ప్రయాణం చేయడానికి వీలైన దుస్తులన్నీ వేసుకొన్నాను చెవి గదిగోడ కానించి శ్రద్ధగా విన్నాను. ఇంక కొన్ని నిమిషాలలోనే నాకూ జలాంతర్గామికీ ఋణం తీరిపోతున్నదన్న మాట!

నేను ప్రతీక్షణము నెడ్‌లాండ్ సంజ్ఞకోసం ఎదురు చూస్తున్నాను. నాగుండె కొట్టుకుంటున్న చప్పుడు స్పష్టంగా వినబడింది.

అంతలోనే నాటిలస్ హఠాత్తుగా ఆగిపోయిన చప్పుడు వినబడింది. సముద్రం అట్టడుగు నేలపై జలాంతర్గామి నిలబడి ఉన్నదన్న మాట! ఎంతసేపటికీ నెడ్‌లాండ్ వ్యవహారమేమీ తేలలేదు.

క్రమక్రమంగా నా కంగారెక్కువై పోయింది. కొంపతీసి నెడ్‌లాండ్ కెప్టెన్ నీమోకు దొరికి పోయాడా?

నేను నెమ్మదిగా నెడ్‌లాండ్ దగ్గరికు వెళ్ళి ప్రస్తుతాని కతని ప్రయాణం కట్టిపెట్టివెయ్యడమే మంచిదని సలహా ఇద్దామని అనుకొన్నాను.

అంతలోనే తలుపు తోసుకొని కెప్టెన్ నీమో లోపలికి వచ్చాడు. వస్తూనే ఎంతో ఆప్యాయంగా నాతో ఇలాగన్నాడు.

"ఇదిగో! మీకోసమే ఎదరు చూస్తున్నాను. అన్నట్టు మీరు స్పెయిన్ దేశం చరిత్ర ఏమైనా చదివారా?"

"అంత బాగా తెలియదు." అన్నాను

"అయితే మీకా దేశచరిత్రలో జరిగిన ఒక అత్యద్భుత విషయం తెలియ చేస్తాను. వినండి!"


అని కెప్టెన్ నీమో నెమ్మదిగా ఒక సోఫామీద కూర్చున్నాడు: నేనుకూడా వెళ్ళి అతని ప్రక్కనే కూర్చున్నాను

"ప్రొఫెసర్! మీరు నేను చెప్పేదంతా శ్రద్ధగావినండి! దీనిలో మీ కెన్నెన్నో విషయాలు తెలుస్తాయి." అన్నాడు నీమో!

నేను మొట్టమొదటగా "మేము పారిపోయే సంగతి ఇతడేమైనా పసిగట్టాడా?" అని ఎంతో కంగారు పడ్డాను

అయితే అతడు చెప్పేదంతా జాగ్రత్తగా వినాలనే ఆసక్తితో అలాగే కూర్చున్నాను.

—ఇంకా ఉంది.



అడవిలో అపరాధ పరిశోధన

(గత సంచిక తరువాయి)

భల్లూకరావు ఒక కుప్పిగంతు వేసి ఆనందంతో "అవును అవును! ఎంత జ్ఞాపకం ఉందోయ్ బావా నీకు?...కాగా ఎంత చక్కగా ఆ చోకీ తీస్తున్నావ్?"...అదీ ఎక్కడకూ వెళ్ళకుండ!" అన్నాడు.

జంబుకేశం ఉప్పొంగిపోయి "మరేమిటనుకున్నావ్ బుద్ధిబలమంటే?...ఇంతకూ యీ పనంతా ఆ గుంటవెధవ హనుమంతయ్యదే! వాడికి మకరయ్యా, శిలీముఖ నేర్పి పంపించి ఉంటారు! తినడానికి తెచ్చుకున్న పండ్లలో ఒకదాన్ని యిలా వాడు కొరికి పారేసిఉంటాడు!" అన్నాడు.

"నిజంగా అలానే జరిగిఉంటుంది! కాని యీ పండు గనుక్కాతే వేసి ఉంటాడని దాఖలా ఏమిటి?" అని భల్లూకరావు అనుమానం వెలిబుచ్చాడు!

జంబుకేశం నవ్వి అన్నాడు—

"నువ్వీ ప్రశ్న వేస్తావనుకున్నాను!...చూడు! ఈ పండు నిన్న సాయంత్రమే తీసి ఉండకపోతే యింత తాజాగా ఉండదు!..."

"సరి సరి!...యిప్పుడంతా ఋజువై పోయింది!...మనం యీ క్షణమే వెళ్ళి హనుమయ్యను నాలుగు తగలనిచ్చామంటే గుట్టు బయటపడుతుంది!"

"ఆ తొందరే వద్దన్నాను!...ఇంకా కొంత ఆ చోకీతీసి అప్పుడు పట్టుకున్నామంటే బావుంటుంది!"

"ఇంకేం ఆ చోకీ తీయాల్సి ఉంటుంది?"

"సాయంత్రం చీకటిపడ్డాక మన యిద్దరం శిలీముఖ ఇంటికి వెళ్ళాలి! అక్కడ వాళ్ళు ఆడుకొనే మాటల్లో మనకు పనికివచ్చేవి ఏమైనా ఉంటవేమో చూడాలి! తరవాత కార్యక్రమం ఆలోచించాలి!"

* * *

ఆ సాయంత్రం చీకటిపడ్డ తరువాత జంబుకేశం, భల్లూకరావు శిలీముఖ యింటికి చేరుకున్నారు!

గోదావరి ఒడ్డున ఉన్న పెద్ద మర్రిచెట్టుమీద శిలీముఖ యిల్లు కట్టుకొని ఉన్నది. చాల రోజుల వరకు ఆమె, ఆమె తమ్ముడు హనుమయ్యా ఆ యిద్దరే ఆ యింట్లో వుంటుండేవారు ఇప్పుడు మకరయ్యతో స్నేహం కలిసినప్పటి నుంచీ, ఆ ముగ్గురూ రాత్రి పూట చెట్టు మొదట్లో గుహలాంటి పెద్ద తొఱ్ఱలో ఉంటున్నారు.

జంబుకేశం, భల్లూకరావు ఊడల్లోనుంచి, మెల్లిగా తొఱ్ఱ దగ్గరకు చేరుకున్నారు. లోనించి మెల్లిగా యిలా వినవచ్చింది.

"అక్కా! నాకో ఉంగరం యివ్వవూ?" హనుమయ్యా అన్నాడు.

"ఇప్పుడు కాదురా...కొన్నాళ్లు పోనీ!" శిలీముఖ జవాబిచ్చింది.

"ఉఁహుఁ...నాకిప్పుడే కావాలి!" అంటూ మారాం పెట్టాడు హనుమయ్యా.

"ఇప్పుడొద్దురా వెధవా!...అది కాని పెట్టుకొని బడికి వెళ్ళావంటే కొంప మునిగిపోతుంది!" అని శిలీముఖ గద్దించింది!

"పోనిద్దూ శిలీ! గుంట వెధవ సర్దాపడుతున్నాడు! ఒకటి వాడి ముఖాన పారేస్తే సరి! అన్నాడు మకరయ్యా.

"మీకేం మతిపోయిందా ఏమిటి?...అవి తెచ్చి యింకా ఇరవై నాలుగు గంటలైనా కాలేదు... అప్పుడే బయటపెట్టి వేస్తే ఏమవుతుందో తెలీదా?" అన్నది శిలీముఖ రూక్షంగా.

"లేదక్కా! నేను దాన్ని పెట్టుకొని బడికి వెళ్ళనే! ఇంటిదగ్గరే పెట్టుకుంటాను!" గునుస్తూ హనుమయ్యా అన్నాడు

"నోరుమూసుకు పూరుకుంటావా...తోకపట్టుకొని ఏట్లోనికి విసిరేయమన్నావా వెధవా?" అని శిలీముఖ గద్దించింది.

హనుమయ్యా కిక్కురుమనకుండా పూరుకున్నాడు. తరువాత వాళ్ళ మాటలు వినిపించలేదు!

విన్నమట్టుకు చాలుననుకొని జంబుకేశం, భల్లూకరావులు ఆనందంతో గంతులువేసుకుంటూ ఇండ్లకుపోయారు

మర్నాటి ఉదయాన ఆయిద్దరూ మకరేశ్వరి యింటికి వెళ్ళి, తాము సేకరించిన విషయాలు విస్తరించారు. మకరేశ్వరి తన ఆస్తి అప్పుడే దొరికి పోయినట్టు ఆనందించింది!

"నాయనా జంబూ! నువ్వెలాగైనా తెలివైనవాడివి! నువ్వూ, మీ బావ భల్లూ చేసిన ఉపకారానికి నేను ఎల్లకాలం కృతజ్ఞతతో వుంటాను. మిగిలిన ఆ కొరదాది కూడ పూర్తి చేశారంటే మహా పుణ్యం ఉంటుంది!" అన్నది మకరేశ్వరి.

ఈమాత్రానికేమిటి పిన్నీ!... కష్టాలందరికీ వస్తాయి!...ఇవ్వాళ నీకొచ్చింది. రేపు మాకొస్తుంది!... అయినా ఆ శిలీముఖి...ఆ హనుమయ్యా ఇంత అఘాయిత్యానికి ఒడిగట్టుకుంటారని అనుకోలేదు!" అన్నాడు జంబుకేశం!

"వెధవలు వేలెడంతేసి లేరు... కాని కొంపవూడదీసేశారు. అయినా యిల్లు అలకగానే పండుగైపోలేదు!.. వీళ్ళను ఒక్కొక్కరినీ, ఒక్కొక గుద్దుతో "హరీ" మనిపించకపోతే నా పేరు భల్లూకరావు కాదు! మాది జాంబవంతుడు వంశం!... ఏంవిటనుకున్నారో చచ్చు దద్దమ్మలు!" అన్నాడు భల్లూకరావు ఛాతీ విర్చుకుంటూ.

"బావా!...ఒకరినంటే ఏం లాభం?...మీ మావయ్యా సలహా మీదనే యిదంతా జరిగింది!...లేకపోతే యింతకాలం లేనిది యిప్పుడెందుకిలా అవుతుంది?" అన్నది మకరేశ్వరి

జంబుకేశం కాస్త ఆలోచించి తొందరపడితే లాభం లేదు బావా! కాస్త నిదానంమీద పని చేస్తే పిన్ని ఆస్తి దొరికిపోతుంది...పైగా చిన్నాన్నను కూడా ఆ ముండ పట్టునుంచి తప్పించడమవుతుంది!... లేదూ అంటే ఆ అక్కా-తమ్ముడూ పరారీ అయిపోతారు! పోయిన ఆస్తి మరి దొరకదు!" అన్నాడు.

"ఏదో బాబుల్లారా! అంతా సవ్యంగా నడిచిపోయేలానూ, మన ఆస్తీ, మన మనిషీ మన యింటికి చేరిపోయేలానూ మీకూ ఏ కష్టమూ నష్టమూ కలుగకుండా వుండేలానూ, చూడండి!" అన్నది మకరేశ్వరి గట్టిగా నిట్టూర్చి!

'పరవాలేదు పిన్నీ! ఎవరికీ ఏ యిబ్బందీలేకుండానే అంతా చక్కగా ఫలించేటట్లు చేయడమవుతుంది! నువ్వుమాత్రం బెంగ పెట్టుకోకుండా ఉండూ! రేపీపాటి వేళకు చిన్నాన్నా, ఆస్థి యింట్లో పడేట్టు చేస్తాం!" అన్నాడు జంబుకేశం.

ఆ మధ్యాహ్నం వాళ్ళిద్దరూ అడలోనికివెళ్ళి ముందు కార్యక్రమం గురించి ఆలోచించారు! కొంత తర్జనభర్జన లైనతరువాత జంబుకేశం యిలా అన్నాడు—

"మన కీపనిలో కొండచిలువ కొడుకు అజగరరావూ, ఏనుగు తమ్ముడు, దీర్ఘదంతుడూ సాయపడాల్సి ఉంటుంది...రాత్రి ఎనిమిది కానిది శిలీముఖి, హనుమయ్యా చెట్టు దిగువ తొర్రలోనికి రారు! అంతవరకూ చెట్టుమీది యింట్లో వుంటారు మకరయ్యకూడ నది నుంచి అప్పుడే వస్తాడు...మనం చేసుకోవాల్సిన ఏర్పాట్లన్నీ అంతకుముందే చేసుకోవాలి!"

"బావుంది కాని-అజగరరావూ, దీర్ఘదంతుడూ మనకు సాయపడతారా?" అన్నాడు భల్లూకరావు అనుమానంతో.

"తప్పక సాయపడతారు!... ఒకవ్వుడు సాయపడకపోతే మరొకరి కాళ్లు పట్టుకుందాం!...ఎప్పుడైనా సమయమొస్తే మనమూ వాళ్ళకు సాయపడం!...వాళ్ళు ఎంత గొప్పవాళ్ళయితే ఏం?... కిందటిసారి చూడవూ మహారాజ గారైన కేసరివర్మ వలలో పడిపోతే, వేలెడంత చుంచూబాయి ఎలా సాయపడి ప్రాణాలు కాపాడిందో?" అన్నాడు జంబుకేశం!

వెంటనే ఆ యిద్దరూ బయలుదేరి అజగరరావు, దీర్ఘదంతుల దగ్గరకు వెళ్ళారు. జరిగిన వృత్తాంతం చెప్పి, వాళ్ల సాయం కోరారు! అజగరరావు, దీర్ఘదంతులు పరమ హర్షంతో సాయంచేయడానికి ఒప్పుకున్నారు.

తరువాత, ఆ రాత్రి ఆ నలుగురూ ఎవరెలా ప్రవర్తించాలో, చక్కగా కూడబలుక్కున్నారు!

సాయంత్రమైంది! చీకట్లు నాల్గు మూలలా కమ్ముతున్నాయి.

అజగరరావు మెల్ల మెల్లగా ప్రాక్కుంటూ, మఱ్ఱితొర్రలో దూరి, మండిగం వేసుకొని కూచున్నాడు! దీర్ఘదంతుడు ఒక వెదురుపొద చాటున పొంచిఉన్నాడు! జంబుకేశం, భల్లూకరావు ఊడలమధ్య దాక్కొని అంతా గమనిస్తున్నారు!

రాత్రి ఎనిమిదైంది. శిలీముఖీ, హనుమయ్యా అరటిపండ్లూ, పనస తొనలూ, కొబ్బరి ముక్కలూ, సపోటాపండ్లూ బాగా మెక్కి, పుట్టతేనె తాగి, కొన్ని పండ్లూ, కొంత తేనె మకరయ్యకోసం పట్టుకొని చెట్టుదిగి, తొర్రలోనికి వెళ్ళారు!

★ అడవిలో అపరాధ పరిశోధన ★

ముందుగా హనుమయ్య ఉన్నాడేమో, తొర్రలో దిగి దిగటంతో ఏదో మెత్తగా అతని పాదాలకు తగిలింది!

"అక్కా!...ఏదిటో దిగువ... మెత్తగా ఉందే" అన్నాడు భయంతో

"ఏమిటి బావా సిగ్గోల పిరికి వెధవా?" అంటూ శిలీముఖి దిగింది

వెంటనే అజగరరావు ఉవ్వెత్తున లేచి, ఆ అక్కా తమ్ముళ్ళను తన పొడవాటి శరీరంతో చుట్టివేశాడు!

అదే సమయంలో, మకరయ్య నదినుంచి ఒడ్డుకు వచ్చి, వెనుదుపాద సమీపించేసరికి, దీర్ఘదంతుడు అతణ్ణి తొండంతో చుట్టబెట్టి మీదికెత్తాడు!

అక్కడ తొర్రనుంచి శిలీముఖి హనుమయ్యల ఏడ్పులూ, ఇక్కడ మకరయ్య పెడబొబ్బలూ, ఆ అడవి అంతా ప్రతిధ్వనించిపోయాయి!

ఆ గందరగోళం విని, జంబుకేశం, భల్లూకరావులు తమ పాచిక పారిందని ఆనందిస్తూ ఒక్క ఉదుటున మర్రిచెట్టు దగ్గరకు వచ్చారు!

దీర్ఘదంతుడు మకరయ్యను దిగువకు దించి, ముందరిపాదం అతని వీపుమీద మోపి, అదిమిపట్టి నిల్చున్నాడు! తరువాత అజగరరావు, శిలీముఖి హనుమయ్యలను బంధించి తెచ్చాడు!

ఆపైని విచారణ జరిగింది. మొదటిలో శిలీముఖి, హనుమయ్యా తమకేమీ తెలియదని వంద ప్రమాణాలు చేశారు. కావలాస్తే యిల్లు సోదా చేసుకోమన్నారు!

అప్పుడు జంబుకేశం తొర్రలోనూ, భల్లూకరావు చెట్టుమీది యింటిలోనూ గాలించి వెదికారు. ఎక్కడా ఏమీ కనిపించలేదు. 'ఇది కాదురా' అని ఆ నలుగురూ నాలుగు రకాలుగా ఆ అక్కా తమ్ముళ్ళ వీపులు విమానం మోత మోయించారు! దానితో ఒళ్ళు దులుపుకుంటూ వాళ్ళు నిజాన్ని బయటపెట్టారు!

ఆ బంగారం, వెండి, పట్టు బట్టలూ కలిపి మూటకట్టి, ఆ చెట్టు కొమ్మల మధ్య ఉన్న చిన్న తొర్రలో ఉంచినట్టు చెప్పారు.

వెంటనే భల్లూకరావు చెట్టు ఎక్కి, ఆ తొర్రనుంచి ఆ మూటను పట్టుకొచ్చాడు!

జంబుకేశం ఒక్క పరుగున వెళ్ళి మకరేశ్వరినీ, మకరాంబనూ పిలుచుకొచ్చాడు!

వాళ్ళ ఆస్తి దమ్మిడీల్తో సహా జంబుకేశం భల్లూకరావులు మకరాంబకు ఒప్పజెప్పారు! శిలీముఖినీ, హనుమయ్యనూ ఆ అడవినుంచి తరిమివేసి, తిరుగా వాళ్లు ఏనాడైనా ఆ అడవిలో కనిపిస్తే ప్రాణాలు తీసివేస్తామని ఆజ్ఞాపించారు! మకరయ్యను తలో చివాటూ పెట్టి, ఇక మీద అలాంటి పాడుపనులు చేయవద్దని బుద్ధిచెప్పారు!

మర్నాడు మకరేశ్వరి పెద్ద విందు చేసి, తనకు సాయపడ్డ జంబుకేశానికీ, భల్లూకరావుకూ బంగారం కడియాలూ, పట్టుపంచలూ యిచ్చి గౌరవించింది! అజగరరావుకు, దీర్ఘదంతునకు బంగారం ఉంగరాలు బహూకరించింది!

విందుకొచ్చిన పెద్దలంతా జంబుకేశానికీ భల్లూకరావుకూ "అడవిలోని అపరాధ పరిశోధకులు" అన్న బిరుదాన్ని యిచ్చారు!

తరువాత కొంతకాలానికి భల్లూకరావుకూ మకరాంబకూ గొప్పగా వివాహం జరిగినట్టు పత్రికల్లో పడింది! ★

వనితా లోకం

ఆంధ్రమహిళల నగలమోజు

"ఆడవాళ్ల అలంకరణ పూర్తయే సరికి ప్రొద్దుగూకుతుంద"ని మగవాళ్లంటారు కాని, వాళ్లూ నిల్చున్నపాటుగా బయటికి బయలుదేర లేరు. కాకపోతే, కొందరు స్త్రీలు ఆలస్యం చేసినట్లే, కొందరు పురుషులు అర నిమిషంలో పూర్తి చేసుకొనేవారు ఉంటారు. అలంకరణతో స్త్రీలకయినా, పురుషులకయినా సహజ సౌందర్యం ఇనుమడించేమాట వాస్తవం. దీనికి జాతి మత భేదాలు లేనట్లే స్త్రీ పురుష వ్యత్యాసాలూ లేవు; వయః పరిమాణం కూడా లేదు. దేశనాగరికతను, వ్యక్తినాగరికతను కాలమానపరిస్థితులు పరిగ్రహిస్తవి; తద్వారా అవి ఒక ప్రమాణంగా నిలుస్తుంటవి.

అలంకరణకు కొన్ని ద్రవ్యాలు, కొన్ని పరికరాలు అవసరం. వాటి సహాయంతో దిద్దుకొని, దేహాన్ని అలంకరించుకోవాలి. మొఘల్‌కాలంలో పూర్వం రాజులు, రాణులు ధనవంతులు పన్నీట జలకమాడేవారు అందుకు కొన్ని వేల గులాబీలు సేకరించవలసి వచ్చేది. మందార నూనెలతో తల అంటుకునేవారు. స్త్రీలు కాళ్లకు లత్తుకను పారాణిగా పెట్టుకొనేవారు; చేతిగోళ్లకు గోరంటాకు, పళ్లకు దాదన ఉపయోగించేవారు. పెదవులకు తాంబూలమే రంగు వేసేది. మెరుగు

★

సాలీనా ఐదున్నర కోట్ల ఖరీదుచేసే వెండి బంగారాల కొనుగోలు

★

పూతలకుగాను ముఖానికి పచ్చ మీగడలు వాడుకొని, నలుగుపిండి ఉపయోగించేవారు. కళ్లనిండా కాటుక పెట్టుకొని, నుదుట కస్తూరి తిలకం దిద్దుకొనేవారు. చందనంతో దేహమంతా పూతలు పూసుకొనేవారు.

ఇల్లిందల సరస్వతీదేవి

అలంకరణకై పూసవ్వలు దేహమంతా పచ్చబొట్లు పొడిపించుకొనేవారు. చిత్రవిచిత్రమైన బొమ్మలు, దేవతావిగ్రహాలు ముగ్గులు దేహమందంతటా పొడిపించుకొనేవారు. ఈ విధమైన అలంకరణ ఈ నాటికీ కొన్ని జాతులలో ఉన్నది.

ఆభరణాల మోజు

స్త్రీలు అలంకారప్రియులు. ఆడవాళ్లకు ఆనాటినుంచే ఆభరణాలంటే ప్రాణమే. నాగరికత మొదలకపూర్వం, మానవుడు పచ్చిమాంసం తింటూ, చెట్లక్రింద పుట్టల ప్రక్కన నివసించేకాలంలో కూడా, స్త్రీ తన చేతులనూ మెడనూ పూలదండలతో అలంకరించుకొనేది. తలలో పచ్చిపువ్వులు తురుముకొనేది. కొమ్ములతో, దంతముతో ఆభరణాలు తయారుచేసుకొని అలంకరించుకొనేది. ఈ నాటికీ కోయజాతులలోను, చెంచువారిలోను స్త్రీలు మెడనిండా పూసలపేర్లు, గవ్వలపేర్లు వేసుకుంటారు. ప్రాచీనకాలంలో, జాతి నాగరికత చెందిన తరువాత, ధనవంతుల ఇళ్లల్లో, వెండి బంగారు నగలను ధరిస్తూ ఉండేవారు. సామాన్యుల ఇండ్లలో వెండితో చేసిన ఆభరణాలు పాదాలకు, పసిడితో చేసినవి మెడకు చేతులకు నడుముకు ధరించేవారు. రాణులు, జమీందారిణులు ఆపాదమస్తకమూ సువర్ణాభరణాలనే ధరించేవారు. ఈ ఆభరణాలు కాలపరిస్థితులనుబట్టి మార్పుచెందుతూ వచ్చినా ప్రధానమయిన నగల రూపం మాత్రం ఏ కొద్దిమార్పులతోనో ఒకవిధంగానే

నగల మోజు

ఉన్నట్టు కనబడుతుంది. నడుముకు ధరించే ఒడ్డాణము, మెడలో ధరించే హారాలు, దండలు, చేతిగాజులు, ఉంగరాలు కొద్ది స్వరూపభేదాలతో ఆనాటినుంచీ ఒకవిధంగానే ఉన్నాయి.

పెళ్లిసమయంలో...

స్త్రీలకు వివాహంకాకపూర్వం 'బాలతొడుగు' కన్నవారే అమరుస్తారు. వివాహకాలంలో వరుని ఆయురారోగ్యాభివృద్ధికై అతడి తల్లిదండ్రులు, తదితరులు ఆశీర్వదించి ఇచ్చిన ఆభరణాలను వధువు అలంకరిస్తుంది. ఆ అలంకారాలతో తన సౌందర్యాన్ని ఇనుమడింపచేసుకొన్న వధువు, వరుని ఆకర్షించి, మితిలేని ఆనందాన్ని కలిగించి, అతడి ఆయుర్దాయాన్ని పెంచకలుగుతుందన్న విశ్వాసంతో, ఈ పద్ధతి ఆచారమయింది. ఈ దృష్టితోనే కన్యతలిదండ్రులు కొందరు ఆభరణాల విషయమై ఖండితంగా మాట్లాడుతారు. ఈ నగల ప్రశంసలేని వివాహాలు కట్నంలేని పెళ్లిళ్లవలెమాత్రం ఈ కాలంలో బహు అరుదుగాగాని ఉండవు.

కొన్ని వివాహాలలో వరకట్నమెంతో వధువుకు ఆభరణాల నిమిత్తం అంత మొత్తాన్నీ వ్యయపరచడం జరుగుతుంది. కాని, ఇటువంటి వివాహాలు అల్పసంఖ్యకలవి. కొన్ని వివాహాలలో వరకట్నంలో సగభాగం, కొన్నిటిలో నాలుగవ వంతు వధువుకు నగలకోసం కేటాయించడంకూడా వుంటుంది. ఇంతవరకు స్త్రీలకు ఆర్థిక స్వాతంత్ర్యం, ధనార్జనా లేకపోవటంచేత, వారి పరంగా ఉన్న ధనం ఆభరణాల రూపంలోనే ఉండేది. ఆభరణాలన్నీ స్త్రీ ధనం క్రింద పరిగణించేవారు. వాటిమీద స్త్రీలకు దానవిక్రయాధికారాలు ఉండేవి. ఈ దృష్టితోనేకాక, వాటిపై ఉండే సహజమయిన ప్రీతితోను స్త్రీలు ఆభరణాలను యథాశక్తిగా చేయించుకుంటూ ఉండేవారు. ఈ నగలు సంసారాలను, యెటువంటి ఆర్థిక సంబంధమైన ఇబ్బందులు వచ్చినా, ఆదుకొనేవి. భార్యల నగలతో, తలుల నగలతో విద్యార్జన చేసినవారు అనేకులున్నారు; విదేశాలలో ఉన్నత విద్య నభ్యసించినవారు కూడా వున్నారు. ఈ నగల ప్రశంస కుటుంబపు ఆర్థిక పరిస్థితుల ననుసరించే సాగుతూ ఉంటుంది.

ఎప్పటికప్పుడు కొత్త నగలు

కలిగినంతలో ఏర్పరచుకొన్న నగలతో కాలానుగుణంగా దిద్దుకొని కొందరు వనితలు తమ అలంకరణను ముగించుకుంటారు. కాని కొందరు ఉన్న ఏ ఒకటో రెండో నగలతో

తృప్తి చెందలేరు. వారికి కొత్త కొత్త నగల మీద ఆశలు రేకెత్తుతూ ఉంటాయి అధునాతనంగా తయారైన నమూనాలు అతి వేగంగా సేకరించి ధరించాలని ఆత్రపడే వనితలలో కొన్ని సంతృప్తిపరచటానికి అనేక వర్తకులు పరదేశాలనుండి క్యాటలాగులు, డిజైనులు తెప్పించి తెల్లవారేసరికి తయారుచేసి "షోకేసుల"లో పెట్టుతున్నారు కొంతమంది శిల్పులను డిజైనులు తయారు చేయటానికి నియమిస్తున్నారు వాటిలో పరిశోధనలు చేయిస్తున్నారు. ఏనాటి కానాడు సరికొత్తగా చలామణీ అయే వాటిని వేగంగా సేకరించి, ఉపయోగించి సమాజంలో పేరు పొందాలని ఉబలాటపడే వారిలో కొన్ని, అతి వేగంగా కలుగుతున్న మార్పులనూ కనిపెట్టి వ్యాపారస్థులు కూడా అతి చురుకుగానే కృషి చేస్తున్నారు; మిలమిలా మెరసిపోయే ఆభరణాలతో కన్ను చెదిరేటట్లుగా విక్రయశాలలను అలంకరించి ఆధునిక వనితలను ఆకర్షిస్తూ, ఆహ్వానిస్తు ఉంటారు

పెత్తనాలకు పోకపోయినా, పేరంటానికని బయలుదేరితే, ఏ ఒక్కరి దగ్గరయినా ఆకర్షణీయమైన ఆభరణం కంటపడకమానదు. తళతళ మెరసే చంద్రహారం ఎంతో బాగున్నట్టనిపిస్తుంది. దానికంటే ప్రక్కవీధిలో ఉన్న ఇల్లాలి కాసుగింజల హారము కంటికి నచ్చినట్టుంటుంది ఈ రెండూ కంటికి నచ్చినవే ఏదీ కాదనటానికి వీలులేకుండా ఉంటుంది కనుక ఈరక మొక పేటు, ఆరక మొక పేటు, చేయించుకుందామనిపిస్తుంది ఏదో విధంగా వీటిని చేయించుకొన్న తరువాత, మనసు ఊరట చెందాలికదా! కాని అట్లా సంఘటిల్లదు ఇవి చేయించుకొన్న కొత్తలోనే, వీటి నలంకరించుకొన్న మురిపెమయినా తీరకముందే, వీటిమీద మోజయినా తగ్గకముందే క్లబ్బుకువచ్చే కాంతమ్మగారి మెడలో ఉన్న కంఠహారం మీదికి మనసు పోతుంది. వాటిలో రాళ్లు తాపినవి కూడా ఉంటాయట! ఇదే ఇంత మెరసిపోతుంటే అదెంత బాగుంటుందో! ఈ విధంగా, అప్పటి కప్పుడు దిగ్భ్రాంతి చెందేటట్టుగా తయారవుతున్న ఆభరణాలను అందినంతవరకూ చేయించుకొని, అలంకరించుకోవాలన్న ఆశలు, కాంక్షలు స్త్రీలకు సహజంగా ఉద్భవిస్తూ ఉంటాయి

అయితే వీటిని ఇన్ని రకాలుగా చేయించుకోవటానికి, అందరికీ సాధ్యమా మరి? సాధ్యపడకపోయినంత మాత్రాన వీటిమీద మోజు ఏమైనా తగ్గుతుందా? క్రొత్త నగ చేయించుకోవటానికి వీలు లేకపోతే, పాతదని పించిన నగ ఏదైనా ఉంటే దానిని మార్చి క్రొత్తనగ చేయించుకొని ఆ సరదా తీర్చుకొంటారు. పాతదాన్ని



ప్రప్రథమ మహిళా పంచాయతీ (వవ్వేరు – నెల్లూరుజిల్లా) అధ్యక్షురాలు శ్రీమతి వవ్వేటి విమలాదేవి

చెడగొట్టి క్రొత్తగా చేయించుకోవటంలో, బంగారం కొంతవరకు వన్నెమారుతుంది అయితే నేమి? మోజుపడ్డ నగవస్తుందిగా! దీనికోసం మజూరీ నష్టమయితే నేమి, ఇంకా ఏమయితే నేమి? చూసేవాళ్లకనిపిస్తుంది, స్త్రీలు మోజుకొద్దీ, కంఠంమార్చి మురెలు, మురెలుమార్చి కంఠం చేయించుతూ ఉంటారని!

క్రొత్తక్రొత్తనగల విక్రయానికిగాను వర్తకులుకూడా అనేక మార్గాలను అన్వేషిస్తూ ఉంటారు. బంగారం ఎక్కువగా పెట్టే దళసరిగా ఏ నగచేసినా నాజూకుగా ఉండదని స్వల్పంగా తయారుచేసి అన్ని తరగతులవారినీ ఆకర్షిస్తూ సూక్ష్మంలో మోక్షం కనిపెట్టుతున్నారు.

కాని బంగారునగలతో అలంకరించుకోవటమంటే అందరికీ సాధ్యం కాదు అందులో బంగారం ప్రియమయిన ఈ కాలంలో అసలే సాధ్యం కాదు. అట్లా అని వర్తకులేమైనా ఊరకుంటున్నారా? ఇతర లోహాలతో తక్కువ ధరలో ఆకర్షణీయంగా అన్నిరకాల నగలనూ తయారుచేస్తున్నారు ఇవి అన్ని తరగతులవారికీ అందుబాటులో ఉండటమే కాకుండా, అధికంగా కూడా చలామణీ అవుతున్నాయి అనేకరకాల రాళ్ళహారాలు, మాయముత్యాల పేరు, చేతిగాజులు, చెవులపూలు, ఉంగరాలు చేసి వర్తకులు అమ్మకానికి పెట్టుతున్నారు; కృతకృత్యులవుతున్నారు

అలంకరణలో కూడా నాజూకుతనం అతి శీఘ్రంగా వ్యాప్తమవుతున్నది ఒకకాలంలో ఏడువారాల నగలను ధరించి, వాసన నూనెలురాచి కురులు ముడుచుకొని, వెలిపట్టుచీరె ధరించటం, అత్తరు, పునుగు, జవ్వాజి పూతలతో ఘుమఘుమలాడుతూ తిరగటం నాగరికతకు ప్రమాణంగా ఉండేది. అందెల రవళీ ఘుమ ఘుమ వాసనలతో మువ్వపోలంపోలె అల్లంత దూరానికి తెలిసిపోయేది క్రమానుగతంగా వీటన్నిటిలోను మార్పులు కలిగాయి. స్త్రీల అలంకరణలో నిరాడంబరత్వం గాంధీయుగంతో ప్రారంభమయినట్టుంది.

ఒంటినిండా ఆభరణాలు అలంకరించుకొంటే ఎంత వింతగా, కృత్రిమంగా ఉంటుందో చెవులకు, చేతులకు ఏమీ లేక బోసిమెడతో స్త్రీలు కనబడినా ఆ విధంగానే ఉంటుంది తలలో పూలు, నొసట కుంకుమబొట్టు, కంఠాన గొలుసు, చేతులకు గాజులు, మెడలో రెండు పేటల హారాలు ధరిస్తే మంగళ చిహ్నాలతో అలంకరణ సామాన్యంగా నిరాడంబరంగా ఉంటుందిగాని కొట్టవచ్చినట్టుగా ఉండదు

అలంకరణ చేసుకోవటంలో ఎవరి అభిరుచులు వారివి; ఎవరి అభిమతాలు వారివి. ఇతరులు ఈ విషయంలో జోక్యం కలిగించుకోవటం అంతగా భావ్యం కాదు కాని, సమయానుకూలంగా అలంకరించుకోవటం ఒక కళ ఇరుగు పొరుగు ఇళ్లకు వెళ్లేటప్పుడు పెట్టెలోఉన్న సరికొత్త జరీచీరె ధరించి, ఒంటినిండా ఆభరణాలు పెట్టుకొని అట్టహాసంగా వెళ్లితే, హాస్యాస్పదంగా ఉంటుంది సభలకు సమావేశాలకు జానెడు సరిగ వేసిన పట్టుచీరె కట్టుకొని, మెడతిరుగకుండా నగలు పెట్టుకొని వెళ్లితే, పెళ్లికో, లేక, పేరంటానికో వెళ్లినట్టుగా ఉంటుంది. ఈవిధంగానే స్త్రీలు పురుషులు కలిసి తిరిగే రంగాలలో స్త్రీల అలంకరణ కన్ను చెదిరేట్టుగా ఉంటే నిర్మలమయిన వాతావరణం ఏర్పడటానికి వీలుండదు

ఆంధ్రస్త్రీలు అలంకార ద్రవ్యాలక్రింద ఎంత ధనము వ్యయము చేస్తారో తెలియదుగాని, ఆంధ్రరాష్ట్రంలో ప్రతిసంవత్సరమూ సుమారు అయిదున్నర కోట్ల రూపాయల బంగారము, వెండి, వజ్రాలు కొనటంలో స్త్రీలు వ్యయము చేస్తున్నారని ఆంధ్ర గవర్నరు శ్రీ సి ఎమ్ త్రివేదీ అంచనా వేశారు. అమెరికా దేశంలో సౌందర్యపోషణకై సంవత్సరానికి 26 కోట్ల రూపాయలను స్త్రీలు వ్యయం చేస్తున్నారట బ్రిటన్‌లో 2 కోట్ల రూపాయలు మాత్రమే వ్యయం చేస్తున్నారు. ★

సినిమా

ఫిలింపరిశ్రమకు పార్లమెంటులో ప్రాతినిధ్యం

చలనచిత్ర పరిశ్రమ కష్టసుఖాలను ప్రజా ప్రతినిధులకు, పరిపాలకులకు సమగ్రంగా సవ్యంగా తెలియచెప్పాలంటే పార్లమెంటులో, ఈ పరిశ్రమకు సముచిత ప్రాతినిధ్యం ఇవ్వాలని ప్రఖ్యాత నిర్మాత, నటుడు శ్రీ రాజ్ కపూర్ అన్నారు.

సెప్టెంబరు 8వ మద్రాసు ఫిలిం జర్నలిస్టుల సంఘం ఆయన గౌరవార్థం వుడ్ లాండ్స్‌లో విందు చేసిన సందర్భంలో మాట్లాడుతూ శ్రీ రాజ్ కపూర్ ఈ మాటలు చెప్పారు.

చలనచిత్రపరిశ్రమ తీరు తెన్నులూ, స్థితిగతులూ మొదలైనవాటినుండి అంతర్జాతీయ చలనచిత్రోత్సవాలవరకూ అనేక విషయాలపై గోష్ఠి సాగింది. రాజ్ కపూర్, ఆయా విషయాలపై తమ అభిప్రాయాలను, తమ సూచనలనూ వివరించారు.



'బసంత్ పంచమి'లో నిరూపరాయ్.

నిన్న, ఇవాళ

దేశ సేవారంగంలో చలనచిత్ర పరిశ్రమలో వారూ రాజకీయనాయకులూ సమానులని ఆయన అన్నారు. ఇద్దరి లక్ష్యం ప్రజాశ్రేయస్సే. ఇద్దరి మనుగడకూ ప్రజలే ఆధారం, కారణం. అయినా, మొన్న మొన్నటివరకూ, చలనచిత్రాలను ఎవరూ గట్టిగా పట్టించుకోలేదు. వినోదం కావలసినపుడు ఒక సినిమా చూస్తే చూసేవారు. అంతే. అందుకే పదిపదిహేనేళ్ళ నాటివరకూ 'హంటర్ వాలీ, తుఫాన్ మెయిలు, వంటి చిత్రాలు ధారాళంగా తయారయ్యేవి. అప్పట్లో ప్రభుత్వానికి వ్యతిరేకమైన అంశాలేవీ లేకపోతే చాలు; ఎంత అవినీతికరంగా అసభ్యంగా నిర్మించిన చిత్రాలైనా సెన్సారు ఆమోదం పొందేవి. సునాయాసంగా డబ్బు చేసుకునేవి. అప్పుడు పరిశ్రమ పూర్తిగా మార్వాడీ పెట్టుబడిదారుల చేతిలో ఉండేది. లక్ష ఇచ్చి పది లక్షలు తెచ్చుకోవడం వాళ్ళ పద్ధతి. ఏకైక



బి. ఆర్. చోప్రా కొత్తచిత్రం "నయాదౌర్"లో మధుబాల.

ఫిలింపరిశ్రమకు పార్లమెంటులో ప్రాతినిధ్యం

లక్ష్యం అందుకని ఆరకం చిత్రాలే తయారయేవి జనం కూడా వాటికే ఎగబడేవారు. అయితే, అప్పట్లో కూడా మంచి చిత్రాలు లేవని కాదు, బాంబే టాకీస్, ప్రభాత్ రంజిత్ వంటి సంస్థలు ఉండేవి

చరిత్రలో మైలురాయి

ఆ పరిస్థితులు మారి దేశం సిరిగతులూ, దరిద్రుల కష్టాలు, సంఘంలో దురాచారాలూ తెరమీదకు ఎక్కించటం పశ్చాత్ వాడు కొంచం పెద్దఎత్తున మొదలైంది ఆ తరవాత నేటి వరకు వచ్చిన చిత్రాలకు, అంతకు క్రితం వచ్చిన స్టంటు చిత్రాలకూ తేడా ఈ అంశాన్ని ఋజువు చేస్తోంది చలనచిత్ర పరిశ్రమను దారాపు కొత్త దారిన పెట్టిన మొట్ట మొదటి గొప్పచిత్రం "హమ్రాహీ" అని నా అభిప్రాయం. (బిమల్ రాయ్ దర్శకుడు) ఆ చిత్రం హిందీ, బెంగాలీలలో తయారైంది. దారిద్ర్య నిర్మూలన సమస్యఅంశంలో ప్రధానాంశం ఆ చిత్రం బహుళ జనాదరణ సంపాదించుకొంది కనక వర్షం కూడా కురిసింది ఒక్కసారిగా నిర్మాతలంతా, స్టంటు చిత్రాలు వదిలిపెట్టి సాంఘికాలు నిర్మించసాగారు ప్రజలు కూడా వాటిని ఆదరించారు అందుకే చలన చిత్రాల కథ ఈ నాటికి స్థాయిని అందుకోన గలిగింది మన చిత్రాలను విదేశాలలో ప్రదర్శించాము. మంచి పేరు తెచ్చుకుంటున్నాము ఇపుడు ప్రభుత్వం కూడా వాటిని గుర్తించింది ఏటా బహుమతులు ఇచ్చి గౌరవిస్తూంది ఇప్పటికి చలనచిత్ర నిర్మాణంలో డబ్బు పెట్టే దళారీ అధికారం తగ్గి నిర్మాతకి కొంత స్వాతంత్ర్యం స్వేచ్ఛ లభించాయి.

కొరతలు ఇప్పటికీ ఉన్నాయి

అయితే, ఈనాడు మాత్రం చవకబారు చిత్రాలూ, స్టంటు చిత్రాలూ తయారవటం లేదా అనవచ్చు. దానికి ఒకటే జవాబు వానరం పరిణామం చెంది క్రమంగా మానవ స్వరూపాన్ని సంపాదించిందని డార్విన్ సిద్ధాంతం ఈనాడు ఈపరిపూర్ణ స్వరూపం మానవుడు ఇలా ఉన్నా, వరోక వంక, తోకలు ఉండనే ఉన్నాయి గదా. చలన చిత్రాలూ అంతే

రకరకాల అభిరుచులు

మన జనాభా 37 కోట్లు, అందరికీ ఒకే రకమైన అభిప్రాయాలు, అభిరుచులూ ఉండవు ఎంతో వైవిధ్యం ఉంది అందువల్ల, చలన చిత్రాలూ అనేక రకాలుగా, అనేక అభిరుచులకు అనుగుణంగా తయారవుతాయి ఇది సహజం, అవసరం

చిత్ర నిర్మాత అనే ఆసామి, పది కాలాలపాటు నిలబడే పది చిత్రాలు తీయగలగాలంటే, తీసిన చిత్రాన్ని పదిమంది చూస్తూ ఉండాలి, దానికి డబ్బు వస్తూ ఉండాలి అది లేకుండా సాహసించి, కళ్లే లేని కళాఖండం తీయడం సాగి రావటం లేదు. ఊహ మంచిదేకాని ఫలితం బాగుండగు అంగుకని, ముందర పదిమంది వచ్చి చూడాలంటే, వాళ్లని ఆకర్షించడానికి అవసరమైతే యుద్ధాలు చేయించాలి గోడలు దూకాలి, పిల్లి మొగ్గలు వెయ్యాలి ఎన్ని చేసినా, ఆ చిత్రం ద్వారా చెప్పదలచుకున్న సంగతి ప్రేక్షకుల మనసుకు హత్తుకునేలా, అది వారిలో ఆలోచన రేకెత్తించేదిలా చక్కగా తెలియచెప్పాలి అదీ ముఖ్యం అప్పుడు ఎన్ని చిల్లర హంగులు చేసినా, ఫరవాలేదు నేను ఇంతవరకూ నిర్మించిన చిత్రాలలో ఆ ప్రయత్నం చేశాను

కొత్తవారు

కొత్తవారికి అవకాశాలు ఇవ్వడం అవసరం నేను ఆ ప్రకారం చేస్తూనే ఉన్నాను సంగీత దర్శకులు శంకర్ జైకిషన్లు గేయరచయితలు హస్రత్, శైలేంద్ర, కెమెరామన్ తారాదత్, విమ్మి, ప్రేమనాథ్ షేక్ నాజ్. మొదలైన వాళ్లందరికీ ఆర్ కె ఫిలింస్ తొలిసారిగా అవకాశాలిచ్చింది అయితే అందుకు తగినసామర్థ్యం ప్రతిభ ఉన్నవాళ్లనే, తీసుకోవడం సాధ్యం అవుతుంది. శక్తిలేనివాళ్లను, కేవలం ఉత్సాహం, ఉబలాటం ఉన్నాయిగదా అని తెచ్చి, తరిఫీదు ఇవ్వడం అనేది లక్షల ఖర్చుతో కూడిన ఈ పరిశ్రమలో కష్టం ఇక్కడ ఉపాధ్యాయులు ఉండరు


ఇందుకై ప్రత్యేకం ఒక సంస్థఉండాలి. అక్కడ తరిఫీదు ఇవ్వవచ్చు దాని ద్వారానే కొత్తవారికి చిన్న వేషాలిప్పించవచ్చు. చిన్న వేషాలవారిని ప్రోత్సహించవచ్చు అయితే, చాలమంది చిన్న వేషాలు పుచ్చుకోవడానికి నిరాకరిస్తారు వచ్చిన వెంటనే ప్రధమభూమిక కావాలంటారు. కొన్ని సందర్భాలలో అలాదొరకనూవచ్చు, వారు పేరుప్రతిష్ఠ లార్జించనూ వచ్చు అయితే సర్వత్రా ఇది సాధ్యం కాదుగదా. కొందరు ఏదో కారణంవల్ల అమాంతం పేరుగడిస్తారు గామరస్ స్టార్స్ అవుతారు కొందరు ప్రతిభ ఉండి, స్వయంకృషితో పైకివస్తారు. అనివారంగా "పేరున్న నటుడికీ, ప్రతిభగల వాడికీ" తేడా ఉంది రెండోవాడు పది కాలాలు నిలబడగలడు.



మినర్వావారి "సారంగధర"లో చలం.

చలన చిత్రోత్సవాలు

అంతర్జాతీయ చలనచిత్రోత్సవాలగురించి ఒక విషయం చెప్పవలసి ఉంది ఇటువంటి సందర్భాలలో, ఏదేశం అయినా సరే, కరపత్రాలూ, పుస్తకాలూ ప్రచురించి పంచిపెట్టడం ద్వారా విదేశాలలో సాగించగల ప్రచారానికి, చలనచిత్రాలు ఏవిధంగానూ తీసిపోవు. "మా దేశం చూడండి ఇక్కడ తాజ్ మహల్ ఉంది. కాళిదాసు పుట్టాడు గాంధీ జెలశాడు" వంటి నినాదాలకన్న, "మా దేశం ఇది మా ప్రజలు వీరు సంస్కృతి ఇలాంటిది అని చూపించగలిగే చలనచిత్రాలే గొప్పవి అయినా, ప్రభుత్వం, అంతర్జాతీయ ఉత్సవాలలో భారతీయ చిత్రాలకు తగిన ప్రచారంచేసి, నలుగురికీ తెలియచెప్పడానికి తగిన వసతులు కల్పించటంలేదు. కనీసం ఆయా చిత్రనిర్మాతలు స్వంతంగా ఖర్చు భరించడానికి సంసిద్ధత తెలిపినా, ద్రవ్యమారకం వసతులు కల్పించటంలేదు ఇతర దేశాలవారు తమ చిత్రాల గురించి చక్కగా ప్రచారంచేసి, మురిప్రదర్శిస్తూఉంటే, పోటీచేసే మనచిత్రాలపేరూ ఊరూ కూడా నలుగురికీ గట్టిగా తెలియచేయ వీలులేకుండా ఉంది అందువల్ల ప్రభుత్వం ఇకనైనా ఈ విషయంలో ఉదారంగా వ్యవహరించగలదనిఆశిస్తున్నాను ★



మహీ వారి "శ్రీగౌరీమాహాత్మ్యం"లో శ్రీరంజని, రామారావు.

బొంబాయి సినిమా లేఖ

ఈ ఏడాదిలో ఇప్పటికి ముగిసిన ఎనిమిది మాసాలలోను ఇదివర కెన్నడూ లేనంతగా, ఎన్నో చిత్రాలు విజయవంతంగా నడిచాయి. కథా వస్తువులోను శిల్పంలోనూ, నాణ్యతలోనూ కూడా ఇంతమంచి స్థాయిని అందుకున్న చిత్రాలు ఎనిమిదినెలల కాలంలో ఒక్క వరసన తయారు కావడానికి మన దేశంలో ఇదే తొలిసారి అనవచ్చు విడుదలైన వాటిలో ఇప్పటికి నాలుగు చిత్రాలు రజతోత్సవాలు చేసుకున్నాయి. బొంబాయిలో ఒకే ఒక థియేటరులో ఏకబిగిన 8 వారాలనుండి 15 వారాల వరకు నడిచిన చిత్రాలు పదిహేను అయినా ఉంటాయి.

రాజకమల్ కళామందిర్ వారి కళాఖండం "ఝనక్ ఝనక్ పాయల్ బాజే" ఈ సంవత్సరం చిత్రాలన్నింటిలోనూ అగ్రతాంబూలం అందుకోగల దనడానికి సందేహం లేదు. ప్రజాదరణ దృష్ట్యా చూస్తే, గత సెప్టెంబరు 30 న విడుదల అయిన ఈ చిత్రం పదకొండు నెలలు అయిన తరువాత నేటికీ బాగానే నడుస్తొంది. రజతోత్సవాలు చేసుకున్న ఇతర చిత్రాలు రాజ్ కపూర్ నిర్మించిన "శ్రీ 420" అమియ చక్రవర్తి చిత్రం "సీమ", బి ఆర్. చోప్రా నిర్మించిన "ఏక్ హీ రాస్తా"

ఖచితంగా రజతోత్సవం చేసుకోగల మరో చిత్రం ఎ వి ఎం వారి భాయ్-భాయ్ ఇపుడిది బొంబాయిలోని మూడు థియేటర్లలో ప్రదర్శింపబడుతోంది రాజ్ కమల్ వారి "తుఫాన్ ఔర్ దీయా" కూడా విజయవంతంగా సాగుతోంది. ఇపుడిది 17 వ వారం ప్రదర్శింపబడుతోంది. బహుళ ప్రజాదరణ పొందిన ఇతర చిత్రాలు దేవదాస్, టాంగావాలీ, నయా ఆద్మీ, పజ్ నీ బంకీవ్, ముసాఫిర్ ఖానా, హాతిం తాయ్, చూమంతర్, అంజాన్, ఇన్ స్పెక్టర్.

వీటిలో హాతింతాయ్, చూమంతర్ తప్ప మిగతావన్నీ ఏదో ఒక సమస్యను తీసుకొని, ప్రజానీకానికి నచ్చేలా చక్కగా చిత్రించినవే.

అయితే, ఒక్క విషయం గమనార్హం. ఈ ఎనిమిది నెలలోను ఒక కొత్తనటిగాని నటుడుగాని పైకి రాలేదు రెండుమూడేళ్లుగా కొంచెం పేరు గడించుకున్న తారలలో సమర్థులైన దర్శకుల దగ్గర పనిచేసే అవకాశం లభించినది మాలా సిన్హా మాత్రమే అని చెప్పవచ్చు కిదార్ శర్మ నిర్మించిన "రంగీఁరతన్" చిత్రం చూసిన వారికి, మాలాసిన్హా నటనతప్ప ఇంకేం గుర్తుండదు స్ఫురద్రూపం, ప్రతిభ ఉండి కూడా, అసమర్థులైన దర్శకులవల్ల పైకి రాకుండా ఉండిపోయిన నటి జబీన్. నిజానికి మన పత్రి


★ బొంబాయి సినిమా లేఖ ★

క్రమంలో అందచందాలు, తెలివితేటలు గల నటీనటులు కరవుతారు. ఈనాడు చిత్రాలలో చిన్న చిన్న వేషాలు వేసే వారిలోనూ, సమూహ నృత్య సన్నివేశాలలో పాల్గొనే వారిలోనూ అర్హత కలవారెందరో ఉన్నారు. అవకాశాలు లేక, చలనచిత్రాలు తీసేవారికి ధైర్య సాహసాలు లేక, అనేకమంది అలా ఉండిపోతున్నారు. ప్లేబాక్ పాడేవారి విషయంకూడా ఇంతే. అన్ని చిత్రాలలోను బహుకొద్దిమంది కంఠస్వరమే తిరిగి తిరిగి వినబడుతోంది. కొత్తవారికి అవకాశం ఇవ్వాలనుకున్నవారు రైళ్లెక్కి ఊరూరా తిరగనక్కరలేదు. దేశంలోని వివిధ రేడియో కేంద్రాలనుండి ప్రసారితం అయ్యే సంగీత కార్యక్రమాలు వింటేచాలు.

విన్నవారిపాటే పదే పదే వినటంవల్ల వినుగు పుట్టక పోయినా, ఎప్పటికప్పుడు "ఎంత అద్భుతంగా ఉంది" అని మెచ్చుకోవడానికి అంత ఆస్కారం ఉండదు. కొత్తదనం అన్వేషించే వారికి, అభిలషించే వారికి కొంత నిరుత్సాహం కలుగుతుంది. ఈనాటి కథ అదే.

కొత్త ముఖాలు చూడాలని ప్రేక్షకులు ఉబలాటపడుతున్నారనడానికి దేవదాస్, నయా అద్మీ చిత్రాలు నిదర్శనాలు. దేవదాస్‌లో బెంగాలీ నటి సుచిత్రసేన్‌ను తొలిసారిగా హిందీ చిత్రసీమకు పరిచయం చేశారు.

నయా అద్మీలో దక్షిణ భారత నటీమణులు జమున, రాగిణి, రాజసులోచనలను పరిచయం చేశారు. అయితే, అసలు కొత్త వారిని తీసుకోకుండా బెంగాలీ తారలను బొంబాయికీ, ఇక్కడి వారిని మద్రాసుకూ అక్కడి వారిని ఇక్కడికీ బదలాయించడం వల్ల అసలు సమస్య దారికిరాదు. చలనచిత్ర పరిశ్రమకు సంబంధించిన ప్రతిశాఖలోనూ కనీసం ఆరుగురేసి కొత్త యువతీ యువకులకు ఏటేటా అవకాశం ఇచ్చి పైకితీసుకు రావాలి. అప్పుడే ఈ పరిశ్రమ సరియైన మార్గాన, సర్వతోముఖంగా వర్ధిల్ల గలదు



"పాకెట్ మార్" చిత్రంలో నదీరా, దేవానంద్.


బూటకపు ఆటలు:

ఈ మధ్య, ఆల్ ఫ్రెడ్ హిచ్ కాక్ కొత్త చిత్రం "ది మాన్ హు న్యూ టూమచ్"ని ఇక్కడ ఒక సహాయనిధి పేరిట ప్రదర్శించారు. భూకంపంవల్ల నష్టపోయిన వారికి, ఈ చిత్రంవల్ల వసూలయే సొమ్ముతో సహాయం చేస్తామన్నారు. అందుకని టిక్కెట్టుధరలు మామూలుకన్న ఎక్కువ చేశారు. సక్రమంగా సాగితే ఇది సద్భావ సూచకమైన సత్కార్యమే. అలా సాగనందువల్ల చాలమంది అటువంటి సద్భావం ఏర్పాటేమీ ఉన్నటు లేదనుకుంటున్నారు. ఎందుకంటే, ప్రకటించిన ప్రకారం ప్రదర్శనమూ జరిగింది. రావలసిన మేరకు డబ్బూ వచ్చింది. చిత్రం విడుదల చేసిన కంపెనీ వారు ప్రదర్శించిన థియేటర్ వారూ తమ తమ వాటాలు పంచుకున్నారుగాని, తీరా ఎవరికోసం ఇదంతా జరిగిందో ఆ బాధితులకు మాత్రం కాణీ ముట్టలేదట. ఇక్కడి "ఫ్రీ ప్రెస్ బులెటిన్" ఈ రకం ప్రదర్శనలను దుయ్యబడుతూ "బహుపరాక్" అన్న శీర్షిక క్రింద ఒక వ్యాసం ప్రచురించింది. వీటిని "బూటకపు ఆటలు" అనకపోయినా, దాదాపు కాస్త అటూ యిటూగా ఆ లెక్కనే తేలుతాయి. అని ఆ పత్రిక విమర్శించింది. మొత్తానికి, ఈ వంకన, ఆయా చలనచిత్రాలకు, నిర్మాతలకూ కావలసినంత ప్రచారం లభించిందని జనం అనుకుంటున్నారు. ఇటుపై ఇటువంటివి వస్తేగిస్తే, సినిమాలు చూచేవారంతా హర్షించి, ప్రోత్సహించడం జరిగే అవకాశాలు అట్టే ఉండవు అని చెప్పుకుంటున్నారు.

* * *

"ఇండియన్ మోషన్ పిక్చర్ ప్రొడ్యూసర్స్ అసోసియేషన్" (ఐ. ఎం. పి. పి. ఎ.) శ్రీ జె. పి. తివారీని కొత్త సంవత్సరానికి అధ్యక్షుడుగా ఎన్నుకొంది. శ్రీ తివారీ ఎం. అండ్ టి. స్టుడియో అధిపతి. విద్యాధికుడు. బొంబాయి వెండిబంగారు విపణిలో ప్రసిద్ధుడు. బులియన్ ఎక్స్చేంజికి ఏళ్లతరబడి అధ్యక్షుడుగా ఉంటూ, పేరు, పలుకుబడి సంపాదించారు. ఈయన ఇప్పుడు ఈ చలనచిత్ర నిర్మాతల సంఘానికి అధ్యక్షుడు కావడంవల్ల, బొంబాయి నిర్మాతలకు ఆర్థికంగా మంచి వసతులు లభ్యం కావడానికి దోహదం చేయగలరని ఆశించబడుతోంది.

(ఆంధ్ర వారపత్రిక బొంబాయి విలేఖరి)



ఆర్. కె. ఫిలింస్‌వారి "జాగ్ తే రహో"లో రాజ్ కపూర్.

చిత్రసమీక్ష:

పెద్దమనుషులున్నారు జాగ్రత్త!

'పెద్ద మనుషులు' సంచరించే జనారణ్యంలో, మంచినీళ్లకోసం ప్రవేశించి నానా అవస్థలూపడిన లేడిపిల్లవంటి పల్లెటూరి చిన్న మనిషి కథను రాజ్ కపూర్, ఉత్తమం అని మెచ్చదగ్గ, కొత్త (మన దేశంలో) పద్ధతిలో చలనచిత్రంగా నిర్మించారు. చిత్రం పేరు "జాగ్ తే రహో" (పారా హుషార్!) శంభుమిత్ర, అమిత్ మైత్ర అనే బెంగాలీ యువకు లిద్దరు ఈ కథను వ్రాశారు. దర్శకత్వంకూడా వారే నిర్వహించారు. ఇది వారి ప్రథమ ప్రయత్నం. సంభాషణలు క్వాజా అహమద్ అబ్బాస్ వ్రాశారు.

బొంబాయి కలకత్తావంటి నగరాలలో, వంద, వందయాభై కుటుంబాలుండే పెద్ద సైజు జనతా నివాస్ ఈ చిత్రానికి కథా స్థలం. ఆ మేడకి పది పన్నెండు అంతస్తు లుంటాయి. అందులో కాపురం ఉండే వారి సౌజన్యం, సహృదయతలలో అంతస్తుల తేడా ఎలాఉన్నా ఆర్థికంగా మధ్యతరగతి, ఎగువ మధ్యతరగతి అనే రెండే అంతస్తులు. ఒకరోజు రాత్రి ఒంటిగంట వేళ, బస్తీ వచ్చిన ఒక పల్లెటూరి ఆసామికి దాహం వేస్తుంది. వీధి కొళాయి నీరు త్రాగబోయే వేళ పహరా వాడు హాసలగొడతాడు. ఊరూ పేరూ లేని ఆ మనిషి, ఈ పెద్ద భవంతి ఆవరణలోకి వెళ్లి అక్కడ నీరు త్రాగబోతాడు. ఈసారి పహరా వాడికి బాగా అనుమానం వేస్తుంది. దొంగ అని కేకలు వేస్తాడు. దొంగకాని, దొంగ బెదిరిపోయి, అడవిలాంటి ఆ మేడలోపలికి, పెద్ద మనుషుల మధ్యకి పారిపోతాడు. అక్కడనించి, 'సంఘం' రెండువందలమంది సభ్యుల



మినర్వా వారి "సారంగధర" చిత్రంలో సురభి బాలసరస్వతి.

'పెద్దమనుషు లున్నారు జాగ్రత్త'!

కూపంలో అతణ్ణి తరిమి తరిమి కొడుతుంది. ఈ వాటానించి, ఆ వాటాకి, ఆ గదినించి ఈ గదికి, క్షణం నిలకడలేకుండా పరుగులు పెడతాడు ఆ మనిషి. అలా పారిపోతున్న అతడికి, తెరవెనక భాగోతాలు, నిజాల వెనక నిజాలు, గోచరిస్తాయి దొంగలూ, కోరలూ, వంచకులూ, వంచితులూ పరిచితు లవుతారు పరిస్థితులు ఎటు పొమ్మంటే అటు, ఎండుటాకులా ఎగిరిపోతూ, లేస్తూ పడుతూ ఆపదల నీడలోనే పరుగులు పెడుతున్న ఆ ఆసామి ఇవన్నీ చూసి విసిగిపోగలిగేటంత అమాయకుడు. తన పీకమీద కత్తిని క్షణంసేపు మర్చిపోయి, అసలులో ఉన్న ఎదటి మనిషిమీద జాలిపడగల మంచి మనసున్నవాడు. సరే ఈ దొంగకోసం ఇల్లంతా గాలించి పెంకులు తిరగేసేసరికి అక్కడున్న నిసలైన తేళ్ళు పాములూ, చీమ పురుగులూ బయటపడతాయి తెల్లవారేసరికి చీకటి జీవులన్నీ తలవంచుకుని సర్కారు వారి చీకటి గదులలోకి వెళ్తాయి ఇదే కథ

దర్శకులు ఈ కథలో విశిష్టమైన ఈ పాత్రను ప్రశంసనీయంగా చిత్రించారు కోరూ వావీ లేని మనిషి కాబట్టి, మొదటి నించీ చివరివరకూ కనబడుతునే ఉండే ఈ పాత్రకు సంభాషణలు పెట్టలేదు ముందు ఒకసారి, చివర ఒకటి రెండుసార్లు మాత్రం మాట్లాడిస్తారు కథను నడిపేదీ కథలోని మిగతా పాత్రలపట్ల ప్రేక్షకుడుకు అనురాగం, ద్వేషం కలిగించేవి సంఘదురాచారాలను గుర్తింపజేసే పోషణ చేసేదీ ఈ పాత్ర నిర్వహించిన రాజ్ కపూర్ ప్రదర్శించిన హావభావాలే గురుతరమైన ఈ బాధ్యతను రాజ్ కపూర్ ఎక్కడా 'అతి' అనిపించకుండా, సమర్థంగా నిర్వహించాడు.

కొత్తరకాల కత్తియుద్ధాలు హాలీవుడ్ హాట్ నంబర్ బాణీలు, విదేశీ డాన్సులూ మొదలైన బాక్సాఫీస్ 'సూత్రాలు' ఈ చిత్రంలో పారిపోతున్న 'దొంగ' కాళ్ళకి అడ్డంపడి, అతన్ని, కథనీ, అక్కడే నిలబెట్టడానికి దర్శకులు అవకాశం ఇవ్వలేదు. ఈ చిత్రంలో మూడు పాటలూ, రెండు నృత్యాలూ ఉన్నాయి అవి కథాగమనానికి అడ్డురాకుండా చూపించారు సలీల్ చౌదరి వాటికి కూర్చిన సంగీతం చాలా బాగుంది ఇందులో పురుషులు పాల్గొనే ఒక పంజాబీ జానపద నృత్యం అత్యంత ఆకర్షణీయంగా ఉంది

మోతీలాల్, నీమో, పహాడీసన్యాల్, ప్రదీప్ కుమార్ వంటి పెద్ద నటులందరినీ కూడా చిన్న చిన్న వేషాలే అయినా గొప్పగా నిర్వహించారు సుమిత్రాదేవి, స్మృతిబిశ్వాస్, కూడా చక్కగా నటించారు. చిత్రంలో ప్రతి సన్నివేశంలో చక్కని హాస్యం, విమర్శ, పోషణ, మిళితమై ఉన్నాయి. అనేక సందర్భాలలో ఉత్కంఠ చక్కగా పోషించబడింది మోతీలాల్ సుమిత్రాదేవి పాల్గొన్న ఘట్టంలో మాత్రం పతివ్రతా ధర్మంపై కొంత విజ్ఞానగోష్ఠి జరిపించారుగాని, మోతీలాల్ ప్రతిభవల్ల, అది బాగానే ఒప్పింది

మొత్తంమీద కథాచిత్రణలోనూ, ప్రధాన పాత్ర చిత్రణలోనూ కూడా రాజ్ కపూర్ కు, చార్లీచాప్లిన్ పద్ధతిపట్ల గల మక్కువ భావం, 'సిల్లీ'గా కనబడే స్టాన్ లారెల్, ఆలివర్ హార్డీల శిల్పంపట్ల గల అభిమానం గోచరిస్తాయి స్లాప్ స్టిక్ కామెడీ శిల్పాన్ని కూడా దర్శకులు ఎక్కడా వికటించకుండా సద్వినియోగం చేసుకున్నారు

'జాగ్ తే రహో' చిత్రం, అందులో రాజ్ కపూర్ నిర్వహించిన పాత్ర చలన చిత్రాల కథలో ఒక విశిష్ట స్థానం సంపాదించుకుంటాయి

ఈ చిత్రం బొంబాయి నగరంలో తయారవటం గొప్ప విశేషం. ఈ ప్రయత్నానికి పూనుకుని మంచి ఫలితం సాధించిన శ్రీ రాజ్ కపూర్ అభినందనీయుడు

'జాగ్ తే రహో' బెంగాలీ ప్రతి 'ఏక్ దిన్ రాత్రే' (ఒక రోజు రాత్రి) అన్న పేరుతో బెంగాల్ లో విడుదల అయి బహుళ జనాదరణ పొందింది.

'జాగ్ తే రహో' ఒకసారి తప్పక చూడతగిన చిత్రం ★

'పునర్జన్మ' నాటక ప్రదర్శనం

'కళోదయ' (మద్రాసు) సంఘం వారు ఈ నెల 9వ తేదీ సాయంత్రం మద్రాసు సౌందర్య మహల్ లో "పునర్జన్మ" అనే సాంఘిక నాటకం ప్రదర్శించారు. ఇందులో పాల్గొన్న కుమారి కృష్ణజ్యోతి, బేబి అనసూయ, గుర్నాథరావు, రామకృష్ణ, వెంకటేశ్వర రావు, విశ్వనాథం, గోపాలకృష్ణ, వినాయకరావు మొదలగు వారంతా చక్కగా నటించారు

శ్రీ చిత్తూరు నాగయ్య ప్రదర్శనానికి అధ్యక్షత వహించారు

ఇంటర్వెల్ లో, శ్రీయుతులు జె. వి. సోమయాజులు, లింగమూర్తి, డా॥ ఎం. వి. రావు ప్రసంగించారు

లవణరాజు కల

(9వ-పేజీ తరువాయి)

"మీ చలవని పరిపాలనలో వారి క్షేమానికైన లోపము కలగదనే ధైర్యంతోనే నేను రాజ్య పరిత్యాగం చేస్తున్నాను" అన్నాడు మహారాజు వెంటనే ఆ ఉత్తమాశ్వం అధిరోహించాడు

వసిష్ఠ మహర్షి—"నేను కేవలం సర్వసంగ పరిత్యాగం చేసిన విరాగిని! నాకీ పరిపాలన బంధనం కల్పించడం మీకు ధర్మం కాదు!" అన్నాడెంతో విరక్తితో.

"కనకనే ఈ ప్రజా పరిపాలన మీకప్పగించి పోతున్నాను!" అన్నాడు మహారాజు

మరుక్షణంలో అతడొకసారి అంతఃపురం వైపు, ఆ మహానగరంవైపు చూచాడు ఒక్క వేడి నిట్టూర్పు విడిచిపెట్టాడు.

అటు పిమ్మట ఆ అశ్వాన్ని గట్టిగా అదిలించాడు అది దివ్య విద్యుద్వేగంతో వింధ్యాటవి వైపు పరుగెత్తుకు పోయింది. దాని గమనధ్వని వసిష్ఠమహర్షి హృదయంలో మంద మందంగా ప్రతిధ్వనించింది ★

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S Radha Krishna at The Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street. Madras-1 Editor S Sambhu Prasad.



వేణుగోపాలుడు

(కంచి, వరదరాజదేవాలయంలో విజయనగరసామ్రాజ్యకాలపు శిల్పం) ఫొటో: పి. గురుమూర్తి.

Regd. No. M. 4479 dhra Patrika Illustrated Weekly

